కరీంనగర్ వార్త
గురువారం 3, నవంబర్ 2022 16 పేజీలు

## నేటి నుంచి లక్ష దీపారాధాన మహోత్సవం



16లో...




2 లో..

# సహకార సమరం

**సిరిసిల్ల బ్యూరో, నవంబర్ 02, ప్రభాతవార్త:** జిల్లాలో సిరిసిల్ల విద్యుత్ సరఫరా సహకార సంఘం (సెస్)లో ఎన్నికల సందడి మొదలైంది. సెస్‌కు ఎన్నికల నోటిఫికేషన్‌ను సహకార ఎన్నికల అధికారిటి విడుదల చేసింది. దీంతో డైరెక్టర్‌ల స్థానాల కోసం ఔత్సహికులు పోటీ చేయడానికి ఉత్సహంగా ఉన్నారు. ఈ సారి సెస్ ఎన్నికలు ఎన్నడు లేని విధంగా రసవత్తరంగా జరుగనున్నాయి. డైరెక్టర్‌లుగా పోటీ చేసేందుకు టిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపి నేతలు ముందుకు వస్తున్నారు. సెస్ ఎన్నికలు ఎప్పుడు జరుగుతాయని చాల మంది నాయకులు ఎదురు చూస్తున్న క్రమంలో డిసెంబర్ మాసంలో ఎన్నికల నిర్వహణకు నోటిపికేషన్ విడుదల కావడంతో పోటీ చేయడానికి సన్నద్ధం అవుతున్నారు. పార్టీల రహితంగా ఎన్నికలు జరుగుతున్నప్పటికి ప్రధాన పార్టీల నుంచి టిఆర్ఎస్, బిజెపి, కాంగ్రెస్ అభ్యర్థులు పార్టీల కండువాలతో ప్రచారం నిర్వహిస్తారు. డైరెక్టర్ స్థానాల కోసం జిల్లాలో పోటీ చేయాలని ఆశిస్తున్న నాయకుల సంఖ్య కూడ బాగానే ఉండనుంది. డిసెంబర్ 5 నుంచి సెస్ ఎన్నికల ప్రక్రియ ప్రారంభం కానుంది.

- సహకార ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల
- డిసెంబర్ 13 నుంచి 15 వరకు నామినేషన్‌లు
- డిసెంబర్ 24న ఎన్నికలు... 26న ఓట్ల లెక్కింపు
- పాత 11 డైరెక్టర్ స్థానాలకు జరుగనున్న ఎన్నికలు
- పోటీ చేసేందుకు ఔత్సహికుల ఆరాటం
- ఓటరు జాబితా తయారీలో అధికారులు

## అప్పుల భారంలో సర్పంచులు

- బిల్లులు అందక అవస్థలు
- నిధులు లేక నీరసిస్తున్న పంచాయతీలు
- పారిశుద్ధ్య పనులు నిలిపివేసిన కార్మికులు

**బీర్‌పూర్, ప్రభాతవార్త :** జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండల గ్రామాల్లో నిధులు లేక గ్రామ పంచాయల పరిశుద్ధ్య పనులకు ఇబ్బందులుగా మారాయి. గత ఐదారు నెలలుగా బిల్లులు రాక సర్పంచులు పారిశుద్ధ్య పనులు చేయించలేక అవస్థలు పడుతున్నారు. గతంలో పల్లె ప్రగతి పథకంలో చేసిన వైకుంఠదామాలు, నర్సరీలకు బిల్లులు రాక ప్రతినెల మంజూరుచేసే ఆర్థిక సంఘం నిధులు అందుబాటులో లేకపోవడం పల్లె ప్రగతిపై ప్రభావం చూపుతుంది. ఇదికాక గ్రామాల్లో ప్రజలు డెంగ్యూ, మలేరియా, రోగాల బారినపడే ప్రమాదం ఎదురవుతుంది.



2 లో..



2 లో..

## దళిత బంధుతో అర్థికాభివృద్ధి సాధించాలి

జిల్లా కలెక్టర్ ఆర్‌వి కర్ణన్

**హుజూరాబాద్, ప్రభాతవార్త:** దళిత బంధు పథకంతో దళితులు అర్థికాభివృద్ధి సాధించాలని జిల్లా కలెక్టర్ ఆర్‌వి కర్ణన్ తెలిపారు. బుధవారం పట్టణంలోని దళిత బంధు పథకంలో మంజూరైన లక్ష్మీ గణపతి ఎంటర్‌ప్రైజేస్ యూనిట్‌ను ఆయన పరిశీలించారు.

## సింగరేణి సిఅండ్ఎండి వీడియో కాన్ఫరెన్స్

ఉత్పత్తి, రవాణా లక్ష్య సాధనపై దిశా నిర్ధేశం

**గోదావరిఖని/యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:** సింగరేణి సిఅండ్ఎండి ఎన్.శ్రీధర్ అన్ని ఏరియాల జిఎంలతో బుధవారం వీడియో కాన్ఫరెన్స్ చేపట్టారు. ఆర్జీ 2 నుంచి డైరెక్టర్ ఆపరేషన్స్ అండ్ పా ఎస్.చంద్రశేఖర్, డైరెక్టర్ ఇ అండ్ఎం ఫైనాన్స్ డి.సత్యనారాయణ రావు, అడ్వైజర్ మైనింగ్ డిఎన్.ప్రసాద్, అడ్వైజర్ ఫారెస్ట్ సురేంద్ర పాండే, ఇడి కోల్‌మూవ్‌మెంట్ జె.ఆల్విన్, జిఎం కో ఆర్డినేషన్ కె.సూర్యనారాయణ, జిఎం సిపిపి సిహెచ్.నర్సింహ రావు, జిఎం మార్కెటింగ్ ఎం.సురేష్, కార్పొరేట్ జిఎంలు, ఆర్జీ 1 నుంచి జిఎం కల్వల నారాయణ, ఆర్జీ 2 నుంచి జిఎం ఎ.మనోహర్, ప్రాజెక్ట్ అధికారి జి.మోహన్ రెడ్డి, డిజిఎం ఐఇ మురళీక్రిష్ణ పాల్గొన్నారు. ఇదే వీడియో కాన్ఫరెన్స్ ఆర్జీ 1 నుంచి జిఎంతోపాటుఎజిఎం జగన్మోహన్ రావు, జిడికె ఓసిపి 5 ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎస్.చంద్రశేఖర్, సిఎస్‌పి ఎస్ఇ దాసరి శ్రీనివాస్, ఎస్టేట్ ఆఫీసర్ బాలసుబ్రహ్మణ్యం, సర్వే అధికారి ప్రభాకర్, ఐఇడి డిజిఎం ఆంజనేయులున్నారు.



16వ పేజీలో...

## స్కాలర్‌షిప్, ఎన్‌రోల్ మెంట్‌పై ప్రత్యేక దృష్టి సారించాలి

- ఎస్సీ బాలికల వసతి గృహంలో అధికంగా ఖాళీలు
- అర్హులైన విద్యార్థుల కోసం ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలి
- రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి



2వ పేజీలో...

**సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త:** ప్రీ, పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్ దరఖాస్తు, ఎస్సీ వసతి గృహాల్లో విద్యార్థుల ఎన్‌రోల్ మెంట్‌పై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అధికారులను ఆదేశించారు.

# సహకార సమరం

మొదటి పేజీ తరువాయి...

డిసెంబర్ 13 నుంచి 15 వరకు నామినేషన్ల స్వీకరణ, 16న నామినేషన్ల పరిశీలన, 17న నామినేషన్ల ఉపసంహరణ, అదే రోజు పోటీలో ఉన్నఅభ్యర్థుల ప్రకటన, గుర్తుల కేటాయింపు జరుగుతుంది. డిసెంబర్ 24న సెస్ ఎన్నికలు జరుగనుండగా 26న ఓట్ల లెక్కింపు నిర్వహించి 27న ఫలితాలు విడుదల చేయనున్నట్లు సహకార ఎన్నికల అథారిటి నోటిపికేషన్‌లో వెలువరించింది. జిల్లాలో మొత్తం 11 డైరెక్టర్ స్థానాలకు ఎన్నికలు నిర్వహించనున్నారు. సంస్థ ప్రారంబమైనప్పటి నుంచి ఇప్పటి వరకు 2 లక్షల 68 వేల 663 మంది వినియోగదారులున్నారు. ఇందులో చాల మంది చనిపోగా, కొంత మంది డబుల్ పేర్లు ఉన్నాయి. ప్రస్తుతం 1.60 లక్షల మంది వినియోగదారులు ఉంటారని బావిస్తున్నారు. ఇటీవల కొత్తగా మీటర్లు పొందిన వారు కూడ ఓటు హక్కు కోసం దరఖాస్తులు చేసుకున్నారు. 2016లో జరిగిన ఎన్నికల్లో 1 లక్ష 43 మంది ఓటర్లు ఉన్నారు. రెండు మున్సిపాలిటీలు సిరిసిల్ల, వేములవాడ ఉండగా 326 గ్రామ పంచాయితీలు, ఆమ్లెట్ పంచాయితీలున్నాయి. మొత్తం 625 మంది సిబ్బందికి ప్రస్తుతం 399 మంది మాత్రమే ఉన్నారు. సిరిసిల్ల పట్టణం, సిరిసిల్ల రెవెన్యూ మండలం, ఇల్లంతకుంట, గంభీరావుపేట, ముస్తాబాద్, ఎల్లారెడ్డిపేట, చందుర్తి, కోనరావుపేట, వేములవాడ పట్టణం, వేములవాడ రెవెన్యూ మండలం, బోయినపల్లి మండలాల డైరెక్టర్ స్థానాలకు ఎన్నికలు జరుగనున్నాయి. జిల్లాలో సెస్‌కు ఎన్నికైన ప్రతినిధులకు ప్రోటోకాల్‌తో పాటు గౌరవం ఉండడంతో డైరెక్టర్ స్థానాలకు అత్యధిక ప్రాదాన్యత నెలకొంది. టిఆర్ఎస్, బిజెపి, కాంగ్రెస్




పార్టీల నుంచి పోటీ చేయాలనుకునే అభ్యర్థులు పార్టీ ముఖ్య నేతలతో ఇప్పటికే టచ్‌లో ఉన్నారు. సెస్ ఎన్నికల నగరా మోగడంతో జిల్లాలో ఎన్నికల రాజకీయ వాతవరణం వేడెక్కనుంది. ఇటీవల ప్రభుత్వం సంస్థకు పర్సన్ ఇంచార్జి చైర్మన్‌గా ఒక కమిటీని వేయగా రెండు నెలల్లో హైకోర్టు స్టే ఇవ్వడంతో ఆగిపోయింది. డిసెంబర్‌లో జరుగనున్న ఎన్నికల్లో టిఆర్ఎస్ అభ్యర్థులుగా మొన్న ప్రకటించిన కమిటి సభ్యులకు తిరిగి అవకాశం లబిస్తుందా..లేదా కొత్తవారికి అవకాశం ఇస్తారా అనే చర్చలు సాగుతున్నాయి. అధికార టిఆర్ఎస్ పార్టీతో పాటు కాంగ్రెస్, బిజెపి నాయకులు సెస్ ఎన్నికలపై ప్రత్యేక ఆసక్తి చూపించడంతో పోటాపోటిగా ఎన్నికలు సాగనున్నాయి. ఈ సారి సెస్ ఎన్నికలకు గట్టి పోటీ ఉండనుండడంతో రసవత్తరంగా సాగుతాయని బావిస్తున్నారు. కాగా సెస్ ఎన్నికల నిర్వహణ కోసం ఓటర్ల జాబితాను సిద్దం చేసే పనిలో అధికారులు నిమగ్నమయ్యారు. ఎన్నికల ప్రక్రియ ప్రారంబానికి నెల రోజుల సమయం ఉండడంతో ఈలోగా ఓటర్ జాబితా తయారు, తదితర పనులను అధికారులు వేగవంతం చేస్తున్నారు.

# దళిత బంధుతో అర్థికాభివృద్ధి సాధించాలి

మొదటి పేజీ తరువాయి...



- జిల్లా కలెక్టర్ ఆర్‌వి కర్ణన్

ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ... దళిత బంధు పథకం ద్వారా మంజూరైన రూ. 10 లక్షలను వినియోగించుకొని అర్థికంగా అభివృద్ధి చెందాలని ఆయన సూచించారు. ఒకే రకమైన యూనిట్లను ఎంచుకోకుండా వివిధ రకాల యూనిట్లను ఎంచుకోవాలని ఆయన సూచించారు.

# అప్పుల భారంలో సర్పంచులు

మొదటి పేజీ తరువాయి...




కేంద్ర ప్రభుత్వం విడుదల చేస్తున్న నిధులను ఖర్చులో పారదర్శకత పాటించేలా నేరుగా పంచాయితీ ఖాతాల్లోకి జమ చేయాలని చర్యలకు పూనుకుంది.ఆ ప్రకారం పంచాయితీలకు ప్రత్యేక బ్యాంకు ఖాతాలు తీశారు.ఐదారు నెలలుగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి డబ్బులు జమ కాకపోవడంతో గ్రామాల సర్పంచులు ఇబ్బందులు పడుతున్నారు.దీంతో కార్మికులకు అందజేసే జీతాలు పంపిణీ చేయలేని పరిస్థితిలో గ్రామాల సర్పంచులు ఏం చేయలేని పరిస్థితిలో ఉన్నారు.అదేవిధంగా గ్రామాల్లో వీధి దీపాల మరమ్మత్తులు,మురికి కాలువల శుభ్రత,ట్రాక్టర్ నిర్వహణలో డీజిల్‌కు ప్రతినెల కట్టే ట్రాక్టర్ కిస్తీలకు,డ్రైవర్లకు హెల్పర్లకు,వీరి జీతభత్యం నిర్వహణ భారంగా సర్పంచులకు తలభారంగా మారింది.జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలంలో 17 గ్రామ పంచాయితీలు ఉండగా అదేవిధంగా చిన్న గ్రామపంచాయితీల్లో నిధులు లేక దయానీయంగా మారింది.చిన్న గ్రామ పంచాయితీలకు ప్రభుత్వం మంజూరు చేసే నిధులతో పాలన చేస్తుండగా,మరి ఇతర మార్గాలతో నిధులు వచ్చే పరిస్థితి లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు.పారిశుద్ధ్య పనులు కొన్ని గ్రామాల్లో ప్రజలే వారి ఇంటి ముందు స్వచ్ఛందంగా చేసుకోవడం విశేషం.మండలంలో నూతనంగా ఏర్పాటు అయిన కందన కుంట చిన్న గ్రామ పంచాయితీ సర్పంచ్ ఎన్నికల సమయంలో ఆ గ్రామానికి సర్పంచ్ ఏకగ్రీవంగా ఎన్నిక అయితే ఆ గ్రామ పంచాయితీకి పది లక్షలు ఇస్తామని రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇచ్చింది.ఇప్పటివరకు ఆ హామీ నెరవేరలేదని,అదికాక ఆ చిన్న గ్రామ పంచాయితీకి ట్రాక్టర్ ఇచ్చారని ట్రాక్టర్ కిస్తీ కట్టలేని పరిస్థితిలో ఉన్నానని కందన కుంట గ్రామ సర్పంచ్ విలవిలలాడి పోతున్నాడు.మండలంలో పెద్ద గ్రామ పంచాయితీల పరిస్థితి ఇలా ఉంటే నూతన చిన్న గ్రామ పంచాయితీలైన చిన్న కొలువై చిత్రవేని గూడెం,కోమన్‌పెల్లి గ్రామాల పరిస్థితులు విచ్చినంగా మారాయి.ఇకనైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నాయకులు,అధికారులు స్పందించి తక్షణమే రావలసిన పెండింగ్‌లో ఉన్న బిల్లులో వచ్చే విధంగా కృషి చేయాలని మండలంలో,గ్రామాల సర్పంచులు వేడుకుంటున్నారు.

**రిక్కల ప్రభాకర్,నరసింహులపల్లి గ్రామ సర్పంచ్**



గ్రామాల్లో వీధి దీపాల మరమ్మత్తులకు పారిశుద్ధ్య కార్మికులకు వేతనాలు ఇవ్వాలంటే తలనొప్పిగా మారింది.ఐదారు నెలలు నుండి బిల్లులు రాక అప్పులు చేసి పారిశుద్ధ్య కార్మికులకు ట్రాక్టర్ మెయింటెనెన్స్‌కు డ్రైవర్‌కు వేతనాలు ఇవ్వడం జరిగింది.ఇక ముందు ఇదే ప్రకారం కొనసాగితే పరిస్థితి చాలా అద్వానంగా మారుతుంది.ఇప్పటికైనా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల నుండి వచ్చే బిల్లులు తక్షణమే వచ్చే విధంగా కృషి చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను అధికారులను వేడుకుంటున్నాం.

**గుడిసె జితేంధర్,తుంగూర్ మాజీ సర్పంచ్**



ఒకప్పటి ప్రభుత్వాలకు ఇప్పటి ప్రభుత్వాలకు చాలా తేడా ఉంది.ప్రస్తుతం ఉన్న సర్పంచుల పరిస్థితి చాలా దయనీయంగా మారింది. అప్పుల బాధలు భరించలేక సర్పంచులు గొర్రెల కాపరులుగా మారుతున్నారు. ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. పల్లెలు దేశానికి వన్నె.పల్లెలు బాగుంటే రాష్ట్రం,రాష్ట్రం బాగుంటే దేశం బాగుంటుంది.ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పంతం పక్కకుపెట్టి గ్రామపంచాయితీలకు సరియగు న్యాయం చేయాలని పెండిగ్‌లో ఉన్న బిల్లులు వెంటనే వచ్చే విధంగా కోరుతున్నాం.

# స్కాలర్‌షిప్, ఎన్‌రోల్ మెంట్‌పై ప్రత్యేక దృష్టి సారించాలి

మొదటి పేజీ తరువాయి...



బుధవారం కలెక్టరేట్ మినీ మీటింగ్ హాల్‌లో ప్రి పోస్ట్ మెట్రిక్ స్కాల్‌ర్‌షిప్‌ల దరఖాస్తు, ఎస్సీ వసతి గృహాల్లో విద్యార్థుల ఎన్‌రోల్‌మెంట్, నిధుల వినియోగంపై సంబందిత అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం ఇదే అంశాలపై వీడియో కాన్పరెన్స్ ద్వారా అన్ని మండలాల తహసీల్దార్‌లు, వసతి గృహల సంక్షేమ అధికారులతో కలెక్టర్ మాట్లాడారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని మండలాల్లో 3968 మంది విద్యార్థులు ప్రీ మెట్రిక్ స్కాలర్‌షిప్ కోసం నమోదు లక్ష్యం కాగా ఇప్పటి వరకు 1680 దరఖాస్తులు మాత్రమే వచ్చయన్నారు. అలాగే పోస్ట్ మెట్రిక్ పథకం కోసం 2369 మంది విద్యార్థులు లక్ష్యం కాగా ఇప్పటి వరకు 1291 మంది నమోదు అయ్యారని తెలిపారు. అర్హులైన విద్యార్థులు అందరు ప్రీ పోస్ట్ మెట్రిక్ స్కాలర్ షిప్ కోసం దరఖాస్తు చేసుకునేలా ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. స్కాలర్ షిప్ నమోదు కోసం ఎవరికైనా కుల దృవీకరణ పత్రాలు లేకుంటే వాటిని వెంటనే సంబందిత విద్యార్థికి అందించే బాద్యత సంబందిత మండల తహసీల్దారులదేనని కలెక్టర్ స్పష్టం చేశారు. నవంబర్ నెలాఖరులోగా అర్హులైన అందరు విద్యార్థులు పోస్ట్, ప్రీ మెట్రిక్ స్కాలర్ షిప్ కోసం నమోదు అయ్యేలా చూడలన్నారు. జిల్లాలోని 13 ఎస్సీ బాలురు, బాలికల వసతి గృహాలుండగా ఇప్పటి వరకు 582 మంది అడ్మిషన్లు పొందారని కలెక్టర్ తెలిపారు. ఇంకా 600 పైగా ఖాళీలున్నాయని ప్రధానంగా ఎస్సీ బాలికల వసతి గృహాల్లో అధికంగా ఉన్నాయని కలెక్టర్ పెర్కొన్నారు. వసతి గృహం సమీపంలో ఉన్న ఎస్సీ అవాసాలలో అర్హులైన వారిని గుర్తించి వసతి గృహాల్లో నమోదు అయ్యేలా ప్రత్యేక చొరవ చూపాలని అధికారులకు సూచించారు. అలాగే ఎస్సీ వసతి గృహాలకు కరెంట్, అద్దె, కాస్మోటిక్ మెటీరియల్స్, పాకెట్ మనీ కింద వచ్చిన బడ్జెట్‌ను సాద్యమైనంత త్వరగా సంబందిత వాటికి ఖర్చు చేయాలన్నారు. ఖర్చులకు సంబందించి రిపోర్ట్‌ను వసతి గృహాల సంక్షేమ అధికారులు హాస్టల్ వారిగా అందించాలని తెలిపారు. ఈడబ్ల్యూఐడిసి ఈఈ విరూపక్ష, డిఎస్‌సిడిఓ మోహన్‌రెడ్డిలు ఎస్సీ వసతి గృహాలను సందర్శించి పెండింగ్ పనులను వెంటనే పూర్తయ్యేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ సత్యప్రసాద్, జిల్లా విద్యాదికారి డాక్టర్ రాదాకిషన్ తదితరులు పాల్గొన్నారు.

# చెరువులో చేపల మృత్యువాత

రాయపర్తి, నవంబర్ 2, ప్రభాతవార్త

మండల కేంద్రంలోని మంచినీళ్ల చెరువులో కోళ్లఫారం నుండి వచ్చే వర్థాలతో నీరు కలుషితమై నాలుగు లక్షల రూపాయల విలువగల చేపలు మృత్యువాత పడ్డాయని మత్స్యకారులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చేపల వృత్తిపైనే ఆధారపడుతున్న తమకు జీవనోపాధి లేకుండా పోతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఎవరు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కోళ్ల ఫారంపై చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మత్స్యకారుల చెవ్వ యాకయ్య, ముద్రబోయిన వెంకన్న, సోడెపు శ్రీనివాస్, ముద్రబోయిన కుమారస్వామి, గాలిబ్ సాంబయ్య, ముద్రబోయిన సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



# సీనియర్ పాత్రికేయుడు పిట్టల రాజేందర్ మృతి పట్ల గోదావరిఖని ప్రెస్‌క్లబ్ సంతాపం

గోదావరిఖని, ప్రభాతవార్త.

గోదావరిఖని సీనియర్ పాత్రికేయుడు, జర్నలిస్ట్ సంఘాల నాయకుడు, నాలుగు దశాబ్దాలుగా వివిధ పత్రికల్లో పని చేస్తున్న సీనియర్ జర్నలిస్ట్ పిట్టల రాజేందర్ మృతి పట్ల గోదావరిఖని ప్రెస్‌క్లబ్ ప్రగాఢ సంతాపాన్ని ప్రకటించింది. రాజేందర్ గడిచిన నాలుగు దశాబ్దాల కాలంలో అనేక మంది జర్నలిస్ట్‌లకు మార్గదర్శకంగా నిలిచాడని ఆయన సేవలను కొనియాడారు. జర్నలిస్ట్ యూనియన్ నాయకునిగా గ్రామీణ విలేకరుల సమస్యల పరిష్కారం కోసం ఆయన అనేక పోరాటాలు నిర్వహించారని, ఇలాంటి జర్నలిస్ట్ మృతి చెందడం పట్ల గోదావరిఖని పాత్రికేయ రంగానికి తీరని లోటని జర్నలిస్ట్‌లు భావించారు. గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధ పడుతున్న రాజేందర్ గత రాత్రి మృతి చెందాడు. ఆయన భౌతిక కాయాన్ని స్వగ్రామమైన వీణవంక గ్రామానికి తీసుకు వచ్చి బుధవారం మధ్యాహ్నం అంత్యక్రియలు చేశారు. ఈ అంత్యక్రియల్లో గోదావరిఖని సీనియర్ పాత్రికేయులు అల్లంకి లచ్చయ్య, వేల్పుల నారాయణ, జక్కం మారుతి, నాయిని మధునయ్య, కె.రవీందర్ రెడ్డి, తగరం శంకర్, గోలి సమ్మిరెడ్డి, సిరిమల్ల మధు, గోదావరిఖని ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు ఎం.వంశీ, సీనియర్ పాత్రికేయులు ఎస్.కుమార్, మంచిర్యాల రిపోర్టర్ ఎండి.మునీర్, విలాసాగరపు శ్రీనివాస్, ఎం.రామ్మూర్తి తదితరులున్నారు.

**టీయుడబ్ల్యూజె అధ్యక్షుని సంతాపం...**

కోల్‌బెల్ట్ ఏరియాకు చెందిన సీనియర్ పాత్రికేయులు పిట్టల రాజేందర్ మృతి పట్ల రాష్ట్ర ప్రెస్ అకాడమీ చైర్మన్, తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (143) అధ్యక్షులు అల్లం నారాయణ ప్రగాఢ సంతాపాన్ని ప్రకటించారు. రాజేందర్ మృతి జర్నలిస్ట్‌లకు తీరని లోటని ఆయన పేర్కొన్నారు.

**పోలీస్ హౌసింగ్ బోర్డు చైర్మన్ కోలేటి దామోదర్ సంతాపం...**

తెరాసా రాష్ట్ర నాయకులు, రాష్ట్ర పోలీస్ హౌసింగ్ బోర్డు చైర్మన్ కోలేటి దామోదర్ రాజేందర్ మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. పాత్రికేయునిగా చిరకాలంగా కొనసాగుతున్న రాజేందర్ అన్ని రాజకీయ పార్టీలతో కలిసి మెలిసి ఉండేవాడని, ఇలాంటి జర్నలిస్ట్ మృతి చెంది పత్రికా రంగానికి తీరని లోటని అన్నారు.

వీణవంకలో జరిగిన అంత్యక్రియలకు రామగుండం మాజీ మేయర్ జాలి రాజమణి, టిఆర్ఎస్ సీనియర్ నాయకులు పాతపల్లి ఎల్లయ్య యాదవ్, సీనియర్ ఉపాధ్యాయ సంఘం నాయకులు మొక్క రాజయ్య గౌడ్, కంది రవీందర్ రెడ్డి, జూపాక వెంకటేశ్వర్లు, ఎ.సమ్మారావు అంత్యక్రియల్లో పాల్గొని కడసారి వీడ్కోలు పలికారు.

# నేరాలు-దారుణాలు



## ఆగిపోయిన తొలగి అక్షరం.. ముగిసిన రాజేందర్ ప్రస్థానం

**- మూడు తరాలకు వారధిలా నిలిచి**

**- యూనియన్, ప్రెస్‌క్లబ్‌లతో విడదీయరాని బంధం**

**రాజేందర్ పాత్రికేయ అనుబంధం**

గోదావరిఖని, ప్రభాతవార్త.

గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతంలో తొలి అక్షరం ఆగిపోయింది. తొలి తరం విలేఖరిగా పిట్టల రాజేందర్ గోదావరిఖని ప్రాంతంలో పేరు గాంచాడు. 1974 నుంచి ఈనాడు విలేఖరిగా, జర్నలిస్ట్‌గా ప్రవేశం చేశారు. దాదాపు రెండు దశాబ్దాల కాలం ఈనాడు దినపత్రికలో విలేఖరిగా పని చేశాడు. సుమారు నాలుగు దశాబ్దాల కాలం పాటు ఆయన వివిధ పత్రికల్లో పని చేశారు. ఈనాడు విలేఖరిగా పని చేస్తూనే రాజేందర్ ఏపియుడబ్ల్యూజె, ఐజెయు తదితర సంస్థలలో నాయకత్వం వహించారు. గోదావరిఖని పట్టణంలో ప్రెస్‌క్లబ్ అధ్యక్షునిగా, రాష్ట్ర యూనియన్ కార్యదర్శిగా, ఐజెయు నేషనల్ కౌన్సిల్ సభ్యులుగా ఆయన పని చేశారు. జర్నలిస్ట్ యూనియన్‌లో ప్రముఖ నాయకులుగా పని చేసి పేరు గాంచిన కె.శ్రీనివాస్ రెడ్డి, దేవులపల్లి అమర్ నాయకత్వంలో రాజేందర్ యూనియన్‌లో చురుకైన నాయకులుగా పని చేసి అనేక మంది జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించడానికి ఉత్తర తెలంగాణ జిల్లాల్లో గ్రామీణ విలేకరులను సమీకరించారు. పోలీసు నిర్బంధం తీవ్రంగా ఉన్న రోజులలో ఆయన అనేక సందర్భాలలో జర్నలిస్ట్ ఉద్యమాలను నిర్వహించారు. ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ నేషనల్ కౌన్సిల్ సభ్యునిగా, ఆయన దేశంలోని వివిధ రాష్ట్రాలలో జరిగిన ఐజెయు సమావేశాలలో పాల్గొన్నారు. ఆయన ఐజెయు సమావేశాలు జరిగిన, రాంచీ, భువనేశ్వర్, కోల్‌కత్తా, చెన్నై, సహజాపూర్, గుజరాత్, లక్నో, హైదరాబాద్, కురుక్షేత్ర, హరిద్వార్ తదితర ప్రాంతాలలో జరిగిన సమావేశాలలో పాల్గొని తెలంగాణ ప్రాంతంలోని గ్రామీణ విలేకరుల సమసమస్యలపై ఒక నివేదిక ఇచ్చి జాతీయ స్థాయిలో గ్రామీణ విలేకరుల సమస్యలను చర్చనీయాంశం చేశారు. మొత్తం మీద రాజేందర్ జర్నలిస్ట్ జీవితం మానవీయ కోణంలో కొనసాగింది. ప్రతీ జర్నలిస్ట్‌తో ఆయన స్నేహ సంబంధాలతో ఉండేవారు. మొత్తం మీద ఆయన ఒక నిలివారు. గ్రామీణ విలేకరిగా చరిత్రలో నిలిచి ఉంటారు. ఉండాలి. జై పిట్టల రాజేందర్, జోహార్ రాజేందర్... రాజేందర్ అమరహే.

## బ్యాటరి దొంగల అరెస్టు

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :

జిల్లా వ్యాప్తంగా పలు లారి,ట్రాక్టర్ బ్యాటరీలను దొంగతనం చేస్తున్న వ్యక్తులు అరెస్టు చేసినట్లు పట్టణ సిఐ అనిల్‌కుమార్ తెలిపారు.బుధవారం ఎల్లమ్మ సర్కిల్ లో వాహనాలు తనిఖీ చేస్తుండగా అనుమానస్పందంగా కనబడిన 6గురి వ్యక్తులను అరెస్టు చేసినట్లు సిఐ తెలిపారు.మేడిపల్లి గ్రామం బెజ్జంకి రాజు,జెగ్రిపోతుల గణేష్,బెజ్జంకి కుమార్, గండికోట రమేష్, కల్లమద్ది రంజిత్, దుద్దెడ నివాసి మొహమ్మద్ సాజిద్ మాలికలను అరెస్టు చేసినట్లు వివరాలను సిఐ వెల్లడించారు.పలు రకాల దురలవాట్లుకు అలవాటు పడి జిల్లాలోని తంగళపల్లి ,ఇల్లంతకుంట,చిన్న కోదూర్ పోలీస్ పరిధిలోని లారీలు,ట్రాక్టర్లు బ్యాటరీలు,మోటర్ పంపులను దొంగతనం చేస్తున్నట్లు విచారణ తెలిపినట్లు సిఐ తెలిపారు.వీరి నుండి 45 బ్యాటరీలు,ఒక ట్రాలి ఆటో, ఒక కారు, బ్యాటరీలు విప్పడానికి పానాల సెట్ స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.వీరి అరెస్టు చేసి కోర్ట్‌లో హాజరు పరిచడం జరిగిందన్నారు.



## రాష్ట్ర సహకార ఎన్నికల అథారిటీ అధికారిని సన్మానించిన టిఎన్‌జివో నాయకులు

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :

విద్యుత్ సహకార సరఫరా సంఘం లిమిటెడ్,రాష్ట్ర సహకార ఎన్నికల అథారిటీ అధికారిణి సుమిత్ర ను సన్మానించిన టిఎన్‌జివో ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు జలాలుద్దీన్ అక్బర్ బుధవారం పుష్పగుచ్చాం అందజేసి శాలువతో ఘనంగా సన్మానించారు.జిల్లా సెస్ ఎన్నికల ప్రకియలో భాగంగా జిల్లాకు వచ్చినందుకు టిఎన్‌జివో అధ్వర్యంలో సన్మానించారు.ఈ



కార్యక్రమంలో జిల్లా సహకార శాఖ అధ్యక్షుడు రవికుమార్, రియాజ్, మహమ్మద్ షఫీ,వినోద్,రూపేష్, గోపినాథ్, ప్రీత్పాల్ సింగ్ ,లత, సైదబేగం తదితరులు పాల్గొన్నారు.

## ప్యాక్స్ అధ్వర్యంలో కొనుగోలు కేంద్రం ప్రారంభం

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :

మున్సిపల్ పరిదిలోని పెద్దూరు ప్యాక్స్ అధ్వర్యంలో కొనుగోలు కేంద్రని ప్యాక్స్ చైర్‌పర్సన్ బర్కం లక్ష్మి ప్రారంభించారు. ఈ సందర్బంగా ప్యాక్స్ చైర్‌పర్సన్ మాట్లాడుతూ ప్రతి గింజను ప్రభుత్వ కొనుగోలు చేస్తుందని అన్నారు.రైతులు ధాన్యాని తేమ శాతం తక్కువ ఉంచి తీసుకరావలని అన్నారు. దళారులను నమ్మి రైతులు మోసపొవద్దని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు గడ్డం నర్సయ్య, వారునడ కౌన్సిలర్ లింగంపల్లి సత్యనారాయణ, ప్యాక్స్ డైరెక్టర్లు పాల్గొన్నారు.

## విద్యార్థునికి పాము కాటు వేసినా పట్టించుకోరా..?

**- యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి**

హుజురాబాద్, ప్రభాతవార్త :

హుజూరాబాద్‌లోని జ్యోతిబాపూలే వసతి గృహంలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న స్ఫూర్తి విద్యార్థినికి పాము కాటు వేసినా పట్టించుకోరా అని ఎఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి రామారపు వెంకటేష్ అన్నారు. బుధవారం పాము కాటు వేసినా విద్యార్థినిని ఎఐఎస్ ఎఫ్ నాయకులు పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ... జ్యోతిబా పూలే వసతి గృహంలో ఇంటర్ చదువుతున్న విద్యార్థి నికి నాలుగు రోజుల క్రితం పాము కాటు వేయగా హుజూరాబాద్‌లోని ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్ళారని, వైద్యుల సూచన మేరకు మెరుగైన చికిత్స నిమిత్తం వరంగల్ ఎంజిఎంకు పంపగా చికిత్స పొందుతుందని ఆయన తెలిపారు. పాము కాటు వేసి నాలుగు రోజులు గడుస్తున్న కళాశాల యాజమాన్యం పట్టించుకోవడం లేదని ఆయన అన్నారు. ఫోన్ చేసిన యాజన్యం స్పందించడం లేదని ఆయన తెలిపారు. యాజమాన్యంపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని లేని యెడల ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా అధ్యక్షుడు లాద్యల శరత్, అనుదీప్ పాల్గొన్నారు.



## 30వ డివిజన్‌ను సందర్శించిన మేయర్

**- పనుల పరిశీలన**

గోదావరిఖని, ప్రభాతవార్త.

రామగుండం నగర మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్ తాను కార్పొరేటర్‌గా ప్రాతినిధ్యం వహిస్తున్న 30వ డివిజన్‌లో బుధవారం పర్యటించి అక్కడ జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. సీతానగర్‌లో రూ.80లక్షల ఎస్సీ, ఎస్టీ ఉప ప్రణాళిక నిధులతో నిర్మిస్తున్న సిసి రోడ్డు, భూగర్భ మురుగు నీటి కాలువ పనులతోపాటు రూ.20లక్షల 14వ ఆర్థిక సంఘం నిధులతో నిర్మిస్తున్న పెద్ద కాలువ మరమ్మత్తు, ప్రహరీ గోడ నిర్మాణ పనులను కమీషనర్ బి.సుమన్ రావుతో కలిసి పరిశీలించారు. పనులు త్వరితగతిన నాణ్యతతో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా వారి వెంట నగర పాలక సంస్థ ఎఇ జమీల్ పాషా, కాంట్రాక్టర్ కృపాకర్ తదితరులున్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

చొప్పదండి ప్రభాతవార్త:

మండలంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు వెల్మమల్లారెడ్డి ఆధ్వర్యంలో వెదురుగట్ట, చాకుంట, గుమ్లాపూర్ గ్రామాలలో



ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయగా ఎంపిపి చిలుక రవీందర్ పాల్గొని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మెన్‌ముద్దంమల్లేశం, సర్పంచ్‌లు సుచరిత దేవి, పెద్ది శంకర్, అప్పిడి సౌజన్య శ్యాంసుందర్ రెడ్డి, ఎంపిటిసిలు గోపు మంగమ్మ, పెంచాల రమ్య, బత్తుల లక్ష్మీనారాయణ, టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు వెల్మ శ్రీనివాస్ రెడ్డి, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు గుడిపాటివెంకటరమణారెడ్డి, జిల్లా రైతు సమన్వయ సభ్యులుమచ్చ రమేష్, సింగిల్ విండో ముఖ్య కార్యనిర్వహణాధికారి కల్లెం తిరుపతిరెడ్డి, ఉపసర్పంచ్ గోపాల్‌రెడ్డి, పలువురు నాయకులు,ప్రజలు, రైతులు పాల్గొన్నారు.

## ఆదర్శ పాఠశాలలో ఇంటెన్సివ్ వాలింటర్ ఎన్‌రోల్‌మెంట్

**చొప్పదండి ప్రభాతవార్త:** మండల పరిధిలోని రుక్మాపూర్ ఆదర్శ పాఠశాలలో నెహ్రూ యువకేంద్రం నవభారత్ యూత్ వేల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇంటెన్సివ్ వాలింటర్ ఎన్‌రోల్‌మెంట్ శిక్షణ తరగతులను నిర్వహించారు. నెహ్రూ యువకేంద్రం జిల్లా కో ఆర్డినేటర్ వెంకట్‌రాంబాబు మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలలో యువత బాగస్వామ్యం కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ కోల రమేష్, ఉపాధ్యాయులు వరప్రసాద్, ముక్తి ప్రసాద్, కొండయ్య, నవతరం అధ్యక్షులు అనుమండ్ల కోటేష్, తాడూరి శివకృష్ణ, అనుకారి సాయిక్రిష్ణ, పిట్టల చాణిక్య, ఏముండ్ల రాజు, ఏముండ్ల రాకేష్, గంగు సంపత్, అకిల్, అనిల్, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.



# ఈటెల కాన్వాయ్‌పై దాడులు చేయడం కిరాతకం

కోరుట్ల, ప్రభాతవార్త

మునుగోడు మండల పలివెల గ్రామంలో భారతీయ జనతా పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యులు, హుజురాబాద్ ఎమెల్యే ఈటెల రాజేందర్ కాన్వాయ్‌పై కొందరు తెరాస గుండాలు కిరాతకంగా కర్రలతో దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని బీజేపీ నాయకులు అన్నారు. దాడికి నిరసనగా పట్టణంలో బీజేపీ పట్టణ, మండల శాఖల ఆధ్వర్యంలో తెరాసా పార్టీ దిష్టిబొమ్మను బుధవారం దగ్ధం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కార్యవర్గ సభ్యులు సుధవేని మహేష్‌గౌడ్, మండలాధ్యక్షుడు పంచిరి విజయ్‌లు మాట్లాడుతూ ప్రజాస్వామ్య బద్ధంగా ప్రజల ఓట్లతో ఎన్నుకోబడ్డ ఒక శాసన సభ్యునిపై దాడి చేయడం ప్రజాస్వామ్యాన్ని కూనీ చేయడమేనన్నారు. మునుగోడు ఎన్నికల్లో ఓడిపోతామనే అక్కసుతోనే బీజేపీ నేతలపై దాడులకు తెగబడుతున్నారని, రానున్న రోజుల్లో టీఆర్ఎస్ నాయకులను తరిమితరిమి కొడుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు రాచమడుగు శ్రీనివాస్‌రావు,



నాయకులు సుదర్శన్, రాజమురళి, శ్రీనివాస్, వెంకటేష్, అశోక్, రమేష్, రంజిత్, తుక్కారెడ్డి, వాజిద్, అక్మాల్, శ్రీనివాస్, రాజేందర్, సాయిచందు, మహేష్, సాగర్, నరేందర్, సురేష్, రమేష్, ముఖేష్, శ్రీనివాస్, రాజు, వెంకట్‌రెడ్డి, సంతోష్, నవీన్, రమణ, లవన్, నరేష్, రాకేష్, జలేందర్ తదితరులు పాల్గొన్నారు.

**కథలాపూర్‌లో...**

కథలాపూర్ : మునుగోడు మండలం పలిమెల గ్రామంలో ఎన్నికల ప్రచారానికి వెళ్లిన హుజురాబాద్ ఎమెల్యే ఈటెల రాజేందర్ వాహన శ్రేణిపై టీఆర్ఎస్ నాయకులు దాడి చేయడాన్ని నిరసిస్తూ కథలాపూర్ బీజేపీ మండల నాయకులు తీవ్రంగా ఖండిచారు. బీజేపీ మండల శాఖ ఆధ ్వర్యంలో రహదారిపై ధర్నా, రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల్లో ఓడిపోతున్నామనే భయంతో బీజేపీ నాయకులకు దాడులు చేస్తున్నారని, ఇలాంటి దాడులు పునరావృతం కాకుండా చూడాలని లేని పక్షంలో తగిన మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షుడు కంటె సత్యనారాయణ, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు కొడిపెల్లి గోపాల్‌రెడ్డి, నాయకులు వినోద్‌రెడ్డి, అంజయ్య, వెంకటేశ్వర్‌రావు, సత్యం శ్రీనివాస్ మారుతి, విజయ్, బాపురెడ్డి, సురేష్, ప్రమోద్, శ్రీనివాస్, ప్రకాష్, ప్రవీణ్, మహేష్, శ్రీకర్, సునీల్, రాహుల్, రాజరెడ్డి, రాజు, మహేష్, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది

## : జడ్పీ చైర్మెన్ వసంత

కథలాపూర్, ప్రభాతవార్త

రైతులు పండించిన చివరి ధాన్యం గింజ వరకు టీఆర్ఎస్ ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని జడ్పీ చైర్మెన్ దావ వసంత అన్నారు. మండలంలోని అంబారిపేట్, తుర్తి, తాండ్రియాల, గంబీర్‌పూర్, బొమ్మెన గ్రామాల్లోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం, ఐకేపీ ఆధ్వర ్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతుల శ్రేయస్సు, సంక్షేమం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రైతులకు పెట్టుబడి సహాయంగా రైతు బందు పథకం ద్వారా వారి ఖాతాలో నగదు జమ చేసిందని, గత ప్రభుతా ్వల వల్ల రైతాంగం చాలా నష్టపోయిందన్నారు. రైతులు దళారులను నమ్మి మోసపోద్దని, రైతులు పండించిన చివరి ధాన్యం గింజ వరకు రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మార్క్‌ఫెడ్ మాజీ చైర్మెన్ లోక బాపురెడ్డి, డీసీఓ రామానుజనాచార్యులు, ఆర్డీఓ వినోద్‌కుమార్, జడ్పీటీసీ నాగం



భూమయ్య, ఎంపీపీ జవ్వాజి రేవతి, మార్కెట్ కమిటీ చైర్మెన్ వర్ధినేని నాగేశ్వర్‌రావు, వైస్ ఎంపీపీ కిరణ్‌రావు, నాయకులు దేవరాజం, గంగాధర్, ప్రసాద్, లక్ష్మీగంగారెడ్డి, మోహన్‌రెడ్డి, సర్పంచ్ గోపు శ్రీనివాస్, శేఖర్, సిందూజరాజశేఖర్, పిడుగు లావణ్యతిరుపతి, సభ్యులు చీటి విద్యాసాగర్‌రావు, గంగాధర్, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

# ఆదాయపు పన్ను రద్దుకు పెన్షనర్ల పోస్టు కార్డుల ఉద్యమం

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త

పెన్షనర్లను ఆదాయపు పన్ను నుండి మినహాయించాలని తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్‌కుమార్ డిమాండ్ చేశారు. పదవీ విరమణ చేసిన ఉద్యోగులను, ఉపాధ్యాయులను ఆదాయపు పన్ను నుండి మినహాయించి కోరుతూ తెలంగాణ పెన్షనర్స్ అసోసియేషన్ కోరుట్ల డివిజన్ అధ్యక్షుడు పబ్బా శివానందం ఆధ్వర్యంలో కోరుట్ల డివిజన్ పరిధిలోని కోరుట్ల, కథలాపూర్, మేడిపల్లి మండల శాఖల పెన ్షనర్స్ అసోసియేషన్‌ల ప్రతినిధులు ఆర్డీఓ కారా ్యలయంలో ప్రధానమంత్రికి పోస్టుకార్డులతో వినతులు రాసి, నినాదాలు చేశారు. టీ పెన ్షనర్స్, సీనియర్ సిటిజన్స్ రాష్ట్ర కార్యదర్శిగా, రెవెన్యూ ఉద్యోగుల గౌరవాధ్యక్షులుగా రాష్ట్ర వ్యాప్తంగా సీనియర్ సిటిజన్స్, పెన ్షనర్ ్స, రెవెన్యూ ఉద్యోగులకు విశిష్ట సేవలు అందిస్తున్న హరికుమార్‌ను ఆర్డీఓ వినోద్‌కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి విశ్వనాథం, నాయకులు హన్మంత్‌రెడ్డి, యాకూబ్, పబ్బా శివానందం, రాజ్‌మోహన్, లక్ష్మీనారాయణ, సైపొద్దీన్, గంగారం, స్వామి, మల్కయ్య, రాజయ్య, గోపాల్, శ్రీరాములు, సాదిక్ అలీ, ప్రతినిధులు



# జ్ఞాన సరస్వతి ఆలయంలో స్వచ్ఛంద సేవకు ముందుకు రావాలి

చొప్పదండి ప్రభాతవార్త:

పట్టణంలో నూతనంగా నిర్మిస్తున్న జ్ఞాన సరస్వతి ఆలయంలో విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం సందర్భంగా సేవలను అందించేందుకు స్వచ్ఛందంగా వాలింటర్లు ముందుకు రావాలని ఆలయ కమిటి నిర్వహకులు కోరారు. ఈ మేరకు జ్ఞాన సరస్వతి ఆలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారుమాట్లాడారు. డిసెంబర్ 7,8,9 తేదిలలో విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం ఉంటుందని అన్నారు. స్వచ్ఛందంగా సేవ చేసేందుకు వాలింటర్లు ముందుకు రావాలని కోరారు. డిసెంబర్ 8న యజ్ఞం నిర్వహిస్తున్నామని యజ్ఞంలో పాల్గొనే దంపతులు 3116 రూపాయలను ఆలయ కమిటి నిర్వహకులకు చెల్లించి రశీదు పొంది యాగంలో పాల్గొనాలని కోరారు. ఈ యాగం వలన దంపతులకు కుటుంబానికి మంచి జరుగుతుందని తెలిపారు. ఈసందర్భంగా చొప్పదండి పట్టణానికి చెందిన మంద అంజయ్య, గుర్రం ఆనందరెడ్డిలు యాగం టికేట్లను కొనుగోలు చేశారు. యాగంలో పాల్గొనే దంపతులు ఆలయ నిర్వహకులను సంప్రదించాలని కోరారు. ఈకార్యక్రమంలో ఆలయ నిర్వహకులు సింహచలం జగన్‌మోహన్‌స్వామి, గుర్రం ఆనందరెడ్డి, తిప్పర్తిశ్రీనివాస్, మొలుమురి రమేష్, పలువురు యువకులు భక్తులు స్వచ్ఛంద సేవకులు పాల్గొన్నారు.



కోరుట్ల వార్త

# స్వర్ణకారుల రిలే దీక్ష

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంలోని స్వర్ణకారుల వ్యాపారులు, కార్మిక యువజన సంఘం ఆధ్వర్యంలో మూడవ రోజు రిలే దీక్ష బుధవారం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలో కార్పోరేట్ స్థాయిలో పెద్ద ఎత్తున జ్యువెల్లరి షాపు పెట్టడాన్ని నిరసిస్తున్నామని, ఈ విషయంలో నాయకులు, అదికారులు స్పందించి తమ సమస్యను పరిష్కరించాలని కోరారు. ఈ రిలే దీక్షకు మెట్‌పల్లి యువజన కార్మిక సభ్యులు, స్వర్ణకార, వ్యాపార, ధర్మారం స్వర్ణకార సంఘ సభ్యులు, స్వర్ణకారులు పెద్ద ఎత్తున కోరుట్లకు వచ్చి సంఘీభావం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షుడు ఇందూరి ప్రసాద్, ప్రధాన కార్యదర్శి బెజ్జారపు చ ందు, వ్యాపార సంఘం అధ్యక్షుడు బెజ్జారపు పెద్దోళ్ల శ్రీనివాస్, కార్యదర్శి ర మేష్, యువజన సంఘ అధ్యక్షుడు హరీష్, స్వర్ణకార అధ్యక్షుడు సింహాద్రిలతో పాటూ స్వర్ణకార సంఘ నాయకులు చిరంజీవి, లక్ష్మీనారాయణ, ఇందూరి సత్యం, తునికి భాస్కర్, రాజు, శ్రీనివాస్, రాము, విద్యాసాగర్, నరేష్, శ్రీకాంత్, సురేష్, శ్రీనివాస్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ క్రైమ్‌పై అవగాహన సదస్సు

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



పట్టణంలోని అరుణోదయ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు సైబర్ క్రైమ్‌పై కోరుట్ల ఎస్సై సతీష్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్మార్ట్ ఫోన్‌లు వాడడం, అపరిచిత వ్యక్తుల నుండి ఫోన్‌లు వచ్చినా, ఓటీపీలు చెప్పకూడదని, వాట్సా ప్‌లో వచ్చే ఫేక్ మేసేజ్‌లకు స్పందించవద్దన్నారు. ఇంస్ట్రాగ్రామ్, ఫేసుబుక్‌లో తెలియని వారితో ఫ్రెండ్‌షిప్‌లు చేయకూడదన్నారు. సైబర్ నేరానికి గురైనచో వెంటనే 1930హెల్ఫ్ లైన్ నెంబర్‌కు ఫోన్ చేయాలని సూచించారు. ప్రతి నెల మొదటి బుధవారం రోజు కళాశాలలో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ ప్రవీన్, ప్రిన్సిపాల్ నవీన్‌కుమార్, లక్ష్మీభవానిలు పాల్గొన్నారు.

# మృతుకి కుటుంబానికి నిత్యావసర వస్తువుల పంపిణీ

రాయికల్, ప్రభాతవార్త



మండలంలోని ఇటిక్యాల్ గ్రామంలో పుల్లూరి లక్ష్మీరాజం పనిచేసుకుంటూ జీవనం సాగిస్తుండగా, ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. వారి కుటుంబ సభ్యులు అనారోగ్య కారణంతో మంద జ్ఞానంతో ఇంటికే పరిమితమయ్యారు. విషయం తెలిసిన సామాజిక సేవకులు కడకుంట్ల జగదీశ్వర్ తన బృందం సభ్యులు కలిసి నెలకు సరిపడ నిత్యావసర సరుకులు బుధవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఉత్కం రాధసాయగౌడ్, చింతకుంట సాయికుమార్, లింబాద్రిగౌడ్, మహేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




## శ్రీ శ్రీనివాసాంజనేయ స్వామి దేవాలయ హుండీ లెక్కింపు

<u>*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*</u>

జగిత్యాల పట్టణంలోని మార్కెట్‌లో ఉన్న శ్రీ శ్రీనివాసాంజనేయ భవాని శంకర దేవాలయంలో బుధవారం రోజున హుండీ లెక్కింపు



నిర్వహించారు.దేవాదాయ ధర్మాదాయ శాఖ జగిత్యాల డివిజినల్ ఇన్స్పెక్టర్ రంగు రవికిషన్ పర్యవేక్షణలో,ఆలయ ఈఓ పి.వేణుగోపాల్ సమక్షంలో నిర్వహించిన హుండీ లెక్కింపులో రూ.2 లక్షల 24 వేల 414 రూపాయలు ఆదాయం సమకూరినట్లు ఆలయ ఈఓ పి.వేణుగోపాల్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఫౌండర్ ట్రస్టీలు,బాశెట్టి లవకుమార్,గౌరిశెట్టి రాజు,ఆలయ అర్చకులు మేడిపల్లి రాజన్న శర్మ,ఆలయ సిబ్బంది,భక్తులు పాల్గొన్నారు.

## 46 పెండింగ్ చలాన్లను చెల్లింపు

<u>*జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :*</u>

జగిత్యాల పట్టణంలోని టిఆర్ నగర్‌కు చెందిన వనం స్వామి తన ద్విచక్ర వాహనం పైన ఉన్న 46 పెండింగ్ చలాన్స్ 15,305/-రూపాయలను స్వచ్ఛంధంగా ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో ఎస్సై రాముకి చెల్లించారు.మీ వాహనాలపై పెండింగ్ చలాన్స్ ఉన్నవారు స్వచ్ఛంధంగా వచ్చి తమ పెండింగ్ చలాన్లను మీ సేవా ద్వారా చెల్లించుకోగలరని ట్రాఫిక్ ఎస్సై రాము తెలిపారు.



## సైబర్ నేరాలపై అవగాహన

<u>*కొడిమ్యాల ప్రభాత వార్త:*</u>

కొడిమ్యాల మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో పోలీస్ శాఖ సౌజన్యంతో బుధవారం రోజున విద్యార్థులకు "సైబర్ నేరాలపై అవగాహన" కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అథితిగా విచ్చేసిన హెడ్ కానిస్టేబుల్ హర్షరాజ్ మాట్లాడుతూ విద్యార్థులు సైబర్ నేరాలపైన అవగాహన కలిగి ఉండవలసిన అవసరం ఎంతో ఉందన్నారు. అలాగే హెడ్ కానిస్టేబుల్ డి. సౌందర్య మాట్లాడుతూ విద్యార్థులు వారి తల్లిదండ్రులు,బంధువులు, మిత్రులు సైబర్ నేరాలకు గురైనట్లయితే వెంటనే 1930 నెంబర్‌కు కాల్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ఎం. సంజీవ్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డా. సి. తిరుపతి, మహిళా కానిస్టేబుల్ కె. కళ్యాణి, అధ్యాపకులు, ఆఫీస్ సిబ్బంది, విద్యార్థులు, వాలంటీర్లు పాల్గొన్నారు.




## అంబేద్కర్ విగ్రహం ధ్వంసం చేసిన నిందితున్ని కఠినంగా శిక్షించాలి

### ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టాలి

<u>*గొల్లపల్లి,ప్రభాతవార్త :*</u>

జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో జోగులాంబా గద్వాల జిల్లా ధరూర్ మండలంలోని రేవులపల్లి గ్రామంలో పట్టపగలు అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన రఘురెడ్డి అనే నిందితున్ని కఠినంగా శిక్షించాలని గొల్లపల్లి-ధర్మారం ప్రధాన రహదారిపై నిందితుని దిష్టిబొమ్మ దహనం చేయడం జరిగింది.భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకొని ప్రభుత్వం,ఆ జిల్లా అధికారులు స్పందించి రాబోయే 48 గంటల్లోగా సంఘటన జరిగిన ప్రదేశంలో నూతన విగ్రహాన్ని పుణఃప్రతిష్టించాలని నాయకులు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బానాస రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉప్పులేటి నరేష్,బోధి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బొల్లె రాజన్న,ప్రజాసంఘాల జెఏసి జిల్లా అధ్యక్షులు బోనగిరి మల్లారెడ్డి,టి ఎమ్మార్పిఎస్ జిల్లా అధ్యక్షులు గంగాధర నరేష్,అంబేద్కర్ యువజన సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చెవులమద్ది వినోద్,ఎమ్మార్పిఎస్ ధర్మపురి నియోజకవర్గ అధ్యక్షులు దీకొండ మహేంధర్,ఎమ్మార్పిఎస్ గొల్లపల్లి మండల అధ్యక్షులు ముల్కల శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శి చెవులమద్ది రమేష్,ఎమ్మార్పిఎస్ జిల్లా నాయకులు ఓరగంటి శేఖర్,ఎమ్మార్పిఎస్ మండల నాయకులు మధుసూదన్,అవినాష్,తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధ్యాయ ఉద్యోగులకు కరువు భత్యం విడుదల చేయాలి

### టీఆర్‌టీఎఫ్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు తుంగూరి సురేష్

<u>*బుగ్గారం,ప్రభాతవార్త :*</u>

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ,ఉపాధ్యాయులకు పెండింగ్లో ఉన్న మూడు విడతల కరువు భత్యం విడుదల చేస్తూ వెంటనే ఉత్తర్వులు ఇవ్వాలని టీఆర్‌టీఎఫ్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్షులు తుంగూరి సురేష్,రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు గజబీంకార్ గోవర్ధన్‌లు డిమాండ్ చేశారు.మంగళవారం బుగ్గారం మండలంలో టీఆర్‌టీఎఫ్ సంఘ సభ్యత్వ నమోదులో పాల్గొని మాట్లాడుతూ పెరిగిన ద్రవ్యోల్బణంకు అనుగుణంగా కరువు భత్యంను ప్రతి ఆరు నెలలకు ఒకసారి ప్రకటించేవారన్నారు.ప్రస్తుతం కరువు భత్యం విడుదలలో తీవ్ర జాప్యం చేస్తుందని అన్నారు.ఉద్యోగ ఉపాధ్యాయులకు సంబంధించిన సరెండర్,జిపిఎఫ్,జీవిత భీమా,మెడికల్ బిల్లులను వెంటనే క్లియర్ చేయాలని అన్నారు.రాష్ట్రంలో ఉపాధ్యాయులకు బదిలీలు,పదోన్నతుల షెడ్యూల్ వెంటనే ప్రకటించాలని,సిపిఎస్ విధానాన్ని అమలుచేస్తూ ఉత్తర్వులు ఇవ్వాలని డిమాండ్ చేశారు.317 జీవో వల్ల నష్టపోయిన ఉపాధ్యాయులకు ,స్పౌస్ కేటగిరి భార్యాభర్తలకు న్యాయం చేయాలని అప్పీల్ను వెంటనే పరిష్కరించాలన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు దాసరి భీమయ్య,బండారి సతీష్,ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



## సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన సదస్సు

<u>*వెల్గటూర్,ప్రభాతవార్త :*</u>

జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్,హర్ష శ్రీ డిగ్రీ కళాశాలలో బుధవారం సీఐ బిళ్ల కోటేశ్వర్,ఎస్సై నరేష్‌కుమార్ సైబర్ క్రైమ్,ట్రాఫిక్ రూల్స్,ర్యాగింగ్,ఈవ్ టీజింగ్,ఫోక్సో,డ్రగ్స్ వల్ల కలిగే నష్టాలపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు,యువత సెల్‌ఫోన్,ల్యాప్ టాప్,ఇంటర్నెట్ వాడడం ఎక్కువైందని,అపరిమితంగా వాడుతున్నవారే ఎక్కువ సైబర్ క్రైమ్ బారిన పడుతున్నారన్నారు.సైబర్ క్రైమ్‌పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని,ముఖ్యంగా విద్యార్థినిలు,మహిళలు తమ వివరాలను గోప్యంగా ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.లాటరీ వచ్చిందని,కుపన్స్ ,అనవసర లింకులు షేర్ చేస్తూ ఓఎల్‌ఎక్స్‌లో వాహనాలు తీసుకుంటామంటూ,కొనుగోలు చేస్తామంటూ పలు రకాలుగా సైబర్ నేరగాళ్ల మోసాలకు పాల్పడుతున్నారని,అలాంటి వారిపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.



## ఈటల రాజేందర్ పై దాడిని ఖండిస్తూ కెసిఆర్ దిష్టి బొమ్మ దహనం

<u>*కొడిమ్యాల ప్రభాత వార్త:*</u>

మునుగోడులో బుధవారం జరిగిన ఘటనలో హుజురాబాద్ ఎమ్మెల్యే బిజెపి రాష్ట్ర చేరికల కమిటీ ఛైర్మన్, బిజెపి కార్యవర్గ సభ్యులు ఈటల రాజేందర్ పై టిఆర్ఎస్ పార్టీ చిల్లర రౌడీలు, గుండాలు కర్రలతో, రాళ్ళతో దాడి చేయడంతో రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు బిజెపి కొడిమ్యాల మండలశాఖ ఆధ్వర్యంలో బుధవారం కరీంనగర్ - జగిత్యాల ప్రధాన రహదారి పూడూర్ చౌరస్తాలో కెసిఆర్ దిష్టిబొమ్మ దహనం చేసి నిరసన తెలుపడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ ఈటల రాజేందర్ పై ప్రచార వాహనాలను ధ్వంసం చేసిన టిఆర్ఎస్ పార్టీ గుండాలను వెంటనే అరెస్ట్ చేసి ఈటల రాజేందర్‌కు క్షమాపణ చెప్పాలని లేని పక్షంలో టిఆర్ఎస్ మంత్రులకు, ఎమ్యెల్యేలకు తగిన గుణపాఠం చెప్తామని అన్నారు.

టిఆర్ఎస్ పార్టీ ఎన్ని జిమ్మిక్కులు చేసినా మునుగోడులో బిజెపి జెండా ఎగరడం ఖాయం. రాజగోపాల్‌రెడ్డి గెలుపును ఎవరు ఆపలేరన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ఉపాధ్యక్షులు చల్లా శ్రీనివాస్‌రెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు ఏలేటి నరసింహరెడ్డి, బిజెపి కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు సురకంటి ముత్యంరెడ్డి, బిజెవైఎం మండల అధ్యక్షులు పీసరి నాగరాజు, బిజెపి మండల కార్యదర్శి బైరి హరీష్, బిజెపి ఓబిసి మండలం ప్రధాన కార్యదర్శి పెద్ది శ్రీనివాస్, బిజెపి మండల ఉపాధ్యక్షులు ఆకునూరి తిరుపతి, బిజెపి మండల కార్యదర్శి కడుకుంట్ల శోభన్, కొడిమ్యాల పట్టణ అధ్యక్షులు ఎర్రోజు చారి, బిజెపి ఎస్సీ మండల మోర్చా ప్రధాన కార్యదర్శి అరుణ్‌కుమార్, బిజెపి ఓబిసి మోర్చా మండల ఉపాధ్యక్షులు మచ్చ రాజు,

మహేందర్, బిజెవైఎం మండల ఉపాధ్యక్షులు చొక్కాల నరేష్, బిజెవైఎం కొడిమ్యాల పట్టణ అధ్యక్షులు కంచర్ల మనోజ్, బిజెపి నాయకులు బుట్కు శ్రీను, కాసాని గంగాధర్, జిట్టవేని గంగాధర్, కాసాని మహేష్, కాసాని తిరుపతి, కాట్నపెల్లి చంద్రశేఖర్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





మెటుపల్లి వార్త

# సైబర్ నేరాల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలి

## -ఎస్సై మన్మధరావు

మెట్‌పల్లి - ప్రభాతవార్త :

సెల్‌ఫోన్ల ద్వారా సైబర్ నేరాలు బాగా జరుగుతున్నాయని ఇట్టి సైబర్ నేరాల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని మెట్‌పల్లి ఎస్సై



మన్మధరావు తెలిపారు. బుధవారం పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన సైబర్ నేరాలపై అవగాహన సదస్సులో ఎస్సై మాట్లాడుతూ లాటరీ తగిలిందని, లక్ష రూపాయల బహుమతి వచ్చిందని ఫోన్లకు సమాచారం వస్తుందని ఇట్టి విషయాన్ని కొందరు నిజమని నమ్మి బ్యాంక్ ఖాతా వివరాలను పంపుతున్నారాని దాంతో తమ తమ బ్యాంక్ ఖాతాలలో ఉన్న సొమ్మును చేతులారా పోగొట్టుకుంటున్నారాని స్పష్టం చేశారు. అలాగే ఆధార్‌కార్డులను అప్‌డేట్ చేయాలని, లేకపోతే బ్యాంక్ ఖాతాలు బ్లాక్ అవుతాయని సమాధానం రావడంతో ఖాతాదారులు అయోమయానికి గురవుతున్నారాని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఫోన్లలో వచ్చే సమాచారానికి వెంటనే స్పందించవద్దని హితవు పలికారు. ఫోన్లకు వచ్చే లింకులను అమోదించవద్దని విద్యార్థులకు పిలుపునిచ్చారు. మోసాల బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా. బూర్ల చంద్రశేఖర్, ఉపన్యాసకులు రాజేంధర్, మనోజ్, వెంకయ్య, మధుబాబు, గట్టయ్య, అన్వేష్, లక్ష్మినారాయణ, విద్యార్థులు పాల్గొన్నారు.

# గల్ఫ్ జెఎసి ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం

మల్లాపూర్ - ప్రభాతవార్త :

మండలంలోని సిరిపూర్ గ్రామంలో గల్ఫ్ జెఎసి అత్మీయ సమ్మేళనం బుధవారం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర గల్ఫ్ జెఎసి చైర్మెన్ గుగ్గిల్ల రవిగౌడ్ మాట్లాడుతూ ఈ రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు గల్ఫ్ కార్మికుల వేలకోట్ల కష్టార్జితాన్ని ఫారెక్స్ దోచుకుంటూ గల్ఫ్ కార్మికుల సంరక్షణ, సంక్షేమం మరిచి గల్ఫ్ కార్మికుల సమస్యలని మరిచి గాలికి వదిలేశారాన్నారు. గల్ఫ్ కార్మికుల సమస్యల పరిష్కారం కొరకు కార్మికులు, కార్మికుల కుటుంబాలు ఏకమై సంఘటితంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సర్పంచ్ భూక్య గోవింద్ నాయక్ మాట్లాడుతూ గల్ఫ్ కార్మికుల కోసం నిస్వార్థంగా పాటుపడుతున్న గల్ఫ్ జెఎసికి అభినందనలు తెలిపారు. పొట్టకూటి కోసం విదేశాలు వెళ్ళిన కార్మికుల సంక్షేమ బోర్డు యొక్క అవసరాన్ని , ఆవశ్యకతను, గల్ఫ్‌లో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను స్థానిక ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు సోమ నాగార్జునరెడ్డి, మరిశెట్టి మహేష్, గల్ఫ్ జెఎసి నాయకులు, కార్మికులు, కార్మికుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



# నిరంకుశ పాలనకు నిదర్శనం...ఎమ్మెల్యే ఈటెలపై దాడి

## -నిరసనగా బిజెపి ఆధ్వర్యంలో సిఎం దిష్టిబొమ్మ దహనం

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :

మునుగోడు నియోజకవర్గం ఉప ఎన్నికల్లో భాగంగా చిలివేరి గ్రామంలో జరిగిన బిజెపి ఎన్నికల ప్రచారంలో హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటెల రాజేంధర్‌పై టిఆర్ఎస్ నాయకులు చేసిన దాడిని ఖండిస్తూ పట్టణంలోని పాతబస్టాండ్ వద్ద జాతీయ రహదారిపై నిరసనలు తెలుపుతూ బిజెపి శ్రేణులు సిఎం కెసిఆర్ దిష్టిబొమ్మను బుధవారం దహనం చేశారు. ఈ సందర్భంగా బిజెపి పట్టణాధ్యక్షుడు బొడ్ల రమేష్ మాట్లాడుతూ హుజురాబాద్ ఎమ్మెల్యేపై దాడి చేయడం ప్రజాస్వామ్యాన్ని పరిహసించడమేనని తెలిపారు. ప్రజలు ఎన్నుకున్న ఒక ఎమ్మెల్యేకు తగిన రక్షణ కల్పించకపోవడం ప్రభుత్వ వైఫల్యమని ఇది అనుకోకుండా జరిగిన ఘటన కాదని ముమ్మాటికి పథకం ప్రకారం జరిగిందన్నారు. నిబంధనల మేరకు తన వాహనాన్ని ప్రచారంకు నిర్వహిస్తుంటే అడ్డుకుని దాడి చేయడం గర్హనీయమని ఎంతలా రెచ్చగొట్టినా సంయనం, సహనం కొల్పోకుండా ఈటెల రాజేంధర్ ప్రదర్శించిన స్థిత ప్రజ్ఞత ప్రశంసనీయమని తెలిపారు. ఫాంహౌజ్ బాగోతాన్ని ప్రశ్నించిన పాపానికి ఇంతలా పగ బడుతారా, మీ పార్టీకి మంత్రి, ఎమ్మెల్యే పదవులకు రాజీనామా చేసి బయటకు వచ్చినా మీ పగ చల్లరా లేదా అని ప్రశ్నించారు. ప్రజల ఆధారాభిమానాలతో సొంతంగానే ఎమ్మెలే య అయ్యారాని , అయినా ఒక బిసి బిడ్డపై ఎందుకింతా కక్ష సాధింపు, ఒక ఉద్యమకారుడిపై ఎందుకింత ప్రతికార ధోరణి అని సిఎం కెసిఆర్‌ని ప్రశ్నించారు. మీ విధానాలను వ్యతిరేకిస్తే విరోధులవుతారా ప్రజాస్వామ్యంలో భిన్న వాదనలకు తావు లేదా అని ప్రశ్నించారు. అసెంబ్లీలో ప్రశ్నిస్తే గొంతు నొక్కుతారు. ప్రచారానికి వస్తే అడ్డుకుంటారు ఇదేం నిరంకుశత్వం అని అడిగారు. ప్రజలారా...ఒక్క సారి అలోచించండి ఇలాంటి దురంహకారాన్ని మనం కోరుకున్నామా.. సంబద్ధ వర్ణాలు పోరాడే తెలంగాణ తెచ్చుకున్నామని మళ్ళీ నిజాం నియంతృత్వ పాలనను చూసేందుకేనా అని అడిగారు. ఒక కుటుంబ పాలనలో మగ్గిపోయేందుకేనా ఓటు వేసి గెలిపించింది ప్రజాస్వామ్యాని పరిహసించిన వారికి తగిన గుణపాఠం చెప్పేలా సరైన నిర్ణయం తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి, బిజెవైఎం నాయకులు ఇల్లెందుల శ్రీనివాస్, దొనికెల నవీన్, బద్దం గంగాధర్‌రెడ్డి, జెఎన్ సునీత వెంకట్, యాదగిరి బాబు, కొమ్ముల రాజ్‌పాల్‌రెడ్డి, గంప శ్రీనివాస్, బత్తిని శంకర్, ఆర్మూర్ రంజిత్, రఘు, అజయ్, శ్రీరాం శివ, కుమార్, లక్ష్మణ్, రాజరెడ్డి, సుంకె ఆశోక్, పుల్ల సౌజన్య, వరలక్ష్మి, సునంద, జెట్టి రూపేష్, బొడ్ల ఆనంద్, విజయ్, గంగాధర్, తోకల సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.



# రెండవరోజుకు చేరిన లయన్స్‌క్లబ్ ఉచిత డయాబెటిస్ క్యాంప్

మల్లాపూర్ - ప్రభాతవార్త :

లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత డయాబెటిస్ క్యాంప్



రెండవ రోజు మండలంలోని రత్నాపూర్ గ్రామంలో బుధవారం జరిగింది. ఈ సందర్భంగా శిబిరంలో 110మందికి షుగర్ టెస్ట్‌లు చేయగా 25మందికి షుగర్ ఉన్నట్లు నిర్ధారణ అయింది. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు ఎస్.వెంకటస్వామి, సభ్యులు రాజన్న, గుండ రాజేంధర్, బోడ విజయ్, దేవ, సునీల్, నల్ల నర్సయ్య, దేవ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# డ్రాప్ అవుట్స్ ఒపెన్ 10, ఇంటర్లో చేరాలి

మల్లాపూర్ - ప్రభాతవార్త :

ఉమ్మడి కరీంనగర్ ఒపెన్ స్కూల్ కో ఆర్డినేటర్ చల్వాజీ నాగేశ్వర్‌రావు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సిరిపూర్‌లోని ఒపెన్ స్కూల్ సెంటర్‌ను బుధవారం సందర్శించారు. బడి బయట ఉండి 14కసం.లు నిండిన ప్రతి ఒక్కరూ చదువు కొనసాగించుటకు ఒపెన్ స్కూల్‌లో చేరి విద్యార్హతలు పెంచుకోవచ్చని తెలిపారు. ఈ సందర్భంగా సెంటర్ కో ఆర్డినేటర్ వెంకటరమణ మాట్లాడుతూ ఈనెల 10లోగా పాఠశాలను సందర్శించి మరిన్ని వివరాలు తెలుసుకోవాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం ఎస్.వెంకటరమణ, సహాయ ఉపాధ్యాయులు శంకర్, హరినాథ్, శ్రీనివాస్, సుధాకర్, ప్రణీత రాణి, తదితరులు పాల్గొన్నారు



# ఈటేలపై దాడి చేసిన వారిని తక్షణమే అరెస్టు చేయాలి

చొప్పదండి ప్రభాతవార్త:

మునుగోడులో హుజురాబాద్ శాసన సభ్యులు ఈటేల రాజేందర్‌పై దాడిచేసిన టిఆర్ఎస్ నాయకులనుతక్షణమే అరెస్టు చేయాలని బిజెపి మండలశాఖ అద్యక్షులు మావురం సుదర్శన్‌రెడ్డి, పట్టణశాఖ అద్యక్షులుబత్తిని



ప్రశాంత్‌లుడిమండ్ చేశారు. ఈ మేరకు చొప్పదండిలో, చాకుంటలో సిఎం కెసిఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేసి వారు మాట్లాడారు. రాష్ట్రంలో రాక్షస పాలన కొనసాగుతుందని అన్నారు. ఓటమి భయంతోనే టిఆర్ఎస్ నాయకులు దాడులకు పాల్పడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజేపి జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మినారాయణ, ఎంపిటిసి తోట కోటేష్ పటేల్, మండల ప్రధాన కార్యదర్శి గంకిడివెంకటరమణరెడ్డి, సీనియర్ నాయకులు బొంగోని తిరుపతి గౌడ్, బిజెవైఎం మండల అద్యక్షులు మొగిలి మహేష్, శక్తికేంద్ర ఇంచార్జీ నార్ల ఆదిత్య, వెల్మ రెడ్డిమహేందర్ రెడ్డి, బూత్ అద్యక్షులు ముద్దం చందు, సంబోదువెంకటేష్, కంకణాల సంతోష్, కుక్కల అంజయ్య, గర్శకుర్తి సాయి, బిజేపి పట్టణ ప్రధాన కార్యదర్శి వెంకటరమణ, యువమోర్చా అద్యక్షులు తాడూరి శివకృష్ణ, దళితమోర్చ అద్యక్షులు సుధాకర్, జగన్, సాయి గణేష్, రాకేష్,సమర్, సంపత్, కుమార్, సాగర్, తదితరులు పాల్గొన్నారు.

# ఇంటి పన్నులు తగ్గించాలని పోస్టుకార్డుల ఉద్యమం

చొప్పదండిప్రభాతవార్త:

పట్టణంలో పెరిగిన ఇంటి పన్నులను తగ్గించాలని ఐక్యకార్యచరణ సమితి పిలుపు మేరకు పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో సభ్యులు సిరిపురం మల్లేశం ఆద్వర్యంలో వ్యాపారులు, హమాలీలు, మహిళ కూలీలు, ఐటి శాఖమంత్రి కెటిఆర్‌కు పోస్టుకార్డులు రాసి నిరసన తెలిపారు. ఈకార్యక్రమంలో చిల్ల శ్రావణ్‌కుమార్, కొక్కుల రామ్‌మోహన్, పెద్ది లక్ష్మికాంతం, సిరిపురంతిరుపతి, సత్యనారాయణ, ఎన్నం చంద్రమౌళి, మారం గంగమల్లు, మారం సత్తయ్య, చిల్ల అంజయ్య, చిల్ల లక్ష్మినారాయణ, కనుకమ్మ, సత్తవ్వ, లచ్చవ్వ, రాజవ్వ, నర్సవ్వ, లక్ష్మి, కావ్య, శంకరమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు అర్థికంగా అభివృద్ధి చెందాలి

## నాబార్డ్ డిడియం మనోహర్ రెడ్డి

సిరిసిల్ల టౌన్ ,ప్రభాతవార్త :

మహిళలు అర్థికంగా అభివృద్ధి చెందాలని నాబార్డ్ అధ్వర్యంలో ఉచిత మగ్గం శిక్షణ ఇవ్వడం జరుగుతుందని డిడిఎం మనోహర్ రెడ్డి అన్నారు.బుధవారం మున్సిపల్ పరిధిలోని పెద్దూరులో మహిళలకు మగ్గం ఉచిత శిక్షణ కార్యక్రమంలో శిక్షణ పూర్తి చేసిన వారికి సర్టిఫికెట్లు అందజేశారు .ఈ సందర్భంగా మనోహర్ మాట్లాడుతూ నాబార్డ్ సౌజన్యంతో జనవికస గ్రామిణ అభివృద్ధి సంస్థ అధ్వర్యంలో 15 రోజుల పాటు ఉచిత శిక్షణ ప్రారంభించుకోవడం జరిగిందన్నారు.కుటీర పరిశ్రమల ద్వారా సూక్ష్మ వ్యాపార అభివృద్ధి పథకం ద్వారా నాబార్డ్ మేలాలకు మహిళలు తయారు చేసిన ఉత్పత్తులను మార్కెటింగ్ చేసుకునే అవకాశాన్ని కల్పించడం జరుగుతుందని తెలిపారు.మగ్గం వర్క్‌లో మెలుకువలు నేర్చుకున్న సాధారణ వస్త్రాలను తీసుకుని వాటికి మార్కెట్లో రేటు వస్తుందని అన్నారు.మగ్గం వర్క్ పూర్తి చేసిన 30మందికి సర్టిఫికెట్లు అందజేశారు.ఈ కార్యక్రమంలో జనవికాస గ్రామిణ అభివృద్ధి సంస్థ కార్యదర్శి సంపత్,ప్రతినిధి రాజు,రమాదేవి,లత, మనిషా తదితరులు పాల్గొన్నారు.



# కొనుగోలు కేంద్రం ప్రారంభం

సిరిసిల్ల టౌన్ ,ప్రభాతవార్త :

మున్సిపల్ పరిధిలోని 10వార్డు చిన్నబోనాలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ ప్రారంభించారు.ఈ సందర్భంగా చైరన్‌పర్సన్ మాట్లాడుతూ రైతు పండించిన ప్రతి ధాన్యం గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని అన్నారు.ప్రభుత్వం నిబంధనల ప్రకారం వరి ధాన్యం కొనుగోలు కేంద్రలకు తీసుక వచ్చి ప్రభుత్వ మద్దతు ధరకు కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు.వరి ధాన్యం కొనుగోలు కేంద్రలలో అన్ని మౌళిక వసతులు ఏర్పాటు చేయాలని కొనుగోలు కేంద్రాల నిర్వహకులకు ఆదేశించారు.రైతులను నమ్మి మోసపోవద్దని రైతులకు సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు గడ్డం నర్సయ్య,మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య,ఎమ్మార్వో విజయ్ కుమార్,కౌన్సిలర్ బొల్గం నాగరాజు,కల్లూరి లత మధు,విశ్వనాథ స్వామి ఆలయ దర్మకర్త పంగ రవి,మండల వ్యవసాయ విస్తరణ అధికారి తిరుపతి,తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థుల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తున్న ఉఆధ్యాయిలపై చర్యలు తీసుకోవాలి

సిరిసిల్ల టౌన్ ,ప్రభాతవార్త :

జిల్లాలో విద్యార్థులపై వేధింపులకు గురి చేస్తున్న కీచక ఉపాధ్యాయిలపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లారపు ప్రశాంత్ డిమాండ్ చేశారు.బుధవారం నిర్వహించిన సమావేశంలో ప్రశాంత్ మాట్లాడుతూ గత వారం రోజులుగా విద్యార్థులపై వరసగా వేధింపులకు గురి చేస్తు ఉపాధ్యాయ వృత్తికే మచ్చ తీసుకువస్తున్నారని అన్నారు.అక్షర జ్ఞానం అందించి అందరిలో మిన్నగా భావి భారత పౌరులను తీర్చి దిద్దాల్సిన ఉపాధ్యాయిలు కొందరు పెడదారిలో వెళ్లి ఉపాధ్యాయ వృత్తికి అపవాదం తీసుకవస్తున్నారని అన్నారు.జిల్లాలో ఉన్న విద్యా సంస్థలకు షీ టీం ద్వారా విద్యార్థులకు ఉపాధ్యాయిలకు అవగాహన సదస్సులు నిర్వహించాలని అన్నారు.జిల్లా అధ్యక్షుడు మంద అనిల్ ఉపాధ్యక్షుడు రాకేష్, కళ్యాణ్, కార్యదర్శి సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.



# ఆయిల్ ఫాం సాగుపై అవగహన పెంచుకోవాలి:ఏఓ మోహన్

రామగిరి, నవంబర్02, ప్రభాతవార్త

ఆయిల్ ఫాం పంటల సాగుపై రైతులు ప్రత్యేక దృష్టి పెట్టి అవగహన పెంచుకోవాలని రామగిరి మండల వ్యవసాయ విస్తరణ అధికారి ఏఓ భూక్య మోహన్ అన్నారు. వివరాల్లోకి వెళ్ళితే వారం రామగిరి మండలంలోని రత్నాపూర్ గ్రామంలోని రైతు వేదికలో సర్పంచ్ పల్లె ప్రతిమ అధ్యక్షతన ఆయిల్ ఫాం సాగుపై నిర్వహించిన అవగహన సదస్సులో పాల్గొన్న రైతులనుద్దేశించి ఏఓ భూక్య మోహన్ మాట్లాడుతూ రైతులు ఆయిల్ ఫాం సాగుతో అధిక లాభాలను సాధించవచ్చని అన్నారు. ఈ సాగుపై రైతులు అవగహన పెంచుకోవాలని తద్వారా అధిక లాభాలు పొందాలని అన్నారు. ఈ సాగుకు ప్రభుత్వం కూడా పోత్సహం ఇవ్వడంలో భాగంగా సబ్సిడీ అందజేస్తుందని తెలిపారు. ఆయిల్ ఫాం మొక్కలు నాటాక మధ్యలో అంతరపంటలు వేసుకోవచ్చని దీంతో అధిక లాభార్జన పొందవచ్చన్నారు. ఈ అవగహన కార్యక్రమంలో వ్యవసాయ ఏఈఓ అరవింద్, రైతు బంధు అధ్యక్షులు కుమార్, తదితరులున్నారు.



# ఈటలపై దాడికి నిరసనగా మంథనిలో ధర్నా

## దాడిని ఖండించిన మంథని బీజేపి

మంథని, నవంబర్02, ప్రభాతవార్త

మునుగోడు ఉప ఎన్నికల ప్రచారంలో మాజీ మంత్రి, హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్‌పై జరిగిన దాడికి నిరసనగా మంథని పట్టణంలో బీజేపి నాయకులు ధర్నా నిర్వహించిన మంథని పట్టణ అధ్యక్షులు ఎడ్ల సదాశివ్ ఈటలపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండించారు. బుధవారం మంథని పట్టణంలో బీజేపి ఆధ్వర్యంలో ప్రధాన రోడ్డుపై నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో కేసీఆర్‌కి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మునుగోడు ఎన్నిక ప్రచారంలో ఉన్న ఈటలపై టీఆర్ఎస్ నాయకులు రౌడీలా రాళ్లతో, కర్రలతో దాడికి చేయడం హేయమైన చర్యని ఖండించారు. తెలంగాణ ప్రజలు టీఆర్ఎస్ రాక్షస పాలనను గమనిస్తున్నారని రాబోయ్యే రోజుల్లో తగిన బుద్ధి చేప్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సంతోష్, రాజేందర్, రమేష్, సత్యం, సతీష్, క్రాంతి కుమార్, రవి, సాగర్, రాజు, శంకర్, సందఫ్, నారాయణ, తిరుపతి, తదితరులున్నారు.






# కొనుగోలు కేంద్రాలను ప్రారంభించండి

కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :

మండలంలోని ఆయా గ్రామాలలో ఉన్న వరి కొనుగోలు కేంద్రాలలో రైతులు పండించిన వరి ధాన్యాన్ని నింపారు. రాష్ట్ర ప్రభుత్వం త్వరితగతిన



కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి రైతులను ఆదుకోవాలని మండలంలోని రైతులు కోరుతున్నారు. వాతావరణ మార్పిడి వల్ల వాయుగుండాలు ఏర్పాడి రైతుల పాలిట గుదిబండ కాకముందే కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి రైతులను ఆదుకోవాలన్నారు. కొనుగోలు కేంద్రాలను ప్రారంభించకపోతే దళారులకు అన్ని మోసపోయి రైతులు ఆర్థికంగా దెబ్బతినే ప్రమాదం ఉందని రైతులు వాపోతున్నారు. ఇప్పటి వరకే పచ్చివడ్లను క్వింటాలకు 1620 చొప్పున కొంటున్నారని మండలంలోని రైతులు అనుకుంటున్నారు.

# ప్రభుత్వ విద్యాసంస్థలను బలోపితం చేయాలి:మారుతి

మంథని, నవంబర్02, ప్రభాతవార్త

మంథని నియోకవర్గంలోని ప్రభుత్వ విద్యాసంస్థలను బలోపితం కొరకు



ప్రతి ఒక్కరు పని చేయాలని మంథని విద్యార్థి యువత వ్యవస్థాపక అధ్యక్షులు కొండెలా మారుతి అన్నారు. బుధవారం మంథని విలేకరుల సమావేశంలో మాట్లాడిన ఆయన ప్రభుత్వ కళాశాలలను నిర్వీర్యం చేస్తూ ప్రయివేట్ కళాశాలల యజమానులు నిబంధనలకు విరుద్ధంగా నడిపిస్తున్నారని ఆరోపించారు. కేజీ నుంచి పీజీ వరకు ఉచిత విద్య పిల్లలకు అందినప్పుడే బంగారు తెలంగాణ సాధ్యమైతుందన్నారు. అందుకు అనుగుణంగా విద్యా, వైద్యం అందరికి అందుబాటులో ఉండే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రామగుడు మారుతి, శ్యాంసుందర్, తదితరులున్నారు.

# సైనిక్ పాఠశాలలో హరితహారం

చొప్పదండి ప్రభాతవార్త:

మండల పరిధిలోని రుక్మాపూర్‌సాంఘిక సంక్షేమ గురుకుల సైనిక పాఠశాలలో హరితహారంలో భాగంగా 300 మొక్కలను నాటారు. మహాగని, చింత, వేప, కానుగ, రాగి మొక్కలను గ్రామ సర్పంచ్ చిలుక లిం గయ్య నిర్ణయం తీసుకుని నాటారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి ముద్దసాని రంగన్న, పాఠశాల ప్రిన్సి పల్ సి.హెచ్. లచ్చయ్య, డైరెక్టర్ పి.ఆర్. రవికుమార్, ఫీల్డ్ అసిస్టెంట్ అంజలి, స్వప్న, పాల్గొన్నారు.



# ప్రజాస్వామ్యమా... అధికార దౌర్జన్యమా..?

**- దాడులు చేయడం టిఆర్ఎస్ పార్టీ అహంకారానికి నిరద్శనం**
**- మునుగోడులో ఓటమి భయంతోనే దాడులు**
**- బిజెపి జగిత్యాల నియోజకవర్గ నాయకులు డా.శైలేంధర్ రెడ్డి**



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** రాష్ట్రంలో ప్రజాస్వామ్యం కాదని,టిఆర్ఎస్ పార్టీ అధికారం అడ్డం పెట్టుకొని దౌర్జన్యం చేయడం సరికాదని జగిత్యాల బిజెపి నియోజకవర్గ నాయకులు డా.ఎడమల శైలేంధర్ రెడ్డి మండిపడ్డారు.మునుగోడులో ఈటెల రాజేంధర్ పై దాడికి నిరసనగా జగిత్యాల జిల్లా కేంద్రంలోని తాహశీల్ చౌరస్తాలో బుధవారం రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ దిష్టిబొమ్మ బిజెపి నాయకులు దగ్ధం చేశారు.బిజెపి నాయకులు శైలేంధర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజాస్వామ్య బద్దంగా సామరస్యంగా ఎన్నికల ప్రచారం జరుగుతున్న సమయంలో తెరాస గుండాలు అమానుషంగా రాళ్లు,రాడ్లతో దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని,ఈ ఘటనకు సంబంధించి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ తక్షణమే బాధ్యత వహించి ప్రజలు కట్టబెట్టిన ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.జగిత్యాల నియోజకవర్గం కూడా అభివృద్ధి చెందాలి అంటే పార్టీలు జగిత్యాల ప్రజల పక్షాన జగిత్యాల శాసన సభ్యుడు డా.సంజయ్ కుమార్ రాజీనామా చేయాలని అన్నారు.జగిత్యాల నియోజకవర్గం అభివృద్ధి చెందాలి అంటే రాజీనామా చేసి ఉప ఎన్నికలు వస్తేనే జగిత్యాల నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని ఆయన పేర్కొన్నారు.మునుగోడు ఉప ఎన్నికల్లో ప్రచారంలో భాగంగా హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేంధర్ ఎన్నికల నియామావలికిక లోబడి ప్రచారం నిర్వహిస్తుండగా ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి నేతృత్వంలోని టిఆర్ఎస్ గుండాలు బరితెగించి రాళ్ల దాడి చేయడం జరిగింది.దానికి నిరసనగా బుధవారం కెసిఆర్ దిష్టిబొమ్మ దహనం చేయడం జరిగింది.దీనికి నిరసనగా భారతీయ జనతా పార్టీ జగిత్యాల పట్టణం,రూరల్ శాఖ ఆధ్వర్యంలో కెసిఆర్ దిష్టిబొమ్మ దహనం చేయడం జరిగింది.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అసలు సిసలైన ఉద్యమకారుడు బిసి ముద్దుబిడ్డ జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని ఉద్యమ సమయంలో పెద్దఎత్తున పోరాటం చేస్తే ఏర్పడ్డ తెలంగాణలో కెసిఆర్ నియంతత్వాన్ని ప్రశ్నిస్తున్నందుకు పకడ్బందీ వ్యూహంతో దాడి చేయడం,మునుగోడులో టిఆర్ఎస్ ఓడిపోతున్న అసహనంతో దాడికి టిఆర్ఎస్ గుండాలు ఎగబడుతున్నారని ఆరోపించారు.ఇట్టి కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు వీరబత్తిని అనిల్ కుమార్,రూరల్ మండల అధ్యక్షుడు నలువాల తిరుపతి,బిజెపి నాయకులు పన్నాల తిరుపతి రెడ్డి,పట్టణ ప్రధాన కార్యదర్శి ఆముదరాజు,చిలుకమారి మదన్మోహన్,బొడ్డు పెద్ద గంగారాం,సుంకెట దశరథరెడ్డి,కొక్కు గంగాధర్,ఉమేష్ మెరుగు,నలువాల అశోక్,నక్క జీవన్,చింత అనిల్,విష్ణు కొడిపెల్లి,కుక్కల ధర్మేంధర్,దీటి వెంకటేష్,పవన్ సింగ్, కొక్కిస సత్తయ్య, ముద్దం రాములు,బైరి రాజేంధర్,కొండ్ర రవితేజ, ముష్కం సాయికిరణ్, సరిగల రాజలింగం,తిరుపురం సాయికృష్ణ, పిస్క రాఘవ,వినీత్, నాగరాజు, దాము, బాసెట్టి ప్రభాకర్,ఎడమల వెంకటరాజం, కోటగిరి వినయ్‌కుమార్, కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రాణాలు అర్పించిన కూలీలను విస్మరించిన ఖతార్ ప్రభుత్వం

**- ఫిఫా వరల్డ్ కప్ లాభం రూ.లక్షా 40వేల కోట్లు**
**- అయినా మృతులకు పరిహారం లేదు**
**- జగిత్యాల జిల్లాలో పర్యటించిన ఫ్రాన్స్ టివి రిపోర్టర్**



**మల్లాపూర్ - ప్రభాతవార్త :** ఖతార్‌లో గత సంవత్సరం పనిప్రదేశంలో జరిగిన ప్రమాదంలో మృతిచెందిన జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండలం చిట్టాపూర్ గ్రామానికి చెందిన సురకంటి జగన్ కుటుంబాన్ని బుధవారం ఫ్రాన్స్ టివి జర్నలిస్ట్ జెర్మెన్ బస్లే ఇంటర్వ్యూ చేశారు. ఇంటి పరిసరాలను, గ్రామాన్ని డ్రోన్ కెమెరా ద్వారా వీడియో తీసుకున్నారు. గల్ఫ్ మృతుడి కుటుంబ సభ్యుల తెలుగు సంభాషణలను ప్రవాసి మిత్ర లేబర్ యూనియన్ అధ్యక్షుడు స్వదేశ్ పరిపండ్ల ఇంగ్లీష్‌లోకి అనువదించి తెలిపారు. గల్ఫ్ జెఎసి చైర్మెన్ గుగ్గిల్ల రవిగౌడ్, విదేశీ జర్నలిస్ట్ మార్గదర్శకులుగా వ్యవహరించారు. ఈనెల 20న ఖతార్‌లో ప్రారంభం కానున్న ప్రపంచ ఫుట్‌బాల్ (ఫిఫా వరల్డ్‌కప్) సందర్భంగా ఖతార్‌లో ఫుట్‌బాల్ స్టేడియాలు, సంబంధిత నిర్మాణ పనులు చేసేటప్పుడు మృతి చెందిన ఆసియా దేశాల వలస కూలీల విషయం ప్రపంచ వ్యాప్తంగా చర్చనీయాంశగా మారగా అంతర్జాతీయ మీడియా దృష్టి పెట్టింది. ఖతర్‌లో మృతిచెందిన భారతీయ వసల కూలీల కుటుంబాల స్థితిగతులపై ఇటీవల ఇండియన్ ఎక్స్‌ప్రెస్ ఇంగ్లీష్ దిన పత్రికలో ప్రచురితమైన బ్యానర్ ద్వారా కథనం జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో సంచలనం సృష్టించింది. ఈ వార్త కథనంలో పెర్కొన్న తొమ్మిది మంది మృతుల్లో ముగ్గురు తెలంగాణలోని జగిత్యాల, నిజామాబాద్ జిల్లాలకు చెందిన వారే కావడం గమనర్హం. గల్ఫ్ వలసల విశ్లేషకులు అంతర్జాతీయ కార్మిక నిపుణుడు మంద భీంరెడ్డి, వలస కార్మికుల హక్కుల కార్యకర్త స్వదేశ్‌లు ఇద్దరు కలిసి ఈ సమాచారాన్ని ఇంగ్లీష్ దినపత్రికు అందించారు. ఇండియన్ ఎక్స్‌ప్రెస్ ద్వారా కథనంపై భారత విదేశాంగ శాఖ సహాయ మంత్రి వి.మురళీధరన్ స్పందించి మృతుల కుటుంబాలకు పరిహారం అందేలా ప్రయత్నించాలని దోహ ఖతర్‌లోని ఇండియన్ ఎంబస్సి అధికారులను ఆదేశించారు. టిఆర్ఎస్‌కు చెందిన చెవెళ్ళ లోక్‌సభ ఎంపి డా.గడ్డం రంజిత్‌రెడ్డి, కాంగ్రెస్‌కుచెందిన రాజ్యసభ ఎంపి రణదీప్ సింగ్ సూర్జేవాలా ఖాతార్‌లో మృతి చెందిన వలస కార్మికుల కుటుంబాలకు న్యాయం చేయాలని ప్రధాని మోడీని ట్విటర్ ద్వారా కోరారు. మృతుల కుటుంబాలకు ప్రభుత్వ ఉద్యోగం ఇచ్చే విషయం పరిశీలిస్తామని తెలంగాణ హోంశాఖమంత్రి మహమూద్ ఆలీ తెలిపారు. ఈ విషయంపై తమ శాఖ అధ్యయనం చేస్తుందని కార్మిక శాఖ మంత్రి సి.మల్లారెడ్డి తెలిపారు. ఈ కథనానికి స్పందించిన సిఎస్ఆర్ ఫౌండేషన్ చైర్మెన్ చెన్నమనేని శ్రీనివాసరావు చిట్టాపూర్, ముత్యంపేట, డబ్బా గ్రామాల్లోని మూడు ఖతార్ మృతుల కుటుంబాలను కలిసి పరామర్శించి వారి పిల్లల చదువుల కోసం రూ.10వేలను ఆర్థికసాయం చేశారు. వారికి రావాల్సిన పరిహారం కోసం న్యాయ పోరాటానికి సహాయం చేస్తామని తెలిపారు.

### మరణానికి కారణం ఏదైనా...పరిహారం ఇవ్వాలి

మృతుల కుటుంబాలకు పరిహారం ఇవ్వడానికి ...ఖతర్ ఫుట్‌బాల్ స్టేడియం పని ప్రదేశంలో జరిగిన మరణాలకు మాత్రమే పరిగణలోకి తీసుకుంటున్నారాని వలస కార్మిక నాయకులు మంద భీంరెడ్డి తెలిపారు. ఖతార్‌లో జరిగిన ప్రతిపని ప్రతక్ష్యంగా, పరోక్షంగా ఫుట్‌బాల్ ప్రపంచ కప్ పోటీలకు సంబంధం ఉన్నది కాబట్టి ఖతార్ భూభాగంలో జరిగిన ప్రతి మరణానికి ఫిఫా వరల్డ్ కప్ కమిటి నైతిక బాధ్యత వహించి పరిహారం ఇవ్వాలని మంద భీంరెడ్డి డిమాండ్ చేశారు. ఫుట్‌బాఇల్ స్టేడియాలు తదితర నిర్మాణాలు, నిర్వహణ కొరకు 8 బిలియన్ డాలర్ల లాభం చేకూరుతుందని అధికారికంగా అంచనా వేశారు. 17 బిలియన్లు అంటే 1700కోట్ల డాలర్లు. భారత కరెన్సీలో ఒక లక్షా 40వేల కోట్ల రూపాయలు. భారీ ఆదాయాన్ని సమకూర్చి ఫుట్‌బాల్ ప్రాజెక్టులో ప్రాణాలు వదిలిన వలస కార్మికులను ఆదుకోవడం ఖతార్‌తో సహా అంతర్జాతీయ సంస్థల కనీస ధర్మం అని గల్ఫ్ కాంగ్రెస్ చైర్మెన్ సింగిరెడ్డి నరేష్ తెలిపారు. గుండెపోటు, ఆత్మహత్యలు, తదితర కారణాల వల్ల మృతి చెందిన వలస కార్మికుల మరణాలను కూడా పరిగణలోకి తీసుకోవాలి. ముందు జాగ్రత్త చర్యలు తీసుకుంటే అధిక ఉష్ణోగ్రత మరణాలు, పని ప్రదేశంలో ప్రమాద మరణాలను నివారించగలిగే వారాని తెలిపారు.

# జాన్సన్ గ్లోబల్ విద్యార్థినికి నంది అవార్డు



**కరీంనగర్ ఎడ్యుకేషన్, ప్రభాతవార్త:** కూచిపూడి నృత్య పోటీల్లో జాన్సన్ గ్లోబల్ విద్యార్థిని భవిత నంది అవార్డు సాధించిందని పాఠశాల డైరెక్టర్ సంతోష్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. డాక్టర్ ఎపిజె అబ్దుల్ కలాం జయంతిని పురస్కరించుకొని కీర్తి ఆర్ట్స్ అకాడమీ అధ్వర్యంలో హైదరాబాద్‌లో నిర్వహించిన కూచిపూడి నృత్య పోటీల్లో జాన్సన్ గ్లోబల్ హైస్కూల్‌లో రెండవ తరగతి చదువుతున్న భవిత అనే విద్యార్థిని అద్భుతమైన ప్రదర్శన చేసి నంది అవార్డును కైవసం చేసుకుందని ఆయన తెలిపారు. చదువుతో పాటు పిల్లల్లో ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీయ్యడంలో జాన్సన్ గ్లోబల్ స్కూల్ ఎప్పుడు ముందు ఉంటుందని ఆయన అన్నారు. నంది అవార్డు సాధించిన విద్యార్థినికి, విద్యార్థిని తల్లిదండ్రులకు పాఠశాల సిబ్బంది అభినందనలు తెలియజేవారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ మహిపాల్‌రెడ్డి, యం.వి వరప్రసాద్, సింహాచలం, హరికృష్ణ, రాంరెడ్డి, వంగల సంతోష్‌రెడ్డి పాల్గొన్నారు.

# జాతీయ జెండా గద్దె కూల్చివేత



**ముత్తారం, ప్రభాతవార్త:** ముత్తారం మండలం మైదబండ గ్రామ పంచాయతీ కార్యాలయం ఎదుట ఏర్పాటు చేసిన జాతీయ జెండా గద్దెను గుర్తు తెలియని వ్యక్తులు కూల్చివేశారు. ఈ సంఘటనపై గ్రామస్థులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. జాతీయ జెండా గద్దెను కూల్చిన దుండగులను గుర్తించి కఠినంగా శిక్షించాలని గ్రామస్థులు డిమాండ్ చేశారు.

# మన ఊరు-మన బడి పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

**- ప్రత్యేక అధికారి డా.బి.నరేష్‌కుమార్**





**వెల్గటూర్,ప్రభాతవార్త :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలంలోని పాఠశాలల్లో కొనసాగుతున్న మన ఊరు-మన బడి పనులను నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ త్వరితగతిన పూర్తి చేయాలని ప్రత్యేక అధికారి డా.బి. నరేష్‌కుమార్ సూచించారు. బుధవారం రాజారాంపల్లి, ఎండపల్లి, కొత్తపేట, కొండాపూర్, ముత్తునూర్ పాఠశాలల్లో జరుగుతున్న మన ఊరు-మన బడి పనులను ఆయన పరిశీలించారు. ఆయా పాఠశాలల్లో ప్రహారీ గోడ,మరుగుదొడ్లు, మూత్రశాలల నిర్మాణం పనులు, విద్యుదీకరణ పనులను ఆయన పరిశీలించారు. ఈ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ, వీలైనంత త్వరగా పనులు పూర్తి చేయాలని సూచించారు. రాజారాం పల్లి,కొత్తపేట పాఠశాలలో మధ్యాహ్న భోజనం స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి మండల విధ్యాదికారి బత్తుల భూమయ్య పరిశీలించారు. కొత్తపేటలో మన ఊరు-మన బడి పనులు తుదిదశకు చేరుకోవడం ప్రత్యేక అధికారి నరేష్ కుమార్ సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎంపిడివో సంజీవరావు,మండల విధ్యాదికారి బత్తుల భూమయ్య, సర్పంచులు మారం జలేంధర్‌రెడ్డి,కొమ్ము రాంబాబు, అనుమల్ల తిరుపతి, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, నర్సింగం, సిఆర్‌పి రాజారాణి తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ పాదయాత్రలో జెడ్పీటీసీ నాగం

**చందుర్తి,ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ తెలంగాణలో చేపట్టిన పాదయాత్రలో చందుర్తి జెడ్పీటీసీ నాగం కుమార్ బుధవారం పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం పిలుపుమేరకు జెడ్పీటీసీ నాగం కుమార్ పాదయాత్రకు తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆవారి రమేష్, భీమ్రాజ్ కనకరాజు ఉన్నారు.



# మహాత్మనగర్‌లో ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ శిక్షణ అధికారుల బృందం

**తిమ్మాపూర్, ప్రభాత వార్త:** మహాత్మనగర్ గ్రామంలో ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ శిక్షణ అధికారుల బృందం బుధవారం పర్యటించింది. స్థానిక ఉర్దూ మీడియం పాఠశాల, అంగన్‌వాడీ సెంటర్లు, మహిళ సంఘాలను, మిషన్ భగీరథ ఆఫీస్‌ను సందర్శించారు. ఎంపిపి కేతిరెడ్డి వనిత పాఠశాలలో విద్యా విధానం, విద్యార్థుల హాజరు, మధ్యాహ్న భోజన పథకం, అంగన్‌వాడీ సెంటర్ల ద్వారా గర్భిణీలు, చిన్న పిల్లలకి అందిస్తున్న ఆహారం గురించి వివరించారు. అనంతరం గ్రామంలోని మహిళ సంఘాల గ్రూపులతో అధికారుల బృందం కాసేపు మాట్లాడుతూ... స్త్రీనిధి ద్వారా జరుగుతున్న మహిళల అభ్యున్నతి గురించి అధికారులకు ఎంపిపి వివరించారు. మిషన్ భగీరథలో నీటిని ఎలా శుద్ధి చేస్తున్నారో పరిశీలించారు. అక్కడి నుంచి ఎక్కడికి పంపింగ్ చేస్తున్నారో తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మడుపు శ్రీనివాస్ రెడ్డి, వార్డు సభ్యులు ఎర్రం సాగర్, గూడ తిరుపతి, మాతంగి పరమేశ్వరి, రవీందర్, కో ఆప్షన్ సభ్యులు ఎల్లారెడ్డి, తేజశ్రీ, నాయకులు అడిచర్ల




సత్యనారాయణ, జిల్లా సంక్షేమ అధికారి, ఎంపిడివో, ఎంఈవో, మిషన్ భగీరథ, ఏఈ, పాఠశాల ఉపాధ్యాయులు, ఆశాలు, అంగన్‌వాడీ టీచర్లు, మహిళ సంఘాల ప్రతినిధులు, గ్రామ పంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.

# పచ్చని చెట్ల నరికివేతపై ఎంఈఓ విచారణ

**- విచారణలో ఎన్నెనో అనుమానాలు.?**

**- ఫారెస్టు అనుమతులు తప్పనిసరి : డిఈఓ**



**రామగిరి, నవంబర్02, ప్రభాతవార్త:** విద్యాలయాల్లో పచ్చదనం పెంచేందుకు తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుంటే మరో వైపు సంబంధిత అధికారుల, ప్రజాప్రతినిధుల అనాలోచిత నిర్ణయాలు పర్యావరణానికి శాపంగా మారుతున్నాయి. చెట్ల పెంపకంపై అవగహన కల్పించాల్సి అధికారులే చిన్నపాటి కారణాలు సాకుగా చూపుతూ మండలంలోని చందనాపూర్ గ్రామంలో గల జెడ్పిహెచ్ ప్రభుత్వ పాఠశాల్లో నరికివేవారు. దీనిపై సోమవారం "వార్త దిన పత్రిక"లో ప్రముఖంగా ప్రచురించిన "ప్రభుత్వ పాఠశాల ఆవరణలో పచ్చని చెట్ల నరికివేత" అనే కథనంపై రామగిరి ఎంఈఓ పల్లెపాటి సంపత్ రావు బుధవారం స్పందించారు. వివరాల్లోకి వేళ్ళితే రామగిరి మండలంలోని చందనాపూర్ గ్రామంలో గల జెడ్పిహెచ్ ప్రభుత్వ పాఠశాల్లో నరికివేసిన చెట్ల కథనంపై విచారణలు చేప్పాట్టారని తెలిసింది. దీంతో ఎంఈఓను వివరణ అడుగగా విచారణ చేయడం జరిగిందని తెలిపారు. కాగా మనఊరు మనబడి పథకంలో మంజూరైన నిధులతో డ్రైనింగ్ హాల్ నిర్మాణంకు అడ్డుగా ఉన్న ఈ పలు చెట్లను నరికివేయాలని గత నెల 23న పాఠశాల అభివృద్ధి కమీటి చైర్మెన్, సర్పంచ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కలిసి తీసుకున్న నిర్ణయం తీసుకున్నారని తేలిందని. దీంతో చెట్లను నరికవేశారని తెలిసిందన్నారు. ఈ విచారణ రిపోర్టును జిల్లా విద్యాధికారికి అందివ్వడం జరుగుతుందన్నారు. అయిత్యే ఈ చెట్ల నరికివేతపై ఎంఈఓను పాఠశాల అభివృద్ధి కమీటి (ఎస్ఎంసీ) చైర్మెన్, సర్పంచ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కలిసి తీసుకున్న నిర్ణయం (తీర్మాణం) సరిపోతుందా అని ఎంఈఓను అడుగగా ఆ విషయం తనకు తెలియదని తేల్చిచెప్పడం గమనర్హం.

**విచారణలో ఎన్నెనో అనమానాలు.?**

ఎంఈఓ విచారణలో ఈ పూర్తి విషయాలు వెలుగులోకి రాకపోవడం జరిగిందని, అసలు పూర్తి స్థాయిలో విచారణ సాగుతున్నాదా.? అనే అనేక అనుమానాలు పర్యవరణ ప్రేమికుల నుంచి వ్యక్తమైతున్నాయి. నరికివేత విచారణ తూతూ మంత్రంగా ముగించడం జరుగుతందని, పలువురి నుంచి గుసగుసలు వినిపింస్తున్నాయి. అయితే పలు చెట్ల నరికివేతపై ఫారెస్టు అధికారులకు సమాచారం లేదని, పర్మిషన్ కొరకు సీఫార్సు కూడా లేదని పర్యవరణ ప్రేమికుల నుంచి తెలుస్తోంది. ఈ పర్యవరణకు వ్యతిరేకంగా నరికివేత చెట్లపై అసలు మరో దఫా జిల్లా అధికారులతో, పాటు ఫారెస్ట్ విభాగం అధికారులు సమిష్టిగా విచారణ చేస్తే పూర్తి స్థాయిలో తెలనున్నదని పర్యవరణ ప్రేమికుల నుంచి తెలుస్తోంది. ఈ దిశగా మరోదఫా విచారణను సంబంధిత జిల్లా అధికారుల పర్యవేక్షణలో చేప్పట్టి నిగ్గు తీలుస్తారో వేచి చూడాలి.

**ఫారెస్టు అనుమతులు తప్పనిసరి: డిఈఓ**

అయితే దీనిపై జిల్లా విద్యాధికారిని మాధవిని వివరణ అడుగగా కొన్ని పాఠశాల్లో ఏపుగా చెట్లు పెరగడం వల్ల, తదితర సమస్యలు తలేత్తి బిల్డింగ్ నాణ్యత లోపింస్తుందని సంబంధిత అధికారుల సూచనలతో కొమ్మలను కొట్టి వేయడం జరుగుతుందన్నారు. అదే విధంగా ఏవైన భారీ చెట్లు ఉంటే వాటిని కొట్టడంకు సంబంధిత ఫారెస్టు విభాగం అనుమతులు తీసుకోవడం తప్పనిసరి అని అమె తెలిపారు. అయితే రామగిరి మండలంలోని చందనాపూర్ గ్రామంలో గల జెడ్పిహెచ్ ప్రభుత్వ పాఠశాల్లో నరికివేసిన పలు చెట్లకు సంబంధించి ఏలాంటి ఫారెస్టు అనుమతులు లేవని తెలిసిందని అడుగగా అలా ఉండదని తప్పకుండా ఫారెస్టు, సంబంధిత విభాగం నుంచి అనుమతులు, తదితర పత్రాలు ఉండి ఉంటాయని, అవి ఎంఈఓ చూస్తారని అమె తెలిపారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే మద్ధతు ధర



**- సింగిల్ విండో ఆధ్వర్యంలో కేంద్రాల ప్రారంభం**

**కోనరావుపేట,ప్రభాతవార్త:** రైతులు పండించిన వరి ధాన్యంను కొనుగోలు కేంద్రాలకు తీసుకవచ్చి మద్ధతు ధర పొందాలని ఎంపీపీ చంద్రయ్యగౌడ్ అన్నారు. బుధవారం మండలంలోని కొండాపూర్, నిజామాబాద్, గోవిందరావుపేట తండాల్లో కోనరావుపేట సింగిల్ విండో ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతులకు ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని సౌకర్యాలు కల్పించామన్నారు. దళారులను నమ్మి ధాన్యంను విక్రయించకుండా కేంద్రాలకు తీసుకరావాలన్నారు. పూర్తి మద్దత ధర కల్పించడంతోనే వెంటనే రైతుల ఖాతాల్లో ధాన్యం డబ్బులు జమా చేయడం జరుగుతుందన్నారు. అదేవిధంగా ఐకేపీ ఆధ్వర్యంలో మామిడిపల్లి, వట్టిమల్ల, గొల్లపల్లి,అజ్మీర తండా, బుక్యారెడ్డి తండా గ్రామాల్లో కేంద్రాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైస్ఎంపీపీ వంగపల్లి సుమలత, ప్యాక్స్ చైర్మన్ బండ నర్సయ్య, వైస్ చైర్మన్ భూంరెడ్డి, సర్పంచ్‌లు కేతిరెడ్డి అరుణ, మల్యాల దేవయ్య, భారతి,గోపు పర్శయ్యతో పాటు అధికారులు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# పందుల సంచారంను అరికట్టడానికి చర్యలు




**రామగిరి, నవంబర్02, ప్రభాతవార్త:** రామగిరి మండలంలోని సింగరేణి కార్మికులు నివంసిచే సెంటీనరీకాలనీలో "అడుగుఅడుగునా పందుల సంచారం" అని "వార్త దిన పత్రిక"లో బుధవారం ప్రచురించిన కథనంకు సింగరేణి ఆర్జీ3 ఎస్ఓటూ జీయం గుంజపడిగే రఘుపతి స్పందించి చర్యలు చేపట్టారు. వివరాల్లోకి వేళ్ళితే రామగిరి మండలంలోని సింగరేణి సంస్థ ఆర్జీ3 ఏరియా పరిధిలోని కార్మికులు నివసించే సెంటీనకాలనీలో గల క్వాటర్లో వీధివీధినా గుంపు గుంపులుగా స్వైరవిహారం చేస్తున్నాయి. క్రమంలో ప్రచురించిన కథనంతో ఎస్ఓటూ జీయం గుంజపడిగే రఘుపతి, గుర్తింపు సంఘం ఏరియా ఉపాధ్యక్షులు గౌతం శంకరయ్యతో కలిసి పందుల పెంపకం దారులకు ముగ్గురికి కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా పందుల సంచారంతో కార్మికులకు ప్రమాదాలు జరుగుతున్నాయి. అదే విధంగా కార్మికులు రోగాల భారీన పడటం జరుగుతుందని పందుల వల్ల కలిగే తదితర నష్టాలను వారికి వివరించారు. పందుల పెంపకంను క్వాటర్లకు దూరంగా పెంచుకోవాలని సూచించారు. ఈ క్రమంలో వారు 10 రోజుల్లోగా తమకు సంబంధించిన పందులను తిరగకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పర్సనల్ డిజియం విలాస్ శ్రీనివాస్ పొద్దారు, ఎస్ఎస్ఓ ఇనుగాల లక్ష్మినారాయణ, తదితరులున్నారు.

# సెకండ్ ఉమెన్స్ నేషనల్ మాస్టర్స్ అథ్లెటిక్స్‌లో పాల్గొనండి

**- తెలంగాణ రాష్ట్ర సత్తాను చాటండి**

**- జాతీయ క్రీడాకారులు అంబాల ప్రభాకర్ (ప్రభు)**



**జమ్మికుంట, ప్రభాత వార్త:** క్రీడాకారులు సెకండ్ ఉమెన్స్ నేషనల్ మాస్టర్స్ అథ్లెటిక్స్‌లో పాల్గొనాలని జాతీయ క్రీడాకారుడు అంబాల ప్రభాకర్ (ప్రభు) అన్నారు. జమ్మికుంట డిగ్రీ కాలేజ్ మైదానంలో బుధవారం మహిళ క్రీడాకారులచే నేషనల్ మాస్టర్ అథ్లెటిక్స్ పోస్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... ఈనెల 4,5,6 తేదిలలో హైదరాబాద్‌లోని గచ్చిబౌలి స్టేడియంలో రెండవ ఉమెన్స్ నేషనల్ మాస్టర్స్ అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించబోతున్నారని తెలిపారు. ఈ పోటీలలో పాల్గొనే 30 సంవత్సరాల నుండి 100 సంవత్సరాల ఉమెన్స్ సుమారు 24 రాష్ట్రాల నుండి 2000 మంది క్రీడాకారినీలు పాల్గొనన్నున్నారని, ఈ జాతీయ మాస్టర్స్ అథ్లెటిక్స్ పోటీలలో రన్నింగ్, వాకింగ్, జంపింగ్, త్రోయింగ్స్ ఉంటాయని జాతీయ క్రీడాకారులు అంబాల ప్రభాకర్ (ప్రభు) తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో జాతీయ అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించడం చాలా గర్వకారణమని, రాష్ట్రంలో ఉన్నటువంటి క్రీడాకారులు అధిక సంఖ్యలో పాల్గొని తెలంగాణ రాష్ట్రం యొక్క సత్తాను చాటాలని పిలుపునిచ్చారు. ఈ క్రీడల ద్వారా శారీరక ధృడత్వం, మానసిక ఉల్లాసానికి క్రీడలు దోహదపడుతున్నాయని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి జిల్లా స్థాయి, రాష్ట్ర స్థాయి ఆడే అవసరం లేకుండా నేరుగా జాతీయ స్థాయిలో పాల్గొనే విధంగా గొప్ప అవకాశాన్ని తెలంగాణ రాష్ట్ర అసోసియేషన్ వెసులుబాటు కల్పించారు. కావున రాష్ట్రంలో ఉన్నటువంటి మహిళా క్రీడాకారునిలు, క్రీడా అభిమానులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రంలోని హైదారబాద్ గచ్చిబౌలిలో జరిగే జాతీయ స్థాయి పోటీలలో ప్రథమ, ద్వితీయ స్థానం వచ్చిన క్రీడాకారులకు అంతర్జాతీయ పోటీలలో పాల్గొనే విధంగా ఉంటుందని తెలిపారు.

# దళిత బందును సద్వినియోగం చేసుకోవాలి

**- ఎస్సీ కార్పొరేషన్ ఈడీ వినోద్**

**కోనరావుపేట,ప్రభాతవార్త:** వెనుకబడిన తరగతుల కులాలు ఆర్థికాభివృద్ధి సాధించేందుకు తెలంగాణ ప్రభుత్వం అందజేసిన దళిత బందును సద్వినియోగం చేసుకోవాలని ఎస్సీ కార్పొరేషన్ ఈడీ వినోద్ సూచించారు. బుధవారం కోనరావుపేట మండల కేంద్రంతో పాటు బావుసాయిపేట, సుద్దాల, నిజామాబాద్ గ్రామాల్లో దళిత బందును లబ్ధిదారులు ఏర్పాటు చేసుకున్న యూనిట్‌లను అయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం మంజూరు చేసిన దళిత బంధుతో ఆయా రకాల యూనిట్లను ఏర్పాటు చేసుకోని, ఆర్థికాభివృద్ధి సాధించి, ప్రభుత్వ పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టాలన్నారు. ఏదైనా సమస్యలుంటే తమ దృష్టికి తీసుకరావాలన్నారు. అనంతరం ధర్మారంలోని దళితులకు మూడెకరాలు ఇచ్చిన భూములను పరిశీలించారు. వారి నుంచి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. త్వరలోనే వారి సమస్యలను పరిష్కరిస్తామన్నారు. ఆయన వెంట ఎంపీపీ చంద్రయ్యగౌడ్, ప్యాక్స్ చైర్మన్ బండనర్సయ్యయాదవ్, ఎంపీడీవో రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్రంలో రౌడి రాజ్యం నడుస్తుంది

## - బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి

**హుజూరాబాద్, ప్రభాతవార్త :**

తెలంగాణ రాష్ట్రంలో రౌడి రాజ్యం నడుస్తుందని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డిఆరోపించారు. బుధవారం పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద మునుగోడు ఉప ఎన్నిక ప్రచారంలో భాగంగా హుజూరాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్‌పై టిఆర్ఎస్ శ్రేణులు దాడి చేయడాన్ని నిరసిస్తూ బిజెపి నాయకులు టిఆర్ఎస్ ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఇన్నేళ్ళ టిఆర్ఎస్ పాలనలో టిఆర్ఎస్ గుండాగిరితో సామాన్య ప్రజలను, ప్రతిపక్షాలను అణగదొక్కే ప్రయత్నం చేస్తుందని ఆయన మండిపడ్డారు. గతంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ చేస్తున్న పలు ప్రజా పోరాటాల్లో టిఆర్ఎస్ ప్రభుత్వం వ్యవహరించిన తీరు ఇందుకు నిదర్శనంగా నిలుస్తాయన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో దాడులు, దౌర్జన్యాలు, గుండారిగితో ఆ పార్టీ శ్రేణులు రెచ్చిపోతున్నాయని ఆయన ఆరోపించారు. ప్రతిపక్షాల గొంతు నొక్కే విధంగా టిఆర్ఎస్ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. మునుగోడులో టిఆర్ఎస్ ఓటమి సంకేతాలు ఉండడంతో జీర్ణించుకోలేక ఇలాంటి దాడులకు పాల్పడడం సిగ్గుచేటన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ, మండల అధ్యక్షులు గంగిశెట్టి రాజు, రాముల కుమార్, జిల్లా కార్యదర్శి బింగి కరుణాకర్, జిల్లా కార్యాలయ కార్యదర్శి మాడ్గుల ప్రవీణ్, జిల్లా అధికార ప్రతినిధి మాసాడి ముత్యంరావు, కౌన్సిలర్ పైళ్ళ వెంకట్‌రెడ్డి, నల్ల సుమన్, రావుల భాస్కర్‌రెడ్డి, కందుల విజయేందర్‌రెడ్డి, దేవేందర్‌రావు అనురాగ్ రోహిత్, తూర్పాటి రాజు, నరేడ్ల చైతన్యరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా బల్మూరి వెంకట్ జన్మదిన వేడుకలు

**హుజూరాబాద్, ప్రభాతవార్త :**

కాంగ్రెస్ పార్టీ హుజూరాబాద్ నియోజకవర్గ బల్మూరి వెంకట్ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో కాంగ్రెస్ నాయకులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొల్లూరి కిరణ్, జిల్లా అధికార ప్రతినిధి సొల్లు బాబు, జిల్లా ఉపాధ్యక్షురాలు సుశీల, పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు వేముల పుష్పలత, మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి అఫ్సర్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**- హుజూరాబాద్ రూరల్‌లో...**

మండలంలోని చెల్పూర్ గ్రామంలో ఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు, హుజూరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ బల్మూరి వెంకట్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేవారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సమ్మెట సంపత్‌కుమార్, నాయకులు అరవింద్, తరుణ్, తిరుపతి, వళి, గొడుగు గణేష్, శనిగరం రాజు తదితరులు పాల్గొన్నారు.



# ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

**హుజూరాబాద్ రూరల్, ప్రభాతవార్త :**

వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని శాలపల్లి - ఇందిరానగర్ సర్పంచ్ కోడిగూటి శారద - ప్రశీణ్ అన్నారు. బుధవారం శాలపల్లి - ఇందిరానగర్ గ్రామంలో పిఎసిఎస్ జూపాక అధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... రైతులు దళారులను నమ్మి మోస పోవద్దని కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలని ఆమె సూచించారు. ఈ సందర్భంగా హమాలీల సంక్షేమ కోసం రూ. 50 వేల చెక్కును ఆమె అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జైహింద్‌రెడ్డి, ఎంపిటిసి జయరాజు, సొసైటి డైరెక్టర్ పెండ్యాల రాజిరెడ్డి, నాయకులు కోడిగూటి ప్రవీణ్, వార్డు సభ్యులు తోట సమ్మయ్య, మ్యాడద శ్రీనివాస్‌రెడ్డి, రైతు సుధాకర్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# నేత్రదాత బూర్ల వెంకటేశం సంస్మరణ సభ

**ఓదెల, ప్రభాత వార్త:**

నేత్రదాత బూర్ల వెంకటేశం సంస్మరణ సభను వారి స్వగృహం ఓదెలలో సదాశయ ఫౌండేషన్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు డాక్టర్ భీష్మాచారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్య అతిథిగా కె. కేదారి (మాజీ పంచాయితీ రాజ్ శాఖ విజిలెన్స్ అధికారి హన్మకొండ) విచ్చేసి కుటుంబ సభ్యులకు ఆయన చేతుల మీదుగా అభినందన పత్రం, ఎల్‌విపిఐ బ్యాంక్ సర్టిఫికేట్ అందజేసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఆర్ మెడికల్ ఏజెన్సీ ఆముదాల కిషన్, సింగని సాయికిరణ్, డాక్టర్ వెంకటేశ్వర్లు, క్యాతం కిషన్, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. సంస్మరణ సభ అనంతరం నేత్ర అవయవ, శరీర దానాలపై డాక్టర్ భీష్మాచారి అవగాహన కల్పించారు. సమాజ హితాన్ని కాంక్షించి ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించిన కుటుంబ సభ్యులకు ఫౌండేషన్ అధ్యక్షులు శ్రవణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి లింగమూర్తి అభినందనలు తెలిపారు.



# మృతురాలి కుటుంబానికి బియ్యం పంపిణీ

**ఓదెల, ప్రభాత వార్త:**

ఓదెల మండలం గూడెం గ్రామ పంచాయితీ కార్యాలయం సిబ్బంది తిప్పారపు రమేష్ తల్లి మరణించగా వారి కుటుంబాన్ని బుధవారం టిఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఆకుల మహేందర్ పరామర్శించి 50కేజీల బియ్యం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో 1వ వార్డు సభ్యులు తిప్పారపు శారద కార్తీక్, గోపిరెడ్డి మల్లేశం, అంబాల కళ్యాణ్, రేగుల సంపత్‌లు పాల్గొన్నారు.



# సీనియర్ జర్నలిస్ట్ రాజేందర్ మృతి పట్ల ఎమ్మెల్యే కోరుకంటి సంతాపం

**గోదావరిఖని, ప్రభాతవార్త.**

సీనియర్ జర్నలిస్ట్ పిట్టల రాజేందర్ మృతి పట్ల రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ప్రగాఢ సంతాపం తెలియజేశారు. గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతంలో గత నాలుగు దశాబ్దాల కాలంగా వివిధ పత్రికల్లో జర్నలిస్ట్‌గా పని చేసి ఈ ప్రాంత అభివృద్ధికి రాజేందర్ అనేక వార్త కథనాలు ఇచ్చారని కోరుకంటి చందర్ అన్నారు. అనేక మంది జర్నలిస్ట్‌లను తయారు చేసిన రాజేందర్ మృతి చెందిన జర్నలిస్ట్ లోకానికి తీరని లోటని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మృతి పట్ల సంతాపం వ్యక్తం చేస్తూ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.

# బాల్య వివాహాల పై బాలల పరిరక్షణ కమిటికి తెలియజేయాలి

**ఓదెల, ప్రభాత వార్త:**

గ్రామాలలో బాల్య వివాహములు జరిగిన, చదువుకునే పిల్లలు చదవకుండా పనిలో ఉన్న, దత్తత తీసుకున్న అలాంటి సమాచారం బాలల




పరిరక్షణ కమిటికి సమాచారం అందించాలని పలువురు వక్తలు అన్నారు. ఓదెలలో స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో బుధవారం మండల స్థాయి బాలల పరిరక్షణ కమిటిని ఏర్పాటు చేశారు. మండల కమిటిలో అధ్యక్షులుగా మండల ప్రజా పరిషత్ ఓదెల చైర్మన్‌గా వ్యవహరించారు. అలాగే గ్రామ స్థాయిలో బాలల పరిరక్షణ కమిటి చైర్మన్‌గా గ్రామ సర్పంచ్ వ్యవహరిస్తారు. గ్రామ స్థాయిలో జరుగని పనులు మండల స్థాయిలో తెలుపవలెనని, బాల్య వివాహాలు, చదువుకునే పిల్లలు చదవకుండా పనిలో ఉన్న, దత్తత తీసుకున్న అలాంటి సమాచారం బాలల పరిరక్షణ కమిటికి సమాచారం తెలుపాలనేదే ఈ సమావేశం ముఖ్య ఉద్దేశ్యం అని వక్తలు అన్నారు. ఈ కార్యక్రమంలో కమిటి చైర్మన్, అధ్యక్షులు కె. రేణుకా దేవి, ఎంపిడివో జి. సత్తయ్య, సిడిపివో, పిహెచ్‌సి డా. లావణ్య, వైద్యాధికారి పిహెచ్‌సి కొలనూర్, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు, బాలల పరిరక్షణ కమిటి శాఖ తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ జర్నలిస్ట్ మృతి

## -- మంత్రుల సంతాపం

**వీణవంక, ప్రభాత వార్త:**

వీణవంక మండల కేంద్రానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్, రిటైర్డ్ ఉపాధ్యాయుడు పిట్టల రాజేందర్(65) చికిత్స పొందుతూ మంగళవారం రాత్రి మృతి చెందాడు. రాజేందర్ మూడు దశాబ్ధాలుగా గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతంలో ప్రభుత్వ ఉపాధ్యాయునిగా పనిచేస్తూ, మరో పక్క వివిధ పత్రికల్లో జర్నలిస్ట్ గా ఆ ప్రాంత ఆ ప్రాంత ప్రజలకు విశేష సేవలందించారు. కాగా కొంత కాలంగా కిడ్ని వ్యాధీతో బాధపడుతూ హైదరాబాద్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. రాజేందర్ మృతి పట్ల ఐటి శాఖ మంత్రి కేటిఆర్, ఆర్థిక మంత్రి హరీష్ రావు, సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్, ఎమ్మెల్యే చందర్‌లు సంతాప సందేశం అందజేయడం జరిగింది. కాగా రాజేందర్ అంత్యక్రియలు స్వగ్రామమైన వీణవంకలో నిర్వహించగా భౌతికకాయాన్ని వైస్ ఎంపిపి రాయిశెట్టి లత శ్రీనివాస్, ఎస్ఐ శేఖర్ రెడ్డి, కరీంనగర్, గోదావరిఖని, జమ్మికుంట, హుజురాబాద్, వీణవంక మండలాల పాత్రికేయులు సందర్శించి శ్రద్ధాంజలి ఘటించారు.



# ఈటల సై అని కనుసైగ చేస్తే టీఆర్ఎస్ నాయకులు మాడి మసయిపోయేవారు

### -- బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు

*జమ్మికుంట, ప్రభాత వార్త:*

ఈటల సై అని కనుసైగ చేస్తే టిఆర్ఎస్ నాయకులు మాడి మసయిపోయేవారు అని బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు అన్నారు. మునుగోడు ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం పలివెల గ్రామంలో ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే ఈటల రాజేందర్‌పై టిఆర్ఎస్ గుండాల దాడిని నిరసిస్తూ బుధవారం బిజెపి ఆధ్వర్యంలో జమ్మికుంట పట్టణంలో కేసీఆర్ దిష్టిబొమ్మతో ఊరేగింపు చేసి అనంతరం స్థానిక బస్టాండ్‌లో దహనం చేశారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు మాట్లాడుతూ... మంగళవారం మునుగోడులోని పలివెల గ్రామంలో పర్మిషన్ తీసుకుని ప్రచారం చేస్తుంటే పెద్ద ఎత్తున యువకులు, మహిళలు కదిలివచ్చి ఈటల రాజేందర్ – జమునకు నీరాజనం పలకడం జరిగింది. దీనిని జీర్ణించుకోలేని ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి (ఆ గ్రామంలో టిఆర్ఎస్ ఇంచార్జ్) అతని గుండాలతో ఒకవైపు నుండి మరోకవైపు నుండి ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అతని యొక్క అనుచరులతో బిజెపి సభ జరుగుతున్న ప్రాంతానికి వచ్చి పథకం ప్రకారం అక్కడ గొడవ సృష్టించి ఈటల రాజేందర్ పైన దాడి చేయడానికి ప్రయత్నించడం జరిగింది. బిజెపి నాయకులు ఈటలను కాపాడేందుకు దీటుగా ఎదుర్కోవడం జరిగింది. ఈ దాడిలో అనేక మంది బిజెపి నాయకులకు, కార్యకర్తలకు, ఈటల రాజేందర్ గన్‌మెన్‌కు, పిఆర్ఓకు గాయాలు కావడం జరిగింది. అయిన ఈటల బిజెపి నాయకులను సంయమనం పాటించమనడంతో అక్కడి నుండి వెళ్తున్న బిజెపి నాయకులపై టిఆర్ఎస్ గుండాలు వారి వెంట తెచ్చుకున్న రాళ్ళతో, కర్రలతో కార్యకర్తలపై దాడి చేశారని ఆరోపించారు. ఈటల ఒక కను సైగ చేస్తే టిఆర్ఎస్ గుండాల భరతం పట్టే వాళ్ళమని కానీ ఇలాంటి దాడులకు, దుర్మార్గాలకు ఈటల వ్యతిరేకమని అన్నారు. నిన్న జరిగిన దాడిలో ఈటలకు చిన్న గాయం అయిన రాష్ట్రం మొత్తం అగ్ని గుండంగా మారేదని, ఎక్కడికక్కడ టిఆర్ఎస్ నాయకుల భరతం పట్టే వాళ్ళమని హెచ్చరించారు. ఇలాంటి దాడులకు, టిఆర్ఎస్ పార్టీ తాటాకు చప్పుళ్ళకు బిజెపి భయపడదని సంపత్ రావు హెచ్చరించారు. వెంటనే కేసీఆర్ ఈటల రాజేందర్ జమునకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేనట్లయితే టిఆర్ఎస్ పార్టీ తప్పకుండా మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట పట్టణ అధ్యక్షులు జీడి మల్లేష్, మండల అధ్యక్షులు సంపెల్లి సంపత్ రావు, ఇల్లందకుంట మండల అధ్యక్షులు సింగిరెడ్డి తిరుపతి రెడ్డి, ఆకుల రాజేందర్, తిరుపతి, శ్రీనివాస్, సర్పంచులు సురేందర్ రెడ్డి, సాంబయ్య, బిజెపి నాయకులు కళ్ళెం సత్యనారాయణ రెడ్డి, శ్రీనివాస్, రవి, మహేష్, అశోక్, వెంకటేష్, షఫీ, కుమార్, రామారెడ్డి, స్వరూప, మధు, తిరుపతి, రమేష్, రాజేష్, రాజేందర్, రాము, సమ్మయ్య, అఖిల్, గణేష్, రాం శివ, రాకేష్, విజయ్, రామస్వామి, శ్రీనివాస్, ప్రవీణ్, సంపత్, మల్లేష్, రంజీత్, స్వరూప, లక్ష్మి, శ్రీనివాస్, అనిల్, కౌసల్య పాల్గొన్నారు.



# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారానే రైతులకు మద్దతు ధర

*మల్యాల, ప్రభాత వార్త:*

రైతులు పండించిన వరి ధాన్యంకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారానే అందిస్తున్న మద్దతు ధర వల్లనే లాభం చేకూరుతుందని చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవి శంకర్ అన్నారు. బుధవారం మల్యాల మండలం మార్కెట్ యార్డులో మేడంపల్లి, తక్కళ్ళపల్లి గ్రామాలలో సింగిల్ విండో, మార్కెట్ కమిటి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంలో ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... రైతులు పండించిన వరి ధాన్యం చివరి గింజ వరకు కూడా ప్రభుత్వం కొనుగోలు చేసి రైతులకు అండగా నిలుస్తుందని అన్నారు. ధాన్యం అమ్మే విషయంలో రైతులు దళారులను ఆశ్రయించకుండా రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను మాత్రమే ధాన్యం మద్దతు ధర పొందాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మిట్టపల్లి విమల, జడ్‌పిటిసి కొండపలకల రామ్ మోహన్ రావు, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు మిట్టపల్లి సుదర్శన్, మండల టిఆర్ఎస్ అధ్యక్షులు జనగం శ్రీనివాస్, మార్కెట్ కమిటి అధ్యక్షులు కొరండ్ల నరేందర్ రెడ్డితో పాటు సర్పంచులు, ఎంపిటిసిలు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# ప్రజా సేవలో ఆయనకు ఆయనే సాటి...

### -- పాడె మోసిన కౌన్సిలర్ శ్రీపతి నరేష్ గౌడ్

*జమ్మికుంట, ప్రభాత వార్త:*



ఆపదలో ఉన్న వారికి అండగా నిలిచి సేవ చేయడంలో 6వ వార్డు కౌన్సిలర్ శ్రీపతి నరేష్ గౌడ్ ఆయనకు ఆయనే సాటి, హౌసింగ్ బోర్డ్ కాలనీకి చెందిన దొంతుల రమ్య(29) గుండెపోటుతో మృతి చెందగా మృతురాలు కుటుంబ సభ్యులకు నేనున్నానని ధైర్యం చెప్పి అండగా నిలిచి అంత్యక్రియల్లో పాల్గొని పాడే మోశారు. జమ్మికుంట పట్టణ హౌసింగ్ బోర్డ్ కాలనీకి చెందిన దొంతుల జగదీశ్వర్ చిన్న కొడుకు నరేష్ భార్య దొంతుల రమ్య గత వారం రోజులుగా అనారోగ్యంతో హైదరాబాద్‌లోని ఒక ప్రైవేటు హస్పటల్‌లో చికిత్స పొందుతూ మంగళవారం సాయంత్రం గుండెపోటుతో మృతి చెందగా మృతదేహాన్ని రాత్రి 11 గంటలకు జమ్మికుంటకు తీసుకురాగా బుధవారం ఉదయం అంత్యక్రియలు నిర్వహించారు. అంత్యక్రియలు పూర్తయ్యే వరకు వారితోటే ఉండి వారికి ధైర్యం చెప్పి ఓదార్చారు.

# బిజెపి నేతల ధర్నా, రాస్తారోకో

### -- సిఎం దిష్టిబొమ్మ దగ్ధం

*వీణవంక, ప్రభాత వార్త:*

మునుగోడు పలివెలలో ఎమ్మెల్యే ఈటల రాజేందర్ కాన్వాయ్‌పై టిఆర్ఎస్ నేతల దాడిని నిరసిస్తూ బుధవారం వీణవంక మండల కేంద్రంలో మండల బిజెపి పార్టీ అధ్యక్షులు ఆదిరెడ్డి ఆధ్వర్యంలో కరీంనగర్ – జమ్మికుంట ప్రధాన రహదారిపై బిజెపి నేతలు బైఠాయించి సుమారు గంట సేపు ధర్నా, రాస్తారోకో నిర్వహించి, సిఎం దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. దీంతో ఇరువైపులా పోలీసులు ధర్నా స్థలానికి చేరుకుని నాయకులను వారింపజేయగా ధర్నా విరమించారు. ఈ కార్యక్రమంలో టెలికాం బోర్డ్ డైరెక్టర్ నర్సింహ రాజు, జిల్లా నేతలు పెద్ది మల్లారెడ్డి, మారముల్ల కొమురయ్య, నరేష్, మడుగూరి సమ్మిరెడ్డి, లింగారెడ్డి, మండల నేతలు మోటం వెంకటేష్, దాసారపు రాజు, ఎంపిటిసి మోరే స్వామి, సర్పంచులు విజయ శ్రీనివాస్, సంధ్య, బాపురావుతో పాటు తదితరులు పాల్గొన్నారు.



# మల్యాలలో టిఆర్ఎస్ దిష్టిబొమ్మ దగ్ధం చేసిన బిజెపి నాయకులు

*మల్యాల, ప్రభాత వార్త:*

మునుగోడు ఉప ఎన్నికలలో బిజెపి అభ్యర్థి రాజగోపాల్ రెడ్డి గెలుపునకై



ప్రచారానికి వెళ్ళిన హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్‌పై దౌర్జన్యంగా టిఆర్ఎస్‌కు చెందిన వారు దాడికి పాల్పడడం పట్ల నిరసిస్తూ బుధవారం మల్యాల మండల కేంద్రంలోని అంగడి బజార్ వద్ద బిజెపి నాయకులు టిఆర్ఎస్ ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి అధ్యక్షులు నేరెళ్ల శ్రావణ్, ప్రధాన కార్యదర్శి గాజుల మల్లేశం, ఎంపిటిసి రాచర్ల రమేష్, నాయకులు పిల్లి రాజశేఖర్, కొక్కెర శ్రీనివాస్, బొబ్బిలి వెంకటస్వామి, శ్రీనివాస్, గంగారం, వినోద్, సాయి, చక్రం, అంజి, సాయి, సాగర్, నీలం రవి, రాజేందర్, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బల్మూరి వెంకట్ జన్మదిన వేడుకలు

*వీణవంక, ప్రభాత వార్త:*

వీణవంక మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో



బుధవారం హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ బల్మూరి వెంకట్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా నేతలు కేక్ కట్ చేసి, స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి మెంబర్ కర్ర భగవాన్ రెడ్డి, మండల కార్యనిర్వాహక అధ్యక్షులు హుస్సేన్, మధుకర్ రెడ్డి, జయపాల్ రెడ్డి, మధుకర్ రెడ్డి, నర్సింహ రెడ్డి, సుకాశి యాదగిరితో తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనులకు ప్రణాళికలు తయారు చేయాలి

*ఎలిగేడు,ప్రభాతవార్త :*

గ్రామాల్లో ఉపాధిహామీ పథకం ద్వారా కూలీలకు పని కల్పించేందుకు ప్రణాళికలు తయారు చేయాలని ఎలిగేడు ఎంపీపీ తానిపర్తి స్రవంతి మోహన్‌రావు అన్నారు. బుధవారం ఎలిగేడు మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. 2022 సంవత్సరానికి నర్సరీల ఏర్పటు ఆవెన్యూ ప్లాంటేషన్ సైట్ బోర్డు రిజిస్ట్రేషన్ చేయడానికి సిద్ధం చేసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో ఎంపీడీవో శ్రీనివాసమూర్తి,ఎంపీఓ అనిల్‌రెడ్డి, ఏపీవో, పంచాయతీ, కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.



# రైతును అభినందించిన ఎమ్మెల్యే సుంకె



ప్రభాతవార్త, గంగాధర...

గంగాధర మండలం వెంకంపల్లి గ్రామంలోని బంతిపూల తోట సాగు చేసిన రైతును చొప్పదండి శాసనసభ్యులు సుంకె రవిశంకర్ బుధవారం అభినందించారు. రోడ్డుమార్గంలో వెళ్తున్న ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ గ్రామ శివారులోని బంతిపూలతోటను గమనించి రైతు పిట్టల వెంకటస్వామిని పిలిపించి అభినందించి శాలువాతో సన్మానించారు. పెట్టుబడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. తాను 15 గంటలలో సాగు చేసిన బంతిసాగుకు 2నెలలకు లక్ష సంపాదన వచ్చిందని తెలిపారు. పెట్టుబడి తక్కువ అధిక లాభం ఉండడంతో రైతులు ఆదర్శంగా తీసుకోవాలన్నారు.

## ధాన్యం కొనుగోల్లు ప్రారంభించిన ఎమ్మెల్యే



గంగాధర మండలం వెంకంపల్లి, గోపాల్‌రావు పల్లి, మల్లాపూర్, కాసారం గ్రామా లలో ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ ధాన్యం కొనుగోలు కేంద్రాలు బుధవారం ప్రారంభించారు. కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకొని మద్దతు ధర పొందాలని అన్నారు. ఈకార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్మన్ లోకిని ఎల్లయ్య, కొండగట్టు దేవాలయం డైరెక్టర్ పుల్కం నర్సయ్య. ఆత్మ చైర్మన్ తూం మల్లారెడ్డి, సింగిల్‌విండో డైరెక్టర్లు వెలి చాల తిర్మల్‌రావు, దూలం బాల గౌడ్, మండల పరిషత్ ఉపాధ్యక్షులు కంకణాల రాజ గోపాల్‌రెడ్డి, అట్ల రాజిరెడ్డి ప్రజా ప్రతినిధులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# టీఆర్ఎస్ ఓటమి భయంతోనే దాడులు

-కోనరావుపేటలో ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం

కోనరావుపేట, ప్రభాతవార్త



మునుగోడులో టీఆర్ఎస్ అభ్యర్థి ఓడిపోతాడనే భయంతోనే బీజేపీ నాయకుల పై దాడులకు పాల్పడుతున్నారని రాజన్న సిరిసిల్ల జిల్లా బీజేపీ కార్యదర్శి గోపాడి సురేందర్‌రావు అన్నారు. బుధవారం కోనరావుపేట మండల కేంద్రంలో టీఆర్ఎస్ ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా మునుగోడులో బీజేపీ అభ్యర్థి రాజ్‌గోపాల్‌రెడ్డి తరుపున హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ పై టీఆర్ఎస్ నాయకులు దాడులకు దిగడం సరికాదన్నారు. ప్రజల్లో టీఆర్ఎస్ ప్రభుత్వం పై విశ్వాసం కోల్పోవడం, మునుగోడులో బీజేపీ అభ్యర్థి గెలుస్తాడనే భయంతోనే ఈలాంటి దాడులకు పాల్పడుతున్నారని అన్నారు. కొద్ది రోజుల్లోనే టీఆర్ఎస్ ప్రభుత్వంను ప్రజలు తరిమికొట్టె సమయం అసన్నమైందన్నారు. రాష్ట్రమంతా బీజేపీ వైపు చూస్తుందన్నారు. తమ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ ఆదేశాలు జారీ చేస్తే, తాము కూడా దాడులకు దిగుతామన్నారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం మండలాధ్యక్షుడు మిర్యాల్‌కార్ బాలాజీ, నాయకులు రామచంద్రం, తిరుపతి, మెహన్ తదితరులు ఉన్నారు.

# అక్రమ నిర్మాణాలను నిలిపివేయాలి

## ..మొర పెట్టుకుంటున్న బాధితుడు

మానకొండూర్, ప్రభాతవార్త :



మానకొండూర్ మండల కేంద్రంలోని గ్రామ శివారు శ్రీనివాస్‌నగర్ రోడ్డులో నా యొక్క పట్టా భూమి లోంచి నిబంధనలకు విరుద్ధంగా గ్రామ సర్పంచ్ రొడ్డ పృధ్వీరాజ్ దౌర్జన్యంగా నఆ పట్టా భూమి లోంచి సర్వే నెంబర్ 5,6ఈ లో నుండి సుమారు 0.05గుంటల భూమి నష్టపోయే విదంగా అక్రమంగా మురికి కాలువ పనులను నిలిపివేయాలని బాధితుడు మోదంపల్లి విజయ్ కుమార్ బుధవారం ఓ ప్రకటన ద్వారా తెలిపారు. మానకొండూరు మండల కేంద్రంలో శ్రీనివాస్‌నగర్ వైపు వెళ్లే దారిలో తూర్పు దర్వాజ చౌరస్తా వద్ద కుడి వైపు నుంచి మురికి కాలువ నిర్మించాడు. అదే విదంగా గ్రామంలోని తూర్పు దర్వాజ చౌరస్తా శ్రీనివాస్‌నగర్ కు వెళ్లే దారికి ఎడమవైపు ఎలాంటి కాలువ నిర్మాంచకుండా కేవలం మా పట్టా భూమి వద్ద నుంచఇ కక్షపూరితంగా ఒక వైపు భూమి లో నుండి రోడ్డు మధ్య నుంచి 33ఫీట్లు భూమిని సేకరిస్తున్నారు. రోడ్డుకు ఇరువైపులా సమానంగా స్థల సేకరణ చేసి మురికి కాలువ నిర్మించండి అని పాలకవర్గం గ్రామ సర్పంచ్ ఎదుట ఎంత మొర పెట్టుకున్న వినకుండా మమ్మల్ని బెదిరిస్తున్నారని తెలిపారు. నా యొక్క భార్య కాన్సర్ పేషెంట్, నేను ఇటీవలే గుండె సంబంధించిన వ్యాధితో బాధపడుతూ కరీంనగర్ అపోలో రీచ్ ఆసుపత్రిలో చికిత్స తీసుకొని మందులు వాడుతున్నాను. సొంత భూమిలో నుండి దౌర్జన్యంగా మురికి కాల్వ నిర్మించడంతో ఆర్థికంగా ఎంతో నష్టపోతున్నామని ఆరోపించారు. పై విషయంపై ఇటీవల సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేసామని, ఉన్నతాధికారులు స్పందించి మాకు తగిన న్యాయం చేయాలని మీడియా ద్వారా అధికారులను కోరుతున్నాను.

# ఎమ్మెల్యేను విమర్శిస్తే సహించేది లేదు...ఖబర్దార్

## టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మామిడి అంజయ్య

చిగురుమామిడి, ప్రభాతవార్త

హుస్నాబాద్ నియోజక వర్గ అభివృద్ధి ప్రధాత ఎమ్మెల్యే ఒడితెల సతీష్ కుమార్‌పై అబద్దపు, అసత్య ప్రచారాలు, విమర్శలు చేసే వారికి సరైన గుణపాఠం చెప్తామని చిగురుమామిడి మండల టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మామిడి అంజయ్య హెచ్చరించారు. ఈ సందర్భంగా బుధవారం రోజున మండల కేంద్రంలో ఏర్పాట చేసిన విలేకరుల ప్రత్యేక సమావేశంలో అంజయ్య మాట్లాడుతూ ఎమ్మెల్యే సతీష్‌కుమార్ నాయకత్వంలో హుస్నాబాద్ నియోజక వర్గం అన్ని రంగాల్లో అభివృద్ధిలో ముందుకెళ్తుందని అన్నారు. కొంతమంది పనికట్టుకొని ఎమ్మెల్యేపై సోషల్ మీడియాలో లేని పోని అవాస్తవాలను ప్రచారం చేస్తూ పబ్బం గడుపుకుంటున్నారని, వారిపై సమయం వచ్చినప్పుడు తగిన చట్టపర చర్యలు తప్పవని అన్నారు. ఈ కార్యక్రమంలో చిగురుమామిడి మండల ఎంపిటీసీల ఫోరం అధ్యక్షుడు మిట్టపల్లి మల్లేశం, మండల రైసస సభ్యుడు ఆకవరంమఠం శివప్రసాద్, పార్టీ మండల ఆర్గనైజింగ్ సెక్రటరీలు కల్వల రాజేశ్వ ర్‌రెడ్డి, పెనుకుల తిరుపతి, నాయకులు నాగెల్లి రాజిరెడ్డి, పెండెల సదానందం పాల్గొన్నారు.



# పర్యాటక కేంద్రంగా మారబోతున్న బొమ్మలమ్మగుట్ట

ప్రభాతవార్త, గంగాధర...



అత్యంత ప్రాచీన కాలం నాటి కేంద్రంగా ఉన్న బొమ్మలమ్మగుట్ట పర్యాటక కేంద్రంగా మారబోతుందని ట్రైనీ కలెక్టర్లు ఆశాభావం వ్యక్తం చేశారు. గంగాధర మండలం కురిక్యాల గ్రామ శివారులో ఉన్న ఈ ప్రాచీన గుట్టకు ఆనాటి చక్రవర్తుల ఆనవాట్లు ఉన్నాయి. చరిత్రను తెలిపే ప్రాచీన కాలం నాటి గుర్తులు ఉండడంతో ప్రాధాన్యత సంతరించుకుందని గ్రామ సర్పంచ్ మేచినేణి నవీనరావు తెలిపారు. త్వరలోనే ప్రభుత్వం దృష్టి పెట్టి పర్యాటక కేంద్రంగా గుర్తుంపు ఇస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో ఎంపిడివో బాస్కర్‌రావు, నాయకులు వేముల అంజీ తదితరులు పాల్గొన్నారు.

# సంఘం బలోపేతానికి ప్రతి సభ్యుడు కృషి చేయాలి



ప్రభాతవార్త, గంగాధర..

అంబేద్కర్‌యువజన సంఘం బలోపేతానికి ప్రతి సభ్యుడు కృషి చేయాలని గంగాధర మండలం యువజనసంఘం అధ్యక్షులు మ్యాక వినోద అన్నారు. మండలంలోని ఉప్పరమాల్యల గ్రామంలో గ్రామ కమిటి ఎన్నికలు నిర్వహించారు. గ్రామ అంబేద్కర్‌సంఘం అధ్యక్షులుగా తడకపెల్లి ఎల్లయ్య, ఉపాధ్యక్షులుగా దోమకొండ అనిల్, లంకదాసరి రాజు, ప్రధానకార్యదర్శిగా లంకదాసరి కృపాకర్, సహాయకార్యదర్శి సముద్రాల శివరామకృష్ణ ఎన్ను కున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో జిల్లాద్యావ సంజీవ్, గంగాధర నగేష్, రత్నం, అంజ య్య, మొండయ్య, సుధాకర్, సంపత్, రాజు, నరేష్, మహేష్, లచ్చయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు టై, బెల్ట్స్, షూస్ అందజేత

కోనరావుపేట, ప్రభాతవార్త



కోనరావుపేట మండలం నాగారం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు టై, బెల్ట్, షూస్‌లను అందజేశారు. బుధవారం గోలి ఆధ్య పౌండేషన్ ఆధ్వర్యంలో చైర్మన్ గోలి మోహన్ విద్యార్థులకు టై, బెల్ట్స్, షూస్‌లను అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులు లక్ష్యంతో ముందుకు సాగుతూ ఉన్నత చదువులు చదువుకునేందుకు తన వంతు సాయంగా ముందుంటాని అన్నారు. అదేవిధంగా ఈ నెల 12న వేములవాడలో 200 మంది కంపెనీలతో జాబ్ మేళా నిర్వహిస్తున్నామన్నారు. దీనిని నియోజకవర్గ నిరుద్యోగ యువకులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ బాస లావణ్య, ఉపసర్పంచ్ నాగరాజు, వార్డు సభ్యులు, ఉపాధ్యాయులు ఉన్నారు.

## మెనిపెస్టో ఆమలులో టిఆర్ఎస్ ప్రభుత్వం విఫలం

పెగడపల్లి - ప్రభాతవార్త :



మెనిపెస్టో ఆమలులో టిఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఆమలుకు నోచుకోవటం లేదని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బుర్ర రాములుగౌడ్ అన్నారు. మండల కేంద్రంలో బుధవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాట్లాడుతూ పేరుకే మిషన్ భగీరథ కాని ఇంటి ఇంటికి నీరు వచ్చే పరిస్థితి లేదన్నారు. రెండు పడక గదులు, రైతు రుణ మాఫీ, ఇంటకో ఉద్యోగం, నిరుద్యోగ భృతి ఆమలు శూన్యం అన్నారు. ఓటర్లకు మాయ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన టిఆర్ఎస్ ప్రభుత్వం పథకాలు ఆమలు చేయక పూర్తిగా విఫలం



అయిందన్నారు. టిఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు మునుగోడు ఎన్నికలపై ఉన్న శ్రద్ధ పథకాలు ఆమలు చేయటంలో లేదని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో నంచర్ల సర్పంచ్ గోలి మహేంధర్ రెడ్డి, జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు అరికట్ల సంజీవ్, మండల ఉపాధ్యక్షులు తడగొండ రాజు, నాయకులు ఎల్లయ్య, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఓటమిని భరించలేక బిజెపి నాయకులపై దాడులు

పెగడపల్లి - ప్రభాతవార్త :

టిఆర్ఎస్ నాయకులు ఓటమిని భరించలేక బిజెపి నాయకులపై దాడులు చేస్తున్నారని బిజెపి మండల అధ్యక్షులు గంగుల కొమురెల్లి ఆరోపించారు. పెగడపల్లిలో విలేకరులతో మాట్లాడుతూ టిఆర్ఎస్ ఓటమిని భరించలేక ఎమ్మెల్యేల ప్రోద్బలంతో వారి అనుచరులు బిజెపి నాయకులపై దాడులు చేస్తున్నారన్నారు. ఈటెల లక్ష్యంగా జరిగిన దాడిలో బిజెపి కార్యకర్తలు తీవ్రంగా గాయపడ్డారన్నారు. 2023 ఆసెంబ్లీ ఎన్నికలలో బిజెపి అధికారంలోకి రావటం కాయమన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పెంట నరేంధర్, చింతకింది కిషోర్, మర్రిపెల్లి గంగాధర్, తగొండ అంజి, రాజేశం, తిరపతి రెడ్డి, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు మండల సర్వ సభ్య సమావేశం

పెగడపల్లి - ప్రభాతవార్త :

మండల పరిషత్ కార్యాలయంలో గురువారం మండల సర్వ సభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపిడివో పుల్లయ్య తెలిపారు. ఎంపీపీ గోలి శోభ సురేంధర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించే సమావేశానికి ప్రజా ప్రతినిధులు, అధికారులు సకాలంలో హాజరు కావాలని ఎంపిడివో కోరారు.

## కురుమ సంఘం నూతన అధ్యక్షుని ఎన్నిక

కమాన్‌పూర్, ప్రభాతవార్త.



కమాన్‌పూర్ కురుమ సంఘం అధ్యక్షునిగామండల కేంద్రంలోని గోకుల్ నగర్‌కు చెందిన నరిగే మల్లేష్ కురుమ, ఉపాధ్యక్షులుగా కోరే భీరయ్య, గౌరవ అధ్యక్షులుగా కొమ్ము చేరాలు, సలహాదారుడిగ నరిగే సాయిలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈసందర్భంగా ఎన్నికైన వారిని కురుమ సంఘం సమక్షంలో ఘనంగా సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ కురుమ సంఘం అభివృద్ధి కోసం అహర్నిషలు కృషి చేస్తామని అన్నారు. కార్యక్రమంలో కురుమ సంఘం మెంబర్లు, పెద్దలు, నాయకులు తదితరులున్నారు.

## ప్రజాభిప్రాయ సేకరణ సభ ఏర్పాట్ల పరిశీలన

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



జిడికె 7ఎల్ఇపి గని ఆవరనలో పర్యావరణ అనుమతులపై ప్రజాఅభిప్రాయ సేకరణ సభ ఏర్పాట్లను సింగరేణి ఆర్జీ 2 జిఎం ఎ.మనోహార్ బుధవారం ఏరియా ముఖ్య అధికారులతో కలిసి పరిశీలించారు. నేడు ఉదయం 11గంటలకు తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో జిడికె 7ఎల్ఇపి గని ముందున్న ఖాళీ స్థలంలో మైన్ కోసం పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ, ఉల్లంఘన కేటగిరిలలో నిర్వహించబడుతుంది. దీనికి సంబంధించిన ప్రజాప్రతినిధులు, యూనియన్ నాయకులు, ప్రజలు వారి వారి అభిప్రాయాలను తెలియజేసేందుకు వచ్చేవారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు ఉండేలా చూడాలని జిఎం అధికారులకు దిశానిర్దేశం చేశారు. వారి వెంట ఎస్ఓటూజిఎమ్.సాంబయ్య, ఓసిపి 3పివో మోహన్ రెడ్డి, వకీలుపల్లి ప్రాజెక్ట్ అధికారి శ్రీనివాస్ రెడ్డి, డిజిఎం సివిల్ ధనుంజయ, డిజిఎం వర్క్‌షాప్ ఎర్రన్న, డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి జి.రాజేంద్ర ప్రసాద్, డిజిఎం ఐఇ మురళీక్రిష్ణ, పర్యావరణ అధికారి రాజారెడ్డి, సీనియర్ సెక్యూరిటీ అధికారి పివి.రమణ, మెనేజర్ ఐటి సుబ్రహ్మణ్యం, రెస్క్యూ సూపరింటెండెంట్ మాధవ రావు, జిడికె 7ఎల్ఇపి మెనేజర్ నీలేష్ మహేంద్ర, గ్రూప్ ఇంజనీర్ చంద్రశేఖర్, డివైపిఎం చంద్రమౌళి, సీనియర్ పర్సనల్ అధికారి శ్రీనివాస్, వేణుగోపాల్, వంశీధర్ ఉన్నారు.

## మండల సర్వసభ్య సమావేశం వాయిదా

కమాన్‌పూర్, ప్రభాతవార్త.

బుధవారం జరగాల్సిన కమాన్‌పూర్ మండల సర్వసభ్య సమావేశం వాయిదా పడింది. ఎంపిపిరాచకొండ లక్ష్మి అధ్యక్షతన జరగాల్సిన ఈ సర్వసభ్య సమావేశం కోరం లేని కారణంగా వాయిదా వేస్తున్నట్లు ఎంపిడిఓ విజయ్ కుమార్ ఒక ప్రకటనలో వెల్లడించారు. త్వరలోనే మళ్లీ సమావేశం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

## 30వ డివిజన్‌ను సందర్శించిన మేయర్

గోదావరిఖని, ప్రభాతవార్త.



రామగుండం నగర మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్ తాను కార్పొరేటర్‌గా ప్రాతినిధ్యం వహిస్తున్న 30వ డివిజన్‌లో బుధవారం పర్యటించి అక్కడ జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. సీతానగర్‌లో రూ.80లక్షల ఎస్సీ, ఎస్టీ ఉప ప్రణాళిక నిధులతో నిర్మిస్తున్న సిసి రోడ్డు, భూగర్భ మురుగు నీటి కాలువ పనులతోపాటు రూ.20లక్షల 14వ ఆర్థిక సంఘం నిధులతో నిర్మిస్తున్న పెద్ద కాలువ మరమ్మత్తు, ప్రహారీ గోడ నిర్మాణ పనులను కమీషనర్ బి.సుమన్ రావుతో కలిసి పరిశీలించారు. పనులు త్వరితగతిన నాణ్యతతో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా వారి వెంట నగర పాలక సంస్థ ఎఇ జమీల్ పాషా, కాంట్రాక్టర్ కృపాకర్ తదితరులున్నారు.

## ఔట్ సోర్సింగ్ నియామకానికి దరఖాస్తుల ఆహ్వానం

చొప్పదండి ప్రభాతవార్త:

మండల పరిధిలోని రుక్మాపూర్ ఆదర్శ పాఠశాలలో హెడ్‌కుక్, అసిస్టెంట్ కుక్ పోస్టులకు ఔట్ సోర్సింగ్ పద్దతిలో నియామకం చేసేందుకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని మండల విద్యాదికారి శ్రీనివాస్ తెలిపారు. హెడ్ కుక్ పోస్టుకు మహిళా అభ్యర్థులై ఉండి పదవ తరగతి చదివి ఉండాలని అన్నారు. వీరికి నెలకు 7800 వేతనం ఉంటుందని తెలిపారు. అసిస్టెంట్ కుక్ పోస్టులు రెండు ఉన్నాయని మహిళా అభ్యర్థులై ఉండి 7వ తరగతి చదవాలని అన్నారు. వీరికి నెలకు జీతం 6500 ఉంటుందని తెలిపారు. అర్హత గల అభ్యర్థులు నవంబర్ 3 సాయంత్రం 5 గంటలలోపు చొప్పదండి పట్టణంలోని ఎమ్మార్సీ కార్యాలయంలో దరఖాస్తులు అందజేయాలని కోరారు.

## అంగన్‌వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

చందుర్తి, ప్రభాతవార్త.



అంగన్‌వాడీ కేంద్రాలను గర్భిణులు, బాలింతలు, చిన్నారులు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ న్యాత విజయ జార్జ్ అన్నారు. మండలంలోని బండపల్లి గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం చిన్నారులకు నిర్వహించిన అన్నప్రాసన కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించి మాట్లాడారు. చిన్నారులు, గర్భిణులు, బాలింతలు అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా వచ్చే పౌష్టికాహారాన్ని తీసుకోవాలని, తద్వారా పోషక విలువలు లభించి ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ గడ్డం శ్రీనివాస్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి రమేష్‌బాబు, అంగన్‌వాడీ ఉపాధ్యాయులు బుర్ర రేణుక, న్యాత పద్మ, పిల్లలు, వారి తల్లిదండ్రులున్నారు.

## బాలల సంరక్షణపై ప్రత్యేక దృష్టి

చందుర్తి, ప్రభాతవార్త.



బాలల సంరక్షణపై ప్రత్యేక దృష్టి సారించినట్లు సామాజిక కార్యకర్త విజయ్ కుమార్ అన్నారు. మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బుధవారం జిల్లా బాలల పరిరక్షణ విభాగం నేతృత్వంలో చందుర్తిలో సర్పంచ్ సిరికొండ ప్రేమలత అధ్యక్షతన సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ బాలల పరిరక్షణ కమిటీ సభ్యులకు శిక్షణ ఇచ్చారు. 0 నుంచి 18 సంవత్సరాల లోపు పిల్లల యొక్క సమస్యలపై సమావేశంలో చర్చించారు. ఏమైనా సమస్యలుంటే చైల్డ్ హెల్ప్‌లైన్ 1098కు సంప్రదించాలని అన్నారు. కార్యక్రమంలో ఎంపిడిఓ రవీందర్, ఉప సర్పంచ్ తిరుపతి, ఉపాధి హామీ ఎపిఓ రాజయ్య, అంగన్‌వాడీ ఉపాధ్యాయులు భూ జ్యోతి, మంజూల, అనసూర్య, వార్డు సభ్యులున్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

రామడుగు ప్రభాతవార్త:



మండలంలోని కోరుటపల్లి, దేశారాజ్‌పల్లె, వెదిర, కిష్టాపూర్, పందికుంటపల్లి, శ్రీరాములపల్లి, రాంచంద్రాపూర్ గ్రామాలలో రామడుగు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను బుధవారం ఎంపిపి కలిగేటి కవిత, మార్కెట్ కమిటి చైర్మెన్ మామిడి తిరుపతి కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు ధాన్యం దళారులకు విక్రయించకుండా నేరుగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి మద్దతు ధర పొందాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి వైస్ చైర్మెన్ చాడ ప్రభాకర్ రెడ్డి, పిఎసిఎస్ వైస్ చైర్మెన్ గంట్ల రవీందర్ రెడ్డి, సర్పంచ్‌లు మన్నె దర్శన్‌రావు, కోల రమేష్, నాగుల సంగీత, రాజశేఖర్, జంగిలి శ్రీలత, రాజమౌళి, మొగుళ్ల ఎల్లయ్య, చంటి జీవన్, చాడ మానస శేఖర్‌రెడ్డి, ఎంపిటిసిలు వంచ మహేందర్ రెడ్డి, తోరికొండ అనిల్‌కుమార్, నోడల్ ఆఫీసర్ ఎండి అక్బర్, ఫ్యాక్స్ డైరెక్టర్లు దావా అనంతరెడ్డి, మేకల కమల, లోకిని లచ్చయ్య, ఏరెడ్డి కొమురారెడ్డి, చిమ్మల తిరుపతి, డైరెక్టర్లు గడ్డం మోహన్‌రావు, గజ్జల ఆనందరావు, శనిగరపు అనిల్, రాజేశం, తిరుపతి గౌడ్, రైతుబందు మండల అద్యక్షులు జూపాక కరుణాకర్, సహాకార సంఘం కార్యదర్శిమల్లేశం, రైతుబందు గ్రామ అద్యక్షులు గ్రామాల రైతులు తదితరులు పాల్గోన్నారు.

# పజల మన్ననలు పొందుతున్న నాయకులను అణచివేయడమే కేసీఆర్ లక్ష్యమా

**- కేయూ జాక్ చైర్మన్ తిరుపతియాదవ్**

*ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు2, ప్రభాతవార్త:*

రాష్ట్రంలో ఉప ఎన్నికల మీద ఉన్న సోయి విద్యార్థి, నిరుద్యోగుల మీద, యూనివర్శిటీలపైన లేకపోవడం పట్ల సీఎం కేసీఆర్ సిగ్గుపడాలని కేయూ జాక్చైర్మన్ తిరుపతియాదవ్ విమర్శించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వందలమంది బలిదానాలు, వేలమంది విద్యార్థుల త్యాగాలతో సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం కల్వకుంట్ల కుటుంబం చేతిలో బందీ అయ్యిందన్నారు. యూనివర్శిటీలను నిర్వీర్యం చేసి సమాజంలో ప్రజల్లో చైతన్యం తగ్గించడంకోసమే కేసీఆర్ విద్యావ్యవస్థను యూనివర్శిటీలను భ్రష్టు పట్టిస్తున్నాడని, తెలంగాణ ఉద్యమంలో యూనివర్శిటీల విద్యార్థులతో మమేకమై ఉద్యమంలో పనిచేసిన బీసీ బిడ్డ ఈటెల రాజేందర్పైన నాటి తెలంగాణ ఉద్యమ ద్రోహి పల్లారాజేశ్వర్రెడ్డి దాడులకు పాల్పడే విధంగా ప్రేరేపించి సామన్యులను బలిచేసే చరిత్ర పల్లారాజేశ్వర్రెడ్డిదని విమర్శించారు. తాను ఎమ్మెల్సీగా గెలువడంకోసం విద్యార్థులకు, నిరుద్యోగులకు మేధావులకు ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యానికి మాయమాటలు చెప్పి నేడు వాళ్ల అందరిని మోసం చేసిన చరిత్ర పల్లాదని దుయ్యాబట్టారు. మునుగోడులో ఈటెల రాజేందర్ కాన్వాయ్పైన పల్లా దాడితో టీఆర్ఎస్ మునిగిపోవడం ఖాయం అని తెలంగాణ ప్రజలకు విముక్తి ఖాయం అన్నారు. నిఖార్సయిన ఉద్యమనాయకులు అయిన బీసీ నాయకులు ఎవరైనా ప్రజలగుండెల్లో కేసీఆర్, కేటీఆర్కన్నా



ఎక్కువస్థానం సంపదించుకుంటే వారిపైన దాడులు చేయడం కేసీఆర్కే దక్కుతుందన్నారు. టీఆర్ఎస్పార్టీలో ఉద్యమద్రోహులు రావడం వలన ఉద్యమకారులకు అన్యాయం జరుగుతుంది నిజంకాదా అన్నారు. ఉద్యమ ద్రోహులను అందలం ఎక్కించిన కేసీఆర్కి ఉద్యమ ద్రోహులకు బుద్ధిచెప్పడానికి విద్యార్థులు నిరుద్యోగులు, మేధావులు, ప్రజలు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

## ఇండియన్ కరెన్సీపై అంబేద్కర్ చిత్రాన్ని ముద్రించాలి

*శాయంపేట, నవంబరు2, ప్రభాతవార్త:*



భారతకరెన్సీ నోట్పై డాక్టర్ బీఆర్.అంబేద్కర్ బొమ్మను ముద్రించాలని బహుజన సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మొగ్గం సుమన్ డిమాండ్చేశారు. బుధవారం భారతదేశంలోని ప్రజలు స్వేచ్ఛా సమానత్వం సోదరభావం కులమత లింగబేధాలు అనేవి చూపకుండా జీవిస్తున్నారు అంటే భారత రాజ్యాంగ స్ఫూర్తి అని ఈసందర్భంగా తెలిపారు. ఈరోజు రాజకీయ పరిపాలన వ్యవస్థ ప్రజాస్వామ్య బద్దంగా జరిగే విధంగా ప్రతీ పౌరునికి కొన్ని హక్కులు విధులు కల్పించి అందరిని సమాన దృష్టితో చూసే విధంగా భారత రాజ్యాంగాన్ని ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య గణతంత్ర లిఖిత రాజ్యాంగాన్ని అందించిన ఘనత అంబేద్కర్ది అన్నారు. అంతగొప్ప మహనీయుని చిత్రాన్ని భారతకరెన్సీ నోటుపై మురదించాలని, ఆ మహానీయునికి ఇచ్చే గొప్ప గౌరవం అన్నారు. రవీంద్రనాథ్ ఠాగూర్, ఏపీజె అబ్దుల్కలాం చిత్రాలను ఇండియన్ కరెన్సీపై ముద్రిస్తామని ప్రకటించిన కేంద్ర ప్రభుత్వం తక్షణమే విశ్వమేధావి,భారతదేశ దిశా నిర్దేశకుడు డాక్టర్ బీఆర్.అంబేద్కర్ చిత్రాన్ని ఇండియా కరెన్సీపై ముద్రించాలని డిమాండ్చేశారు. దీనికి రాష్ట్ర ప్రభుత్వం సహకరించాలని లేనియెడల సమాజంలో ఉన్నటువంటి సబ్బండ వర్గాలను బహుజన మేధావులను ఏకం చేసుకుని ఉద్యమిస్తామని హెచ్చరించారు.

## ఎల్కతుర్తిలో నిత్యంజరుగుతున్న ఇసుక రవాణాను అరికట్టాలి

*ఎల్కతుర్తి, నవంబర్ 2, ప్రభాతవార్త*



మండల కేంద్రంలో జోరుగా ఇసుక రవాణాను చేస్తున్న వారిని అదుపు చేయాలని జిల్లా అధికారులకు తెలంగాణ అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో వినతి పత్రం అందించినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం నిరుపేదలకు సర్వే నెం. 73లో 23 ఎకరాలు అసైన్డ్ భూమిని కేటాయించారు. ఈ భూమిలో కూడా కొంతమంది వ్యక్తులు ఫిల్టర్ ఇసుకను అక్రమంగా తరలిస్తున్నప్పటికీ సంబంధించిన అధికారులు పట్టించుకోకపోవడం శోచనీయమని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చొరవ తీసుకొని అక్రమంగా ఫిల్టర్ ఇసుకను తరలిస్తున్న వ్యక్తులపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని విలేకరుల సమావేశంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నర్సయ్య ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జ్ తూముల సదానందం హన్మకొండ జిల్లా ఉపాధ్యక్షులు వడ్లూరి కుమారస్వామి జిల్లా నాయకులు తాళ్లపల్లి ఐలయ్య మండల అధ్యక్షులు అంబాల ఆనంద్ అంబాల ఆర్య రాజు అంబాల సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య సిబ్బంది ప్రజలను చైతన్యవంతం చేయాలి

*ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:*



ఆరోగ్య సిబ్బంది ప్రజలను ఓటు హక్కు కలిగి ఉండటం, ఆధార్తో అనుసంధానం చేయడం ఎన్నికలలో తప్పనిసరిగా ఓటు హక్కు వినియోగించుకోవడం వంటి విషయాలలో చైతన్య పరచడంలో భాగస్వాములు కావాలని, వైద్య ఆరోగ్య శాఖలో పనిచేస్తున్న ప్రతి ఒక్కరు ఆధార్తో అనుసంధానం చేసుకోవాలని హనుమకొండ డీఎంహెచ్వో డాక్టర్ బి.సాంబశివరావు పేర్కొన్నారు. ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి హన్మకొండ పట్టణ ఆరోగ్య కేంద్రం వైద్య అధికారులు సిబ్బందితో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం బూత్ లెవల్ ఆఫీసర్లుగా పనిచేస్తున్న ఆశా కార్యకర్తలు తమకు ఇచ్చిన పరిధిలో ఉన్న ఓటరులందరిని ఫారం 6బిని నింపి ఆధార్తో అనుసంధానం చేయించాలని అలాగే ఓటరు హెల్ప్లైన్ యాప్ను డౌన్లోడ్ చేసుకునేలా అవగాహన కల్పించాలన్నారు. 18 సంవత్సరాల నిండిన వారందరు ఫారం 6ను వినియోగించి ఓటరుగా నమోదు చేసుకోమని చెప్పాలన్నారు. ఈ సమావేశంలో అడీషనల్ డీఎంహెచ్వో డాక్టర్ టి.మదన్మోహన్రావు, డిప్యూటి డీఎంహెచ్వో డాక్టర్ యాకుబ్పాషా, జిల్లా మాస్ మీడియా అధికారి వి.అశోక్రెడ్డి, హెచ్ఈఈవో ఎల్.చంద్రశేఖర్, సీహెచ్వో మాధవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక సమస్యలు పట్టించుకోనిప్రభుత్వాలు

**జిల్లా అధ్యక్షుడు ఎండి.సాదిక్**

*మామునూర్ నవంబర్ 02 ప్రభాతవార్త*



భవననిర్మాణ రంగాల కార్మికుఎల సమస్యలను ప్రబుత్వాలు పట్టిచ్చుకోవడం లేదని హన్మకొండ జిల్లా అధ్యక్షుడు ఎండి.సాదిక్ అన్నారు. బుదవారం రాంపూర్లో జిల్లా ముఖ్య కార్మికుల సమావేశం జెరుపోతుల బిక్షపతి అద్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిదులుగా రాష్ట్ర కార్యదర్శి గిన్నారపు మహేందర్, రాష్ట్ర ప్రచార కార్యదర్శి నల్ల స్వామి, హన్మకొండ జిల్లా అధ్యక్షుడు ఎండి.సాదిక్ లు పాల్గొన్నారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ కార్మికులకు జరుగుత్ను అన్యాయం కనీస ఉపాది అవకాశాలు లేవని ఆవేదన వ్యక్తం చేశారు. ఉమ్మడి వరంగల్ జిల్లాను ఆరు ముక్కలుగా చేసినా కనీస న్యాయం జరగడం లేదని అసలు 33జిల్లాలో లేబర్ అధికారులు పూర్తిస్థాయిలో లేకపోవడం ప్రభుత్వాలకు కార్మికులపై ఉన్న చిత్తశుద్ధి తెలుస్తుందని అన్నారు. ప్రజా ప్రతినిదులకు జాల్లా కల్టెర్లకు వినతి పత్రాలు సమర్పించినా పలితం లేదని వెంటనే ప్రభుత్వం చొరవ తీసుకుని కార్మికుల సమస్యలకు సరిష్కార మార్గాలు చూపెట్టాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ కార్యాలయాల్లో వినతులు పేరుకు పోయాయని ఇలాగే కార్మికులపై వివక్ష కొనసాగితే రానున్న ఎన్నికల్లో టిఆర్ఎస్ ప్రభుతంపై తిరుగుబాటు జెండా ఎగర వేస్తామని హెచ్చరించారు.

## పీడీఎస్యు రాష్ట్ర మహాసభల విజయవంతానికి బైక్ర్యాలీ

*ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు2, ప్రభాతవార్త:*



పీడీఎస్యు తెలంగాణ రాష్ట్ర మూడవ మహాసభలను విజయవంతం చేయాలని కోరుతూ బుధవారం పీడీఎస్యు గ్రేటర్ వరంగల్ కార్యవర్గం ఆధ్వర్యంలో కేయూ మొదటి గేటు నుంచి ఫాతిమా బ్రిడ్జి వరకు విద్యార్థులు బైక్ ర్యాలీ నిర్వహించారు. బైక్ర్యాలీని పీడీఎస్యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇడంపాక విజయ్ ఖన్నా జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పీడీఎస్యు గ్రేటర్ వరంగల్ అధ్యక్ష, కార్యదర్శులు రాచకొండ రంజిత్, బుస్స శివకుమార్లు మాట్లాడుతూ పీడీఎస్యు రాష్ట్ర మహాసభల విజయవంతంకోసం ఈనెల 4వ తేదీన జరిగే విద్యార్థుల మహాప్రదర్శనకు వేలాదిగా తరలిరావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పీడీఎస్యు మాజీ జిల్లా అధ్యక్షులు రాచర్ల బాలరాజు, కేయూ కార్యదర్శి కామగోని శ్రావణ్, వంశీ హరీష్, మహేష్, శ్రీకాంత్ సాగర్, కృష్ణ, నితిన్రామ్, చరణ్క్రాంతి, యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

## కేయూ కార్మిక నాయకుడు మెట్టురవి సీఐటీయులో చేరిక

*ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు2, ప్రభాతవార్త:*



కాకతీయ యూనివర్శిటీ కార్మికసంఘం నాయకుడు మెట్టు రవి బుధవారం కేయూలో జరిగిన సమావేశంలో సీఐటీయులో చేరడం జరిగింది. సీఐటీయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ సీఐటీయు రాష్ట్ర కార్యదర్శి జె.వెంకటేశ్ జిల్లా అధ్యక్షుడు గాదె ప్రభాకర్రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి రాగుల రమేష్, ఆఫీస్ బేరర్స్ టి.ఉప్పలయ్య, బొట్ల చక్రపాణి సమక్షంలో సీఐటీయులో చేరారు. గతంలో యూనివర్శిటీ సమస్యలపైన అనేక ఉద్యమాలు నిర్వహించి విజయం సాధించిన తన మాతృసంస్థ సీఐటీయులో చేరడం ఆనందంగా ఉందని మెట్టురవి తెలిపారు. కార్మిక సమస్యలకోసం రాజీలేని పోరాటాలు చేస్తున్న సీఐటీయు కార్మికులకు న్యాయం చేస్తుంది కాబట్టే మళ్లీ సీఐటీయు చేరుతన్నట్లు తెలిపారు. సీఐటీయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ మాట్లాడుతూ మెట్టురవి సీఐటీయులోకి రావడం సంతోషకరమని, సీఐటీయు నిర్వహించే పోరాటాలు కార్మికసమస్యల పరిష్కారంకోసం రాబోవు కాలంలో యూనివర్శిటీ ఉద్యోగుల పర్మినెంట్ కనీస వేతనాల అమలు ఈఎస్ఐ పీఎఫ్కోసం ఉద్యమాలు చేస్తుందని ఆయన తెలిపారు.

## నేడు విద్యుత్ వినియోగదారుల దినోత్సవం

*ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:*

సూపరింటెండింగ్ ఇంజనీర్ హన్మకొండ కార్యాలయ ప్రాంగణములో విద్యుత్ నియంత్రణ మండలి ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని విద్యుత్ వినియోగదారుల దినోత్సవం జరుపబడునని ఇందులో పౌర సేవాపత్రము, పీజీఆర్ఎఫ్, ఈఆర్సి విధులపైన అవగాహన కల్పించబడునని కావున వినియోగదారులు ఎక్కువ సంఖ్యలో పాల్గొని ఈ అవకాశాన్ని సద్వినియోగపర్చుకోవాలన్నారు.

# ఇంటి నెంబర్లు ఇవ్వరేం....?

### నాలుగో వార్డు కౌన్సిలర్ దేవునూరి రమ్యకృష్ణ మేఘనాథ్

పరకాల, నవంబర్ 2, ప్రభాతవార్త

పరకాల పురపాలక సంఘం పరిధిలోని నాల్గవ కౌన్సిలర్ వార్డులో గత కొన్ని సంవత్సరాలుగా ఇండ్లు నిర్మించుకొని నివసిస్తున్నప్పటికి ఇంటి



నంబర్లు ఇవ్వరేంటని ఆ కౌన్సిలర్ దేవునూరి రమ్యకృష్ణ మేఘనాథ్ ప్రశ్నించారు. ఇంటి నెంబర్లు కేటాయించాలని కమీషనర్‌కు వినతిపత్రం కూడా సమర్పించిన స్పందన లేదన్నారు. రాత్రికి రాత్రి ఎలాంటి అనుమతి లేకుండా నిర్మించుకున్న రెండు షెటర్లు 8-213/7/1,8- 215/బి/7/ఎ/1లకు రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లు లేకుండానే ఇంటి నెంబర్లు కేటాయించారని అన్నారు. అయితే తాము కొన్ని సంవత్సరాలుగా నెంబర్లు కేటాయించాలని కోరుతున్న కమీషనర్ పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఇలాంటి నెంబర్ కోసం దరఖాస్తు చేసుకున్న వారిలో బొచ్చు కుమార్, రాజపోచయ్య, పసుల రమాదేవి, శంకర్, బొట్ల మొగిళి, కుమ్మరి ఎల్లయ్య, ఎస్.కే ఫాతిమా, లంక దాసరి అశోక్, సూరయ్య తదితరులు ఉన్నారని తెలిపారు. ఇప్పటికైనా మున్సిపల్ కమీషనర్ ఇంటి నెంబర్లు కేటాయించి వారికి న్యాయం చేయాలని రామకృష్ణ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.

# ఎన్ఐటిలో సీటు సాధించిన విద్యార్థినిని అభినందించిన ఏసీపీ

రాయపర్తి, నవంబర్ 2, ప్రభాతవార్త



రాయపర్తి మండలంలోని మొరిపిరాల గ్రామానికి చెందిన భూక్య ప్రియాంక కేరళాలలోని కాలికట్‌లో ఎన్ఐటి సీట్ సాధించినందుకు గాను బుధవారం వర్ధన్నపేట ఏసీపీ కార్యాలయంలో ఏసీపీ శ్రీనివాసరావు, సీఐ సదన్‌కుమార్, ఎస్ఐ బండారి రాజులు అభినందించారు. ఈ సందర్భంగా ఏసీపీ శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టంతో చదివినప్పుడే ఉన్నత స్థాయికి చేరుతారని ఆయన అన్నారు.

# బాదిత కుటుంబానికి ఆర్ధిక సహాయం

జరాయపర్తి, నవంబర్ 2, ప్రభాతవార్త

మండలంలోని సన్నూరు గ్రామానికి చెందిన చిన్నపాక శ్రీలత ఇటీవల అనారోగ్యంతో మరణించగా బుధవారం బాధిత కుటుంబాన్ని స్థానిక సర్పంచ్ నాలమస సారయ్య పరామర్శించి ఐదు వేల రూపాయలు ఆర్ధిక సహాయం అందచేశారు.



# సైబర్ నేరాలు, సామాజిక మాధ్యమాల వినియోగంపై ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలి

### సీఐ పుల్యాల కిషన్

పరకాల, నవంబర్ 2, ప్రభాతవార్త

సైబర్ నేరాలు సామాజిక మాధ్యమాల వినియోగంపై ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని పరకాల సీఐ పుల్యాల కిషన్ తెలిపారు. బుధవారం ప్రభుత్వ పాలిటెక్నికల్ కళాశాలలో విద్యార్థులకు ఆన్లైన్ మోసాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ అవగాహన సదస్సులకు ముఖ్య అతిథిగా స్థానిక సీఐ కిషన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే ప్రతి ఒక్కరు విద్యాభ్యాసంలో కొత్త విషయాలను నేర్చుకుంటూ సమాజంలో జరుగుతున్న సైబర్ నేరాలపై అవగామన కలిగి ఉండాలన్నారు. నేటి సమాజంలో ఆన్లైన్ మోసాలు విపరీతంగా కొనసాగుతున్న తరుణంలో ప్రతి ఒక్కరు ఈ ఆన్లైన్ మోసాల పట్ల అవగాహన కలిగి ఉండి తోటి వారికి అవర్నెస్ కల్పించాలన్నారు. తెలంగాణ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై అవగాహన






కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ డిజిటలైజేషన్ రంగంలో మంచితో పాటు చెడు కూడా ఉందనీ తద్వారా ప్రతి ఒక్కరు అనవసర లింకులను ఓపెన్ చేయవదద్దన్నారు. ఎక్కువ సమయం ఫోన్ చూడటం వల్ల కంటి సమస్యలకు గురికావాల్సి వస్తుందన్నారు. ఫోన్లను ఎప్పటికప్పుడు అప్డేట్ చేస్తూ సోషల్ మీడియాలో ప్రతి ఒక్కరు బాధ్యతగా మెలగాలన్నారు. వాట్సప్ హ్యాకింగ్ విషయాలమై ప్రతి ఒక్కరు జాగ్రత్తగా ఉండాలన్నారు. వాట్సప్ సెట్టింగ్లో స్టెప్ వెరిఫి కేషన్ ప్రతి ఒక్కరు చేసుకోవాలన్నారు. అనవసరంగా క్యూఆర్ కోడ్‌లు స్క్యానింగ్ చేయవద్దన్నారు. 18 నుండి 28 సంవత్సరాల వారు అతివేగం, ట్రిబుల్ రైడింగ్ చేయవద్దన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తరువాత రాష్ట్రంలో షీ టీమ్స్ ప్రత్యేక వింగ్ ఏర్పాటై నేడు ఉమెన్స్ రక్షణ, భద్రత విషయమై క్రియాశీలకంగా పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ ప్రశాంత్‌బాబు, పోలీస్ సిబ్బంది, కళాశాల లెక్చరర్లు, 400 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ఈటెల రాజేందర్‌పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

### మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి

పరకాల, నవంబర్ 2, ప్రభాతవార్త

మునుగోడు ఉప ఎన్నికల్లో భాగంగా ప్రచారం చివరి రోజు అయిన మంగళవారం హుజురాబాద్ ఎమ్మెల్యే ఈగెల రాజేందర్ కాన్వాయిపై రాళ్లతో దాడి జరిపి ఆయన అంతమొందించడానికి టిఆర్ఎస్ చేస్తున్న కుట్రలను ప్రతి ఒక్కరు ఖండించాలని మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి తీవ్రంగా ఖండించారు. మునుగోడు ఉప ఎన్నిక ప్రచార బాధ్యతలను తనపై వేసుకొని బిజెపి అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి గెలుపు కోసం రాత్రి పగలు కష్టపడి పనిచేస్తున్న ఈటెల రాజేందర్‌ను నిలువరించేందుకు టిఆర్ఎస్‌కు చెందిన ఎమ్మెల్సీ రైతు సమన్వయ సమితి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా రాజేశ్వర్‌రెడ్డి, పెద్ది సుదర్శన్‌రెడ్డి, జనగామ, జిల్లా పరిషత్ చైర్మన్ తదితరులు మునుగోడు మండలం పలివెల గ్రామంలో రాళ్లతో దాడి చేయడం అనాగరికమైన చర్యగా ఆయన అభివర్ణించారు. తెలంగాణ



ఉద్యమకారుడైన ఈటెల రాజేందర్‌పై దాడి చేసే స్థాయికి తెరాస ఎదిగింది అంటే దాన్ని వాతావరణానికి నాందిగా చెప్పవచ్చని బిక్షపతి స్పష్టం చేశారు. ఇలాంటి భౌతిక దాడులతో భారతీయ జనతా పార్టీ నాయకులను కార్యకర్తలను ఎంత మాత్రం నిలువరించలేదని వారు స్పష్టం చేశారు. ఈటెల రాజేందర్‌పై దాడి చేయించిన ముఖ్యమంత్రి తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. దాని చేసిన నిందితులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఇలాంటి దాడులను ప్రజలు ప్రజాస్వామిక వాదులు ముక్తకంఠంతో ఖండించాలని పిలుపునిచ్చారు. ఈటెల రాజేందర్‌కి ఏదైనా జరిగితే అందుకు ముఖ్యమంత్రి బాధ్యత వహించాల్సి ఉంటుందని మొలుగూరి బిక్షపతి స్పష్టం చేశారు.

# అన్ని దానాల్లో కెల్లా అన్నదానం గొప్పది

### బిఆర్ఎస్ సమన్వయ కమిటీ సభ్యుడు పావుశెట్టి వెంకటేశ్వర్లు

పరకాల, నవంబర్ 2, ప్రభాతవార్త

అన్నిదానాల్లో కెల్లా అన్నదానం గొప్పదని బిఆర్ఎస్ సమన్వయ కమిటీ సభ్యుడు పావుశెట్టి వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం కార్తిక మాసాన్ని పురస్కరించుకొని స్థానిక భవానీ కుంకుమేశ్వర ఆలయంలో పట్టణానికి చెందిన డాక్టర్ రజినీకాంత్ అనిత దంపతులు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అన్నదానికి మించిన దానం మరొకటి లేదని, ఏ దానమిచ్చినా, ఎంత ఇచ్చినా కూడా ఇంకా కావాలనిస్తుంది. కానీ అన్నదానం తీసుకున్న వారు ఇంక చాలు అని సంతృప్తి చెందుతారన్నారు. ఏ దానమిచ్చినా దానం తీసుకునే వారిని సంతృప్తిపర్చలేమన్నారు.

**వైభవంగా కార్తీక మాసం పూజలు....**

కారి_్తక మాసం నేపథ్యంలో స్థానిక భవానీ కుంకుమేశ్వర ఆలయంలో సందడి వాతావరణం నెలకొంది. ఆలయంలో ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. శివుడికి అర్చనలు, అభిషేకాలు, నిర్వహించారు. అదేవిధంగా సాయం సంధ్య వేళ ముక్కోటి దేవతలను ఆరాధిస్తూ ఆకాశ దీపాలను వెలిగించారు. పరిసర ప్రాంతాల భక్తులు పెద్ద సంఖ్యలో దేవాలయాలకు విచ్చేసి ప్రత్యేక పూజలు ఆచరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ గందె వెంకటేశ్వర్లు, అర్చకులు కోమాళ్లపల్లి నాగభూషణశర్మ, దేవాలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# విషవాయువులపై ప్రజల్లో అవగాహన కల్పించాలి

**- అదనపు కలెక్టర్ గరిమా ఆగర్వాల్**



**కరీంనగర్ ప్రతినిధి, ప్రభాతవార్త:** రసాయనిక పరిశ్రమల నుండి వెలువడే విషవాయువుల బారిన పడకుండా తీసుకునే సంరక్షణ చర్యలపై ప్రజల్లో అవగాహన కల్పించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గరిమా ఆగర్వాల్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రకృతి వైపరిత్యాలు, రసాయనిక విషవాయువులపై ఎన్‌డిఆర్ఎఫ్ వైద్యాధికారులు, అటవీ, అగ్నిమాపక, పరిశ్రమల శాఖల అధికారులతో అదనపు కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... తిమ్మాపూర్ మండల పర్లపల్లి, చెంజర్ల గ్రామాల్లోని రసాయన పరిశ్రమల నుండి వెలువడే విషవాయుల బారిన పడకుండా ఉండటంపై 3,4 తేదీల్లో మాక్ డ్రైవ్ ఎక్సైజ్ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులకు అదేశించారు. ప్రకృతి వైపరిత్యాలు, కెమికల్ ఇండస్ట్రీస్‌లో వైపరిత్యాలపై గ్రామ సర్పంచ్‌లతో పాటు స్థానిక తహశీల్దార్లు, ఎఎన్ఎంలు, ఆశావర్కర్లు ప్రజల్లో అవగాహన కల్పించడంతో పాటు రక్షణ చర్యలు తీసుకోవానలి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ జువేరియా, డిపివో వీరబుచ్చయ్య, పశువైద్యాధికారి నరేందర్, ఎన్‌డిఆర్ఎఫ్ సిబ్బంది, ఇండస్ట్రీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రైతుల కోసమే కిసాన్ గ్రామీణ మేళా

**- అధునిక సాంకేతికతను రైతులు పెంపొందించుకోవాలి**

**- కిసాన్ గ్రామీణ మేళా కన్వీనర్ సుగుణాకర్‌రావు**





**కరీంనగర్ ప్రతినిధి, ప్రభాతవార్త:** రైతుల అభివృద్ధి కోసమే కిసాన్ గ్రామీణ మేళా నిర్వహిస్తున్నట్లు కరీంనగర్ కిసాన్ గ్రామీణ మేళా కన్వీనర్ సుగుణాకర్‌రావు తెలిపారు. బుధవారం కరీంనగర్‌లోని పద్మనాయక కళ్యాణ మండపంలో ఈ నెల 3,4,5 తేదీల్లో జరిగే కిసాన్ గ్రామీణ మేళా ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రైతులు అధునిక సాంకేతికతను అందిపుచ్చుకోవాలని ఆయన సూచించారు. శాస్త్రవేత్తలు, మేధావులు, ఆదర్శ రైతులు అధిక దిగుబడి సాధించిన రైతులు పాల్గొని పలు అంశాలపై అవగాహన కల్పిస్తారని ఆయన తెలిపారు. తెలంగాణలోని వివిధ జిల్లాల నుండి అన్నదాతలు హాజరవుతున్నట్లు ఆయన తెలిపారు. 3వ తేదీన అధిక దిగుబడి సాధించడం, 4న డెయిరీ, ఫౌల్ట్రీ, మత్స్యకారుల, గొర్రెల పెంపకం, నేత, గీత తదితర రంగాలపై అవగాహన కల్పించడం, 5వ మహిళా సంఘాల ఉత్పత్తులు, మార్కెటింగ్, కూరగాయలు పండించే విధానంపై అవగాహన కల్పించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ మేళాకు జాతీయ, అంతర్జాతీయ కంపెనీలు తమ ఉత్పత్తులు, యంత్రాలు ప్రదర్శిస్తారని తెలిపారు. అన్నదాతలు పార్టీలకు అతీతంగా హాజరై మేళాను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

# ఉపాధ్యాయ సంఘం జిల్లా శాఖను అభినందించిన జిల్లా విద్యాధికారి



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** తపస్ ఉపాధ్యాయ సంఘం నూతనంగా ఏర్పడిన జగిత్యాల జిల్లా శాఖను జగిత్యాల జిల్లా విద్యాధికారి బి.జగన్మోహన్ రెడ్డి బుధవారం అభినందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ప్రభుత్వ విద్యాభివృద్ధికి సహకారాలు అందించాలని పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలని కోరారు. పాఠశాలలకు అభివృద్ధి పథంలో నడిపించాలని సూచించారు. జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోనగిరి దేవయ్య,బోయినపల్లి ప్రసాద్‌రావులు మాట్లాడుతూ జిల్లాలో ఉపాధ్యాయ విద్యారంగ సమస్యల పరిష్కారానికి సహకరించాలని కోరారు.ఉపాధ్యాయ విద్యార్థుల సంక్షేమానికి పాటుపడుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సహాధ్యక్షుడు నరేంధర్ రావు, రాష్ట్ర నాయకులు వొడ్నాల రాజశేఖర్,గడ్డం మైపాల్‌రెడ్డి, ఎలిగేటి రాజేంద్రప్రసాద్, రొట్టె శ్రీనివాస్, మహిళా కన్వీనర్ కో- కన్వీనర్లు ఎం.నీలిమ,ఎం.శ్రావణి తదితర జిల్లా కార్యవర్గ సభ్యులు, ఉపాధ్యాయులు వందమంది పాల్గొన్నారు.

# సింగరేణి సిఅండ్ఎండి వీడియో కాన్ఫరెన్స్

మొదటి పేజీ తరువాయి...

సింగరేణి సిఅండ్ఎండి ఎన్.శ్రీధర్ మాట్లాడుతూ ఈ ఆర్థిక సంవత్సరం 70మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి, రవాణా చేయాలని లక్ష్యంగా పెట్టుకున్న నేపథ్యంలో ప్రస్తుత గనుల్లో ఉత్పత్తి లక్ష్యాలు సాధించడంతోపాటు కొత్తగా తలపెట్టిన నైనీ బొగ్గు బ్లాక్, వీకె 7 ఓపెన్ కాస్ట్ గనుల నుంచి తక్షణమే ఉత్పత్తిని ప్రారంభించాలని ఆయన ఆదేశించారు. ఈ ఏడాది జూన్ నుంచి అక్టోబర్ నెల వరకు కురిసిన భారీ వర్షాల కారనంగా నెల వారీ లక్ష్యాల సాధనలో కాస్త వెనుబడి ఉన్నామని, దీనిని అధిగమిస్తూ రోజుకు కనీసం సింగరేణి వ్యాప్తంగా 2.20లక్షల న్నుల బొగ్గు ఉత్పత్తి, అంతే పరిమాణంలో రవాణా జరపాల్సి ఉందని చెప్పారు. జిఎంలు, గనుల అధికారులు ప్రత్యేక సమావేశాలను ఏర్పాటు చేసిన నిర్దిష్టమైన ప్రణాళికలతో లక్ష్యాలు సాధించేలా చూడాలని స్పష్టం చేశారు. ఉత్పత్తి లక్ష్యాల సాధనలో కొంత వెనుకబడిన ఉన్న కొత్తగూడెం, భూపాలపల్లి, శ్రీరాంపూర్, బెల్లంపల్లి ఏరియాలు తక్షణమే మరింత పుంజుకొని ముందుకు సాగాలన్నారు.





# నేటి నుంచి లక్ష దీపారాధాన మహోత్సవం



**గోదావరిఖని, ప్రభాతవార్త:** గోదావరిఖని మార్కండేయకాలనీలోని శ్రీ మార్కండేయ శివాలయంలో కార్తీక మాసం సందర్భంగా లోకకల్యాణార్థంనేటి నుంచి ఐదు రోజుల పాటు ప్రతి రోజూ ఇరవై వేల దీపాలతో లక్ష దీపారాధన మహోత్సవం నిర్వహించడం జరుగుతుందని ఆలయ ఉత్సవ కమిటీ అధ్యక్షులు మంచికట్ల బిక్షపతి ఒక ప్రకటనలో తెలిపారు. మహోత్సవంలో భాగంగా ప్రతీ రోజూ సాయంత్రం 6గంటలకు ప్రారంభం అవుతుందని, శివునికి పాలాభిషేకం గావించి అనంతరం వివిధ పుష్పాలతో అలంకరించి, తరువాత నక్షత్ర హారతితో ఆరాధించి, తదుపరి ఇరవై వేల దీపాలను వచ్చిన భక్తులు వెలిగిస్తారని తెలిపారు. కార్యక్రమానికి విచేసిన భక్తులకు దీపాలను, నూనె, వత్తులను ఆలయ ఉత్సవ కమిటీ వారు సమకూరుస్తారని, భక్తులు అధిక సంఖ్యలో ఈమహోత్సవంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# ప్రాజెక్టుల డిజైన్‌లో స్టాండర్డ్స్ అండ్ కోడ్స్‌కు ప్రాధాన్యం

**- అమెరికా కన్సాస్ స్టేట్ యూనివర్సిటీ ప్రొఫెసర్ శివ రామ రాజు**

**తిమ్మాపూర్, ప్రభాత వార్త:** ప్రాజెక్టుల డిజైన్‌లో స్టాండర్డ్స్ అండ్ కోడ్స్ కీలకపాత్ర పోషిస్తాయని అమెరికాలోని కాన్సాస్ స్టేట్ యూనివర్సిటీ ప్రొఫెసర్ డి. శివ రామ రాజు తెలిపారు. " ఇకప్యూజిన్ ఆఫ్ స్టాండర్డ్స్ అండ్ కోడ్ ఇన్ ఇంజనీరింగ్ ఎడ్యుకేషన్ " అంశంపై ఆన్‌లైన్‌లో జ్యోతిష్మతి విద్యార్థులకు బుధవారం గెస్ట్ లెక్చర్ ఇచ్చారు. ఆన్‌లైన్‌లో విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడారు. ప్రస్తుతం స్టాండర్డ్స్ అండ్‌కోడ్స్ ప్రాధాన్యతను వివరించారు. ఒక వస్తువును డిజైన్ చేసేటప్పుడు ఒక ప్రమాణాన్ని (స్పాండర్డ్) పాటించావల్సి ఉంటుందన్నారు. కొలతల్ని,కోడ్‌ను తయారు చేయాలంటే ఎంత రేటింగ్ వోల్టేజ్, ఫ్రీక్వెన్సీ, ఇన్సులేషన్ ఆఫ్ వెండింగ్ వంటి అంశాలు ఉంటాయన్నారు. ఇండియాలో ఎస్‌బిఐ (బ్యూరో ఆఫ్ ఇండియన్ స్పాండర్డ్స్), ఏఎన్ఎస్ఐ (అమెరికన్ నేషనల్ సెప్టెంబర్ట్స్, ఇనిస్టిట్యూట్, (ఇంటర్నేషనల్ ఆర్గనైజేషన్ ఫర్ స్టాండర్డ్ జేషన్) వాటిని గురించి వివరించారు. విద్యార్థులు ఏదైనా ప్రాజెక్టును డిజైన్ చేసేప్పుడు ఈ స్పాండర్డ్స్ అండ్ కోడ్స్‌ను దృష్టిలో ఉంచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ జువ్వాడీ సాగర్ రావు, ప్రిన్సిపాల్ డాక్టర్ కె. శ్రీనివాస్ రావు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# శ్రీ పొలస్తేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

**- మున్సిపల్ చైర్‌పర్సన్ డా.భోగ శ్రావణిప్రవీణ్**

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** జగిత్యాల రూరల్ మండలం పొలాస గ్రామంలోని శ్రీ పొలస్తేశ్వర స్వామి ఆలయంలో బుధవారం మున్సిపల్ చైర్‌పర్సన్ డా.భోగ శ్రావణిప్రవీణ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయం కార్తీకమాసం పురస్కరించుకొని బుధవారం రోజు ఉదయం వేళలో ఆలయంలో కౌన్సిల్ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి ఉసిరికాయ చెట్టుకింద వత్తులు వెలిగించి ఆలయ అర్చకులు వేద పండితులకు కుస్మాండా దీపా దానం చేయడం జరిగింది.చైర్‌పర్సన్ మాట్లాడుతూ కుల,మత బేధాలు లేకుండా ముస్లిం సభ్యులతో కలిసి వన భోజనం చేయడం మత సామరస్యలకు మా జగిత్యాల జిల్లా ప్రతిక అని ఆమె తెలిపారు.కార్తీక మాసం విశిష్టతను ఆమె తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో కౌన్సిల్ సభ్యులు,కో-ఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

